27-03Pg1exHMNWJQEBPRCKLT.qxdOK:27-03Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:50 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 16 వెల: 6.50



27-3pg2exHMNWJQE.qxd:27-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో లివర్‌హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రి నడ్డా

# భద్రాచలంలో కూలిపడిన ఐదంతస్తుల భవనం

## ఆరుగురు కార్మికులు గల్లంతు!

## మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

## శిథిలాలను తొలగిస్తున్న 'రెస్క్యూ'టీం

## నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేసేందుకు ముస్తాబవుతున్న వేళ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడేలా పెనువిషాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... బుధవారం దేవస్థానానికి కూతవేటు దూరంలో గల సూపర్ బజార్ వద్ద గల నెహ్రూ ప్రెస్ రోడ్డులో శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం–భద్రాద్రి భవాని, శ్రీశ్రీశ్రీపతి నేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీనివాసం శ్రీరామ స్వాతి పేరు మీద నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలింది. భవనం నిర్మాణంలో సుమారు ఆరుగురు వర్కర్‌లు పనిచేస్తున్నట్లు, భవనం కూలిన అనంతరం ఆరగంట వరకు వారి ఆర్తనాధాలు వినపడినట్లు చుట్టుపక్కల వారు పేర్కొన్నారు.కాగా విషయం దావాళంలా పాకడంతో సంఘటన స్థలానికి భద్రాద్రి వాసులు గుమి కూడారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల్లో ఇరుకునే వారిని బయటకు తీయడానికి శ్రమించారు. రంగంలోకి సింగరేణి రిస్క్యూటీంలను దింపి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడిశాల ఉపేందర్, చల్లా కామేష్ అనే ఇద్దరు మేస్త్రీలు ఉదయం నిర్మాణం కొరకు పనిచేయడానికి వచ్చారని, వారి ఫోన్‌లు పనిచేయడం లేదని, బహుషా శిథిలాల్లో ఇరుక్కుపోయుంటారని కుటుంబ సభ్యుల రోధించారు. అదేవిధంగా పలు ప్రజా,ఆదివాసీ సంఘాల నాయకులు ఒక్కసారిగా భగ్గుమ న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అనుసరించి జీ+2 భవనాలు నిర్మించడానికి మాత్రమే అనుమతి ఉందని, కానీ అక్రమంగా ట్రస్ట్‌పేరుతో నిర్మాణం చేస్తున్నా .. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని, ఈ విషయం పక్కన పెడితే గత 35 యేండ్ల క్రితం నిర్మించిన ఇండ్లపై 9-9 అంగుళాల పిల్లర్‌తో, 5 స్లాబ్‌లు పోసి నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారని అనేకసార్లు ఫిర్యాదులు చేసిన నామమాత్రపు నోటీసులు ఇచ్చారు కానీ పూర్తి స్థాయిలో ఆపడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, వెంటనే వారిని పోస్టుల నుంచి తీసేసి జైలుకు పంపాలని, అక్రమ నిర్మాణం చేయిస్తున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన సెగలు రేగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని శిథిలాలను తొలగించి, ఇరుక్కున్న వారిని బయటకు తీయడానికి సహకరించాలని కోరడంతో నిరసనను విరమించారు. కాగా శిథిలాలను తొలగిస్తున్న క్రమంలో ఆర్తనాలు వినిపించడంతో అధికారులు వెంటనే ఆక్సిజన్‌ను పంపించారు. స్వరంలా తవ్వి క్షతగాత్రులను బయటకు తీసేందుకు నిమగ్నమయ్యారు.



నిర్మాణంలో భవనం (ఫైల్)



కూలిన భవనం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల:** భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంటున్న సంఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి ఘటనకు గల కారణాలను ఆరా తీశారు. శిథిలాల కింద ఇరుకున్న వారిని త్వరిత గతిన బయటకు తీసి అత్యవసర వైద్యసేవలు అందించాలని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు.

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం

>> విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్‌బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలిటెంపుల్ టూరిజనికి విస్తృత స్థాయిలో ఈ జోన్ లో అవకాశం వుంది, ఈ జోన్ లో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్:** రాష్ట్రంలో అన్ని జిల్లాల తలసరిఆదాయం పెంచాలన్నారు.ఒక నిర్దిష్ట లక్ష్యం పెట్టుకుని సంకల్పిస్తే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి అంశంలోను సమగ్ర అవగాహనతో దృష్టి పెడితే జిల్లాలను ఆర్థికంగా పరిపుష్టం చేసుకోవచ్చునన్నారు. ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.వీఎంఆర్డీఏలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిచంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. లక్షమంది పారిశ్రామికవేత్తలు,వన్ ఫ్యామిలివన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే ఉద్దేశాలతో ప్రభుత్వంపనిచేస్తోందని సీఎం వెల్లడించారు.

**విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ :** విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికల పై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాము పేదరికి నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రధాన్యత నిస్తుందని, నేను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. మన రాష్ట్రంలో ఐదు జోన్ లు ఉన్నాయి. జోన్1 లో విశాఖపట్నం, జోన్2 లో రాజమండ్రి, జోన్3 లో రాజదాని అమరావతి, జోన్4 లో తిరుపతి మరియు జోన్ 5లో అనంతపురం పవర్ హబ్ లుగా ఉన్నాయి. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు పరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుంది.ప్రతి జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జిగా ఉంచాము, ప్రతి జిల్లాకు ఇన్ చార్జి మంత్రి కూడా ఉన్నాడు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధ పర్చాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా మరియు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్ లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుండి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని నేడు ప్రకటించనున్నాము.

ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తి స్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించండి.ఇది సంబంధించిన ఆదేశాలను హెచ్ ఓ డి లు రెండు రోజుల్లో జారీ చేయాలి .కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లోను ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు.

**ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం:** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్దేశించామన్ని దీన్ని సాధించే దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డేటా అందుబాటులో ఉందని, ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా కలెక్టర్లు నిజంగా ఇల్లు, ఇంటి స్థలం లేని కుటుంబాలు ఏవి అనేవి గుర్తించి నిజమైన అర్హులకు ఇంటి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎవ్వరికీ కూడా ఇల్లు లేదనే సమస్యే లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, గ్రామాల్లో కూడా ఐదు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. దీని కోసం రూ.55వేల కోట్లు అవసరమని అది సాధించేలాకూడా 64 ప్రాజెక్టులు రూపొందించామన్నారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్టు అయినా సరే అది పెండింగులో పడకుండా పూర్తి చేయాలన్నారు.

**ప్రతి ఇంటికీ ఇంటర్నెట్‌సదుపాయం:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫైబర్‌నెట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతికుటుంబానికి కనెక్టివిటీ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి పల్లెకు కూడా రహదారి సదుపాయం, కనెక్టివిటీ తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. వడ్డెరలకు క్వారీలురాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని సీఎం తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని, అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే మత్స్య కారులకు చెరువుల్లో చేపలు పెంచుకునే సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడతామన్నారు. చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చేతివృత్తులు, హస్తకళలను ప్రోత్సహిస్తు న్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 27-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.11.05
శతభిష రా.12.33
వర్జ్యం ఉ.9.06-10.34
దు.ఉ.10.19-11.08, 2) మ.3.12-4.01
శుభసమయం : ఉ.7.45-8.15, సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి సలహాలు తీసుకోండి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురైనిదానంగా పూర్తి చేస్తారు. సోదరుల నుండి సాయం అందిస్తారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**తుల :** కుటుంబ సభ్యులతో తగాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. తండ్రి నుండి ధనలాభం.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. శుభకార్యాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనసౌఖ్యం.

– శ్రీష

# 'దారి'తప్పిన బోటు 'షికారు'!

>> లేకుండా, టిటిడి ఉన్నతాధికారులు(టిటిడి ఇఒ,అదనపు ఇఒ)కు కూడా సమాచారం తెలియనీయకుండా ఏకంగా మంగళవారం మధ్యాహ్నం మూడు బోట్లను పాపవినాశనమ్ జలాశయంలోకి దించడం, ట్రయల్‌రన్‌లో బోటు నడిపిన వ్యక్తులు ఎవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. అటవీశాఖ సిబ్బందినా లేక పర్యాటకశాఖ సిబ్బందిని దించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల చరిత్రలోనే ఇంతవరకు కనీవినీ ఎరుగని రీతిలో పుణ్యక్షేత్రంలో తాగునీటి జలాశయమైన పాపవి నాశనమ్ డ్యామ్ విహార యాత్రగా మార్చడం వెనుక కథ నడిపిం చెవరనేది అటు టిటిడి వర్గాలు ఇటు రాజకీయపార్టీలు ప్రశ్నిస్తు న్నాయి. అస లు తిరుమలలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం పైగా మూడు బోట్లు డ్యామ్‌లోకి దింపి షికారు చేయడం టిటిడి ఇఒకుగానీ, అదనపు ఇఒకుగానీ, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికా రులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్ల నీటిమట్టంలో బోట్లు దింపి షికారుచేసి 35గంటలుపైగానే గడుస్తున్నా అటు టిటిడి పాలకమండలి పెద్దలుగానీ, టిటిడి ఉన్నతాధికారులుగానీ కనీసం నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు లేకపోలేదు. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా ఈ బోట్లను భద్రత సిబ్బంది ఎలా అనుమతించారనేది భక్తుల్లో వినిపిస్తున్న విమర్శలు. భక్తులు తెలియకుండా అగ్గిపెట్టలు(మ్యాచ్‌బాక్స్),ప్లాస్టిక్ నీళ్ళసీసాలు, చివరకు ఆకువక్కసున్నం పెట్టుకుని ఉంటేనే లాగిపడేసే తనిఖీ కేంద్రం సిబ్బంది ఎవరి అనుమతితో బోట్లను కొండకు పంపారనేది సంచలనంగా మారింది. సిఎం చంద్రబాబు నాయుడే స్వయంగా తిరుమల పవిత్రతకు భంగం కలిగించబోమని, ఏడుకొండలు స్వామివారివేనని ప్రకటన చేసిన వారంరోజులకే ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి స్వయంగా నిర్ణయం తీసుకుని అత్యుత్సాహంతో టిటిడి నిబంధనలను బేఖాతర్ చేయడం పై చర్యలు తీసుకుంటారా?లేక సాధారణమేనని పరిగణించి చేతులు దులుపేసుకుంటారా అనేది శ్రీవారి భక్తుల్లో, టిటిడి ఉద్యోగుల్లో చర్చ మొదలైంది.

**ట్రయల్‌రన్‌పేరుతో షికారు...చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ హుషారు!:** తిరుమల హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం...ఇక్కడ గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదని, ఆలయాలకు నిలయంగా ఉండటం తప్ప విహారయాత్రకాదనేది టిటిడి చరిత్ర చెబుతోంది. అలాంటిది ఏకంగా తిరుమలలోని పాపవినాశనమ్ మంచినీటి జలాశయంలో అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి బోట్లతో షికారు చేయడం పెద్ద దుమారం రేపుతోంది. ఏకంగా మూడు బోట్లను టిటిడి అధికారుల అనుమతిలేకుండానే దించి నడపడం ఒక ఎత్తయితే....బోటింగ్ ట్రయల్‌రన్ అంటూ ఉత్సాహం చూపారు. ఏకంగా రెండు గంటలపైగా మంగళవారం మధ్యాహ్నం షికారు చేశారు. బోట్లను నడిపిన వ్యక్తులెవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమల చరిత్రలోనే ఇలాంటి ఘటనలు, విహార యాత్రలు జరగలేదని, తాగునీటిఅవసరాల జలాశయంలో టిటిడి ఉన్నతాధికారుల అనుమతిలేకుండానే జిల్లా అటవీఅధికారి వివేక్ తన ఇష్టానుసారంగా ఎలా బోట్లను తీసుకురాగలిగారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న ఆందోళన. ఆధ్యాత్మికక్షేత్రాన్ని విహారకేంద్రంగా మారుస్తారా అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. పైగా తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధార జలాశయాలు(డ్యామ్‌లు)టిటిడి ఆధీనంలోనే ఉన్నాయి.ఇక్కడ బయటి వ్యక్తులు ఎవరూ కూడా ప్రవేశించడానికి అనుమతిలేదు. భక్తులు ఈ జలాశయాలను సందర్శించాలన్నా టిటిడి అధికారుల, విజిలెన్స్ అధికారుల అనుమతి అవసరం. అలాంటిది పాపవినాశనమ్ తీర్థంను ప్రతిరోజూ భక్తులు సందర్శించి పుణ్యస్నానాలాచరిస్తున్నారు. మంచినీటి డ్యామ్‌ను అపవిత్రంచేసి, కలుషితం చేస్తారా? అనేది అటవీశాఖ అధికారులే సమాధానం చెప్పాలి. అసలు ఈ డ్యామ్‌లో బోటింగ్‌కు ఎవరు అనుమతినిచ్చారు?ఏకంగా ఉపముఖ్యమంత్రిచేత ప్రారంభిస్తామని వాగడం ఏమిటీ?!ఆ అటవీఅధికారి అత్యుత్సాహంపై టిటిడి ఉన్నతాధికారులు 24గంటలు గడుస్తున్నా ఎందుకు పోలీసు కేసు నమోదు చేయలేదు అనే ప్రశ్నలు అనుమానాలకు తావిస్తోంది.మీడియాద్వారా సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి వాటర్ వర్క్స్ విభాగం అధికారులు, అటవీశాఖ సిపిఎఫ్ ఆగమేఘాలపై మంగళవారంరాత్రి సమాచారం తెప్పించారు.దీంతో ఒక్కసారిగా ప్రభుత్వ అటవీఅధికారుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఇప్పుడు బోట్లతో షికారు చేయడం ఎక్కడకు దారితీస్తుందనేది చూడాల్సిందే..

**-డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలట!:** టిటిడి అధికారులకు తెలియకుండా,వారి అనుమతులు లేకుండా పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా మూడు బోట్లను దించి షికారు చేయడమే తప్పయితే,పైగా శేషాచలం బయోస్పియర్ రిజర్వులోని పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి పడవలను ఉపయోగించామని వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి పి.వివేక్ వివరణ ఇవ్వడం మరింత దుమారం రేపింది. అంతేగాక తనిఖీలకు వినియోగించిన సంబంధిత పడవలను మంగళవారం రాత్రి వెనక్కు తీసుకున్నామని తెలియజేయడం కొసమెరుపు.



బుధవారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ సిఎం జగన్

# ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో రంజాన్ ముందస్తు శుభాకాంక్షలుతెలుపుతూ జగన్ ఈ కార్యక్రమంలోకి అడుగుపెట్టారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎన్ఏసీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆయన కోరుకున్నారు. టోపీ, కండువా ధరించి నమాజ్ ఇక ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ, పవిత్ర కండువా ధరించిన వైయస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులతో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్'

## సెప్టెంబర్‌లో నిర్వహణ: కలెక్టర్ నాగలక్ష్మి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే సెప్టెంబరులో గుంటూరులో చిల్లీ కాంక్లేవ్ పేరిట ఒక పెద్ద సదస్సు నిర్వహించనున్నామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతికి సంబంధించి ప్రజెంటేషన్ ఇచ్చారు. గుంటూరులో మిర్చి సాగు విస్తారంగా చేస్తారని, ప్రస్తుతం జిల్లాలోని శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల మిర్చి ఉందన్నారు. ఎగుమతి మార్కెట్ ప్రస్తుతం ఆశాజనకంగా లేకపోవడంతో మంచి ధరల కోసం రైతులు తమ పంటను గోదాముల్లో భద్రపరచుకున్నారని తెలిపారు. గుంటూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం దీర్ఘకాలిక సమస్యగా ఉందని ఈ పథకం నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహకారం అవసరమన్నారు. గుంటూరు ఛానెల్ ను రూ. 625 కోట్లతో ఆధునికీకరించాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని వెల్లడించారు. మల్లాయపాలెం, చిన్నకాకాని వద్ద ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

# నిరంతరాయంగా ఊట నీరు పంపింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఐఎఎస్) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, 4 ఎస్కేవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.

# ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ పెదిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది,మద్యం కేసులో ఏప్రిల్ 3 వరకు మిథున్‌రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకో వద్దంటూ సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.రాజంపేట ఎంపీ మిథన్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ పలు ఆరోపణలు చేసింది.దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ధర్మాసనం వచ్చే నెల 3 వరకు ఎంపీ మిథున్ రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవ ద్దంటూ సిఐడికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

# సిఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

>> శ్రీ సిటీ సమీ పంలో ఒక ప్రత్యేక ఎస్ఎంఇ పార్క్‌ను స్థాపించడానికి ప్రఖ్యాత జపనీస్ డెవలపర్‌లతో సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోందని చంద్రబాబు వారికి వివరిం చారు. జపనీస్ పెట్టుబడులకు ఏపీ అందిస్తున్న సహకారం అందిస్తున్నందుకు జపాన్ రాయబారి కీచి ఓనో సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# 'భోగాపురం'70 శాతం పూర్తి

>> పర్యాటకరంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు.

# పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

>> విలన్‌నూ అరెస్టు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. జడ్జీలు కోర్టు హాల్లోనే ఉంటారు. వీధుల్లో పెట్టిన ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తిని బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారనే సెక్షన్ చేర్చిన కర్నూలు మూడో పట్టణ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సెక్షన్ చేర్చి హాజరుపరిస్తే నిందితుణ్ని మేజిస్ట్రేట్ రిమాండ్‌కు పంపడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంది. ఫిర్యాదు అందిన వెంటనే కర్నూలు నుంచి వచ్చి గుంటూరులో ఉన్న ప్రేమ్‌కుమార్‌ను తెల్లవారుజామున అదుపులోకి తీసుకోవడంపై కర్నూలు మూడో పట్టణ సీఐని నిలదీసింది. అవసరమైతే ఈ కేసు దర్యాప్తు బాధ్యతల నుంచి సీఐని తొలగించి మరొకరికి అప్పగిస్తామని తేల్చిచెప్పింది. కేసు రికార్డులను తమ ముందుంచాలని సీఐ, సంబంధిత మేజిస్ట్రేట్‌ను ఆదేశించింది. తాజా వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను ఏప్రిల్ 8కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు, జస్టిస్ కె.మన్మథరావుతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గుంటూరుకు చెందిన వైకాపా నేత కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ గుంతలు పూడ్చాలంటే ఊరూరా టోల్‌గేట్ కట్టాల్సిందే అంటూ వాహనదారుల నుంచి కూటమి ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తున్నట్లు ఓ వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై కర్నూలు ఐటీడీపీ అధ్యక్షులు తిలక్ ఫిర్యాదుతో పోలీసులు ప్రేమ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. ప్రేమ్‌కుమార్‌ను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ ఆయన కుమారుడు అబినవ్ వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. ధర్మాసనం ఆదేశాలతో కర్నూలు మూడో పట్టణ సీఐ మంగళవారం సీఐ కోర్టుకు హాజరయ్యారు.

# ఎసిబి వలలో అవినీతి చేప

**పార్వతీపురం (మన్యం జిల్లా) మార్చి 26 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అరవై వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మత్స్యశాఖాధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ రైడ్‌జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం గ్రామానికి చెందిన కోట దుర్గ చేప పిల్లలసప్లై చేసే కాంట్రాక్టర్.మత్స్యశాఖ నుంచి ఇటీవల ఆమెకుఅరవై లక్షలరూపాయలు బిల్లు చేశారు. ఆ బిల్లు చేసినందుకు గాను అరవై లక్షల్లో ఒక పర్సెంట్ అంటే అరవై వేలు ఇవ్వాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు బుధవారం కార్యాలయంపై దాడిచేసి లంచం తీసుకుంటుండగా తిరుపతయ్యను పట్టుకున్నారు. ఈమేరకు ఆయనపై కేసు నమోదు చేసి విశాఖపట్నం కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈ దాడిలో డీఎస్పీతో పాటు,ఏసీబీ సిఐలు మహేష్, భాస్కరరావు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



ఎసిబికి చిక్కిన తిరుపతయ్య

27-3Pg3exHMNWJQET.qxd OK :27-3Pg3exHMNWJQET.qxd 1/1/02 8:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్'

ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

2లో

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 16 వెల: 6.50

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం



బుధవారం జిల్లా కలెక్టర్ల రెండవరోజు సదస్సులో సీఎం చంద్రబాబు, మంత్రులు మనోహార్, అచ్చెన్నాయుడు, లోకేష్, సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర,, నారాయణ

### విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యాటక అభివృద్ధిపై దృష్టి

### అనంతపురం, నంద్యాల, సత్యసాయి, కర్నూలు జిల్లాల్లో ఉద్యానపంటల అభివృద్ధి

### తలసరి ఆదాయంలో విశాఖఫస్ట్, శ్రీకాకుళం లాస్ట్

### రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. బుధవారంరెండోరోజు కలెక్టర్ల సదస్సులో జోన్‌ల వారిగా అన్ని జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను సీఎం చంద్రబాబు తీసుకున్నారు.జ. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మో పాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకుప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉంది. ప్రత్యేకించి జోన్ 5లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు మరియు వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు చేయడం జరుగుతున్నది.ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలిఈ జోన్‌లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రంహోం విధానం ద్వారా పనిచేసే >>2



## పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

### హైకోర్టు ఘాటు వ్యాఖ్య

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కేసుల నమోదు విషయంలో కొందరు పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.పోలీసుల తీరుపై ఆగ్రహం కలుగుతున్నా నియంత్రించుకుంటున్నామంది. కొందరు పోలీసుల వ్యవహారశైలితో ఆ వ్యవస్థను నమ్మే పరిస్థితి లేకుండా పోతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు చేస్తున్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను నాటకీయంగా,వ్యంగ్యంగా విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారిని అరెస్ట్‌చేసే పనైతే అలాంటివి చేసినప్రతి సినిమా హీరో, >>2

## సీఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జపాన్ రాయబారి కీచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందం బేటీ అయింది. ఈ సమావేశంలో, ముఖ్యమంత్రి జపాన్‌తో రాష్ట్రానికి గతంలో ఉన్న సమర్థవంతమైన సంబంధాల చరిత్రను ప్రస్తావించారు.జపాన్ సంస్థలనుంచి పెటుబడులకు అనుగుణంగా తమ ప్రభుత్వం అందించే సహకారాన్ని వివరించారు.జపాన్ పెట్టుబడుల ద్వారా శ్రీసిటీలో పారిశ్రామిక పెట్టుబడుల పట్ల వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యావరణ వ్యవస్థపరంగా జపనీస్ అందిస్తున్న సహకాకం ప్రాధాన్యతను సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పారిశ్రామీక వర్గాలను వారికి అర్థమయ్యే విధంగా ప్రజంటేషన్ చేశారు. సీఎంతో జపాన్ బృంద చర్చల్లో షిప్‌బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్, ఆటోమొబైల్స్, ఆటో కాంపోనెంట్స్ విద్య తదితరంశాలపై కీలక రంగాలపై కేంద్రీకరించారు. >>2

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు ఈ నెలాఖరు వరకే అవకాశం

### మంత్రి నాదెండ్ల మనోహార్



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** దీపం- 2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు మార్చి 31 వరకే అవకాశం ఉందని ఆహారం పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. ఇప్పటివరకు గ్యాస్ సిలెండరు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలి మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఈ విషయం స్పష్టం చేసారు.ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారుజ దీపం2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు.ఈ సదుపాయం కోసం వెంటనే బుక్ చేసుకోవాలన్నారు ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహార్ వివరించారు.ఏపీలో సూపర్ సిక్స్ హామీ కూటమి సర్కార్ నిలబెట్టుకుం టున్నదన్నారు. 1నవంబర్ 2024ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. దీపం 2.0 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయికుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం2.0 పథకం రూపొందించడం జరిగింది.దీపం2.0 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారుఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై 1, ఆగష్టు -నవంబర్ 1. డిసెంబర్ -మార్చి 1 మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు ఎల్.పి.జి. కనెక్షన్ కలిగి ఉండటం, ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలి. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చునన్నారు.

## గోదావరి పుష్కరాలకు సన్నాహాలు

### ప్రత్యేకాధికారిగా వీరపాండ్యన్, అదనపు అధికారిగా విజయరామరాజు నియామకం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అదనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు. పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలిదేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు. పర్యాటక రంగం వృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించడమే గమ్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హోటళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హోటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.

**కడియం నర్సరీలో నరేగా పనులు:** కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వృథాగా పోకుండా వాటి ద్వారా ప్రొటీన్ ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. డెల్టాలో మూడు పంటలు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు. గోదావరి జిల్లాలు పురోగమించాలిగోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు కృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ 2లోని తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల కార్యాచరణ ప్రణాళికలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రెజెంటేషన్ చేశారు. అభివృద్ధి రావాలంటే ప్రతి జోన్ లో అనగా విశాఖపట్నం, కాకినాడ,రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, కర్నూల్ తదితర నగరాల్లో కనీసం 5వేలు వంతున హోటల్ రూమ్‌లు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.ఆయా నగరాల్లో తగిన భూమిని గుర్తించి అందుబాటులో ఉంచుకుంటే హోటళ్ళు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారితో మాట్లాడదామన్నారు .రాజమండ్రిలో హెవలాక్ బ్రిడ్జి, పిచ్చుక లింక్,కడియం నర్సరీలు,పోలవరం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలి. హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక ప్రాజెక్టుగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 12.50 కోట్ల రూపాయలు రైల్వేకు చెల్లించడం జరిగిందికావున దీని అభివృద్ధికి కేంద్రంనుండి నిధులురాబట్టేందుకు కృషి చేయాలన్నారు.

## 'భోగాపురం'70 శాతం పూర్తి

### ప్రతి పోలీసు స్టేషన్‌కు డ్రోన్ ఏర్పాటు: కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని విజయనగరంజిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. బోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్‌స్టార్ హోటల్ కూడా రాబోతోందన్నారు. బోగాపురం విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5ఎంఎల్డీ నీళ్ల సరఫరా చేయాల్సి ఉంటుందని, దీనికోసం తారకరామా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరముందని, ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి >>2



## 'దారి'తప్పిన బోటు 'షికారు'!

### ప్రభుత్వఅటవీశాఖకు అధికారమిచ్చిందెవరో!?

### పాపవినాశనం జలాశయంలోకి ఎలా ప్రవేశించారు?

### టిటిడి అధికారులకు లేని సమాచారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని పవిత్రంగా పరిరక్షించుకోవడమేగాక ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూభాగంలో ఎక్కడా కూడా వ్యాపారకార్యకలాపాలు జరగకుండా చట్టం తీసుకువస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం విదితమే. తిరుమల పూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదేనని ,ఇక్కడ ఎలాంటి ప్రైవేటు కార్యకలాపాలకు,ప్రైవేటు వ్యక్తులకు అవకాశం లేదనే విషయాన్ని సిఎం స్పష్టత చేశారు. ఇప్పుడు సిఎం మాటలకు విలువలేకుండా ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభా గం జిల్లా అటవీఅధికారి అత్యుత్సామంతో తిరుమలలోని పాపావినాశనమ్ జలాశయంలో బోటుషికారుకు వ్యూహం రచించాడు. టిటిడి పరిధిలోని జలాశయాల్లో జొరబడటానికి ఎక్కడా ఎలాంటి ముందస్తు అనుమతులు >>2

## విజయవాడలో నేడు ప్రభుత్వ 'ఇఫ్తార్'

### ముఖ్యఅతిథిగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌ని అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మోజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు.

## రాష్ట్రంలో మండుతున్న ఎండలు

### ఈ వేసవిలో వడగాడ్పులు ఎక్కువే

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ ఏడాది వేసవి ఎండలు అధికంగానే ఉంటాయనే విషయాన్ని ఐఎండీ స్పష్టం చేసింది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా వేసవి పరిస్దితులపై ఒక స్పష్టమైన ప్రకటన చేసింది.కీలకంగా తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది.ఇప్పటికే ఏపీలో రోజు వారి సగటు ఉష్ణోగ్రతలు 38-41 డిగ్రీల వరకు చేరుకున్న పరిస్దితులున్నాయి. దాదాపు 160 మండలాల్లో బుధవారం వడగాలులు వీచాయి. గురువారం ఇదే పరిస్దితి ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రజలు సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే వేసవికి సిద్ధం కావాల్సిందేనని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. వాయువ్య భారతదేశమంతటా ఈ ఏడాది వేసవిలో రెట్టింపు వడగాల్పులు ఉండవచ్చని ఐఎండి అంచనా వేసింది. సాధారణంగా ఈ ప్రాంతంలో వేసవి కాలంలో ఐదు నుండి ఆరు రోజులు అత్యంత వడగాల్పులు ఉంటాయని, కానీ ఈ ఏడాది 10 నుండి 12 రోజులు ఉండే అవకాశం ఉందని, ఇది సాధారణం కన్నా రెట్టింపు అని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రారు స్పష్టం చేశారు. ఇది అంచనా మాత్రమేనని అయితే ఈ సీజన్‌లో అన్ని రోజులు సాధా రణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని దీని అర్థం కాదని అన్నారు. వేసవి సీజన్‌ను అనుసరించి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా ఉంటాయని అంచనా సూచిస్తున్నప్పటికీ.. మరింత ఖచ్చితమైన, స్థానిక పరిస్థితులను అనుసరించి దీర్ఘశ్రేణి , రోజువారీ అంచనాలను ఐఎండి అందిస్తుందని అన్నారు.

భారతదేశంలో 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరంగా నమోదైన సంగతి తెలిసిందే. గత ఏడాది భారత్‌లో 554 అత్యంత వడగాల్పుల రోజులు నమోదయ్యాయి.

## ఎర్రకాలువ ముంపుతో నష్టపోయిన రైతులకు త్వరలో ఇన్‌పుట్ సబ్సిడీ

### మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియరయింది.త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేస్తామని పర్యాటక శాఖా మంత్రి,నిడదవోలు ఎంఎల్ఏ కందుల దుర్గేష్ తెలిపారు.ఆ మేరకు కలెక్టర్ల సదస్సులో ఆర్థికశాఖ అధికారులకు ఆదేశాలు సీఎం చంద్రబాబునాయుడు జారీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే విషయానికి సంబంధించి మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ సమస్యను తీసుకువచ్చిన మంత్రి దుర్గేష్‌ఎట్టకేలకు నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేసే దిశగా అడుగులునిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్త

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# బహిరంగ అవినీతినైనా పట్టించుకోండి!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నిచట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నాఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టే కొద్దీ అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసిపయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశంలో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ఇటు ఆయా రాష్ట్ర పాలకులు, అటు కేంద్రపెద్దలు ప్రకటనలమీద ప్రకటనలుగుప్పిస్తున్నా అవన్నీ ఆచరణకు వచ్చేసరికి మాటలకే పరిమితమవుతున్నాయేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావలసిందే. అంతేకానీ ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరుకలిసి ఖండిస్తారు. అందువల్ల ఈ అవినీతిని బయటపెట్టడానికి, అరికట్టడానికి కొంత శ్రమ చేయాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వలపన్ని వ్యూహాత్మకంగా వెలికి తీయగలుగుతున్నారు. అయితే ఏమేరకు శిక్షలు వేస్తున్నారనేది మరొకప్రశ్న. ఇక మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజలందరిముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలు కొందరు ఇలాంటి బహిరంగ అవినీతిని పట్టించుకోకుండా అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తున్నది. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి గురించి తెలియని వారుండరు. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధిక శాతం అధికారులు ఈ విభాగాలకు చెందినవారే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో కొందరు అధికారులదాటికి ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఎగువమధ్యతరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎవరెవరు ఎంతెంత మామూళ్లు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చజరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపుత్రులుకావాలనే దురాశఉన్నతస్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం డబ్బు ఆశలోపడి మరేవిషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడంలేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరు అధికారులను మరికొందరు కిందిస్థాయిఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకు ప్రోత్సహిస్తున్నది. ఫలితంగా సామాన్యుల కష్టాలు పెరిగిపోతున్నాయి. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పరిస్థితులపట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. అవినీతిని అరికట్టేందుకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలు పెంచుకుంటూపోతున్నారే తప్పఅక్కడ సమర్థులు, అంకితభావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వంచేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈపథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నది. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్‌లు అందుకుంటున్నారు. ఈ పథకం ఆ పథకం అనికాదు. చివరకు దళితులకు అందిస్తున్న పథకాల్లో కూడా వాటాలు పెట్టుకుంటున్నారు. దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండ ఉంటే ఎంతటి అవినీతికిపాల్పడినా తమకు ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈలంచగొండి అధికారుల్లో రాను రాను పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకున్నా ప్రస్తుతం ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఉద్యోగులకు నెలజీతాలు సకాలంలో చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సివస్తున్నది. ఇప్పటికే లక్షలాది కోట్లు అప్పు చేశారు. ఇంకా చేస్తున్నారు. వడ్డీరూపంలో యేటా వేలాది కోట్లరూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ ఆ నిధులను అవినీతిపరుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాదిరూపాయలు వడ్డీతో సహా ప్రతి పైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నులరూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల కోట్ల రూపాయలు వసూలు చేసినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



స్వామి వివేకానంద

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.




డబ్ల్యు ఎమర్సన్

# ఉచితాలు వద్దు, స్వయం సమృద్ధే మేలు

**రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచి తాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయవ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతిఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది.**

**యేచన్ చంద్రశేఖర్**

ఉచితాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని నిర్దిష్టంగా నిర్వచించడం అంత సులభం కాదు. కానీ లబ్ధిదారులు, సమాజంపై వాట దీర్ఘకాలిక ప్రభావం ఆధారంగా వాటి ని వర్గీకరించవచ్చు. సంక్షేమపథకాలు ప్రజలు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగిస్తే మరోవైపు ఉచితాలు లబ్ధిదారులలో సహజంగా శ్రమించే తత్వాన్ని తగ్గించి వారిని సోమరిపో తులుగాను పరాన్నజీవులుగాను మార్చే ప్రమాదం ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2022 నాటి తన నివేదికలో 'ఉచితాలు అంటే ఉచితంగా అందించ బడే ప్రజా సంక్షేమ చర్యలు' అని నిర్వచించింది. ఉచితాలు తంచుగా స్వల్పకాలిక ఉపశమనంపై దృష్టిసారిస్తాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఎరగావేసే ఉచితాలు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే బదులు ప్రజలను తప్పుదోవ పట్టించి దేశ, రాష్ట్రాభివృద్ధికి శరాఘాతాలుగా మారతాయి. సంక్షేమ పథకాలు అనేవి ప్రజలజీవన ప్రమాణాలు మెరుగుపరచి, వనరుల లభ్యతను విరివిగా అందుబాటులోకి తీసుకువచ్చి వాటిని విచక్షణాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమాలు. ఉచితాలు వినియోగదారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వబడే వస్తువులు, సేవలు. కాగా సంక్షేమ పథకాలు నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన పౌరులకు ప్రయోజనం చేకూర్చి, వారి జీవన ప్రమాణాలను పెంచి, వనరులను పొందే అవకాశాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రణాళికలు. ఉచితాలు సాధారణంగా స్వల్పకాలంలో సమాజంలో ఆర్థిక స్థాయి ఆధారంగా ఒక వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో రూపొందించబడతాయి. అవి తరచుగా ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రజాకర్షక వాగ్దానాలతో వారికి లంచంఇవ్వడానికి ఒక మార్గంగా పరిగణించబడతాయి. ఇందుకు ఉదాహరణగా ఉచిత ల్యాప్ టాప్‌లు, టీవీలు, సైకిళ్లు, స్కూటీలు, తులం బంగారం, ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు, ఉచిత రవాణా సదు పాయం, మొదలైన వాటిని పేర్కొనవచ్చు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా అధికార పీఠం దక్కించుకునేందుకు ఆరు గ్యారంటీల" పేరుతో పథక రచన చేసి ఓటర్ల నమ్మకం చూరగొని అధికారంలోకి వచ్చింది. ఇటీవల ఇండియా టుడే వారి కాంక్లేవ్ 2025లో భాగంగా జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌ను మీరు ఒక గొప్ప భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు భారీగా పెట్టుబడులు నిధులు అవసరమవుతాయి. 2024లో ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు." ఇప్పటికే రాష్ట్రం ఒక పక్క రూ. 3.75లక్షల కోట్ల ఋణభారంతో సతమతమవుతుండగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేపడతారు అని అడిగారు. రాజదీప్ ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ ఋణభారం రూ.3.75 లక్షల కోట్లుకాదని రు.7లక్షల కోట్లు అని, ప్రతి నెల రాష్ట్ర ఆదాయం రూ.18500 కోట్లు కాగా అందులో రూ.6500 కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు రూ. 6500 కోట్లు ఋణాలపై కిస్తు వడ్డీ కింద చెల్లిస్తుండడంతో, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5500 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే మరి ఆరు గ్యారంటీలు ఏ విధంగా అమలుపరుస్తారని అడగ్గా, ముఖ్యమంత్రి పదవి చేపట్టేవరకు తాను కూడా రాష్ట్ర ఋణభారం కేవలం రు.3.75 లక్షల కోట్లు మాత్రమే అనుకున్నానని, ఆరు గ్యారంటీల అమలుకు మార్కెట్ నుండి ఋణాలు సేకరిస్తామని అన్నారు. మరి ఆయన పేర్కొన్నట్లు ఇప్పటికే



ఉన్న రుణభారంతోపాటు ఇప్పుడు చేయబోయే కొత్తరుణాల భారం రాష్ట్ర ప్రజలపై కాక ఎవరిపై పడుతుంది. దురదృష్ట వశాత్తూ ఉచితాలకు అలవాటుపడిన (అలవాటుచేయబడిన) సామాన్య ప్రజలకు ఈ విషయాలు ఏమీకూడా అర్థం కావు. ఉచితాలు ప్రజల పట్ల ప్రభుత్వం ప్రతిస్పందన జవాబు దారీతనాన్ని ప్రదర్శిస్తాయి. కనుక అవి వారిలో విశ్వాసం సంతృప్తిని పెంచి ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదమవుతాయి. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు, నగదు బదిలీలు వంటి ఉచితాలు ఉత్తరప్రదేశ్, తమిళనాడులలో ఓటర్లసంఖ్య, రాజకీయ అవగాహన ప్రభుత్వ పనితీరుపట్ల సంతృప్తిపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఉచితాలు ప్రత్యేకించి తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో శ్రామికశక్తి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని ప్రేరేపించగలవు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపకంతో వారి నమోదు పెరిగిందని, డ్రాపౌట్ రేట్లు తగ్గాయని, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వయోజనులకు ఆరోగ్య బీమా వంటి ఉచితాలు పేదలు దుర్బల వర్గాల అక్షరాస్యత, ఆరోగ్యం జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద అందించే ఆహార సబ్సిడీల ద్వారా 2011-12లో భారతదేశంలో పేదరిక నిష్పత్తి 7శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం వెల్లడించింది. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్బివై) వంటి ఉచితాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ సర్వే వెల్లడించింది. సంపద వనరులను మరింత సమానంగా పునఃపంపిణీచేయడం ద్వారా ఆదాయ అసమానతలు పేదరికాన్ని తగ్గించవచ్చు. రుణమాఫీలు రైతుల రుణభారాన్ని తగ్గించడంతో పాటు వారి రుణ అర్హతను మెరుగుపరిచాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక విశ్లేషించింది. ఉచితాలపై ఆధారపడడం వలన లబ్దిదారులలో కష్టించేతత్వం లోపించి వారు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదముంది. స్వయంసమృద్ధి కోసం కృషి చేయడం అటుంచి వారు భవిష్యత్తులో మరిన్ని ఉచితాలను ఆశించవచ్చు. ఉచితాలకు అలవాటు పడిన వారు సంపాదనపట్ల నిర్లిప్తత ప్రదర్శించడంతో పన్నుల రూపేణా సంక్రమించే ఆదాయం క్షీణించడంతో పాటు అధిక ఆదాయం సంపాదించే వారు సైతం ఇతరుల కోసం తాము కష్టించి పనిచేసి ప్రభుత్వాలకు ఎందుకు పన్నులు చెల్లించాలి అని నిరుత్సాహపడనూవచ్చు. ఉచితాల పుణ్యమాని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వృత్తి పనివారి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల వృత్తి పనివారు క్రమేణా తమ వృత్తులకు దూరమవుతుండడంతో వ్యవసాయ కూలీలతో సహా భవన నిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, వడ్రంగులు, ఎలెక్ట్రీషియన్స్, టైల్స్, గ్రానైట్, ఇంటీరియర్ డిజైనింగ్, హోటల్స్, ఆసుపత్రులు, ఇలా ప్రతి రంగంలో ఎక్కడచూసినా మనకు ఇతర రాష్ట్రాల పనివారు దర్శనమిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల పనివారిపై పూర్తిగా ఆధారపడాల్సి రావడమే కాకుండా వారి డిమాండ్లకు తలొగ్గి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి వారిసేవలు పొందాల్సివస్తుంది. పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్ళించే ముందు ఆర్థిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని వారిలో వ్యతిరేకత ప్రబలకుండా సంక్షేమం, ఉచితాల మధ్య ఒక స్పష్టమైన విభజన రేఖను గీయాలి. నిర్దిష్ట లక్ష్య సాధన కోసం అందించే సబ్సిడీలు సమర్థనీయమే. రాజకీయ పార్టీలు ఉచితాల కోసం తాము అనుసరించబోయే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను వాటిని ప్రకటించే ముందే ఓటర్లకు, ఎన్నికల సంఘానికి వెల్లడించాలి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయ వ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతి ఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. ●

# భారత్, చైనా బంధం సాధ్యమేనా?


**కనుమ ఎల్లారెడ్డి**

అగ్రరాజ్యం పోకడలు నచ్చని చైనా భారత్‌తో చేయి కలపటం, ఇరు దేశాలు కలిస్తే ప్రపంచంలో ఏ శక్తి మమ్ముడు అడ్డుకోలేదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ పేర్కొనడం ముదవహం. రెండు దేశాలు ప్రస్తుత పరిస్థితులలో చేతులు కలపటం ఎంతో అవసరమని చైనాగ్రహించింది. అందుకే భారత్‌ను దగ్గరకు చేర్చుకుంటుందని భోగట్టా. తమ మధ్య కొన్ని ఉద్రిక్తతలున్నా అవి చర్చలద్వారా పరిష్కరించుకుంటామని చైనా పేర్కొంది. నియంతృత్వ పోకడలను ఏ మాత్రం సహించమని, దేశాల మధ్య చక్కని సమన్వయం కోరుతున్నామని, దౌర్జన్య రాజకీయాలను ఏ మాత్రంసహించమని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి పేర్కొన్నారు. చైనా వార్షిక పార్లమెంట్ సమావేశాలలో వాంగ్ ఈ భారత్‌తో చేయి కలిపిసుస్థిర అభివృద్ధికి తోడ్పాటు నిస్తామని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధే భారత్, చైనాల లక్ష్యమని చెప్పారు. అయితే భారత్ ఎంత వరకు ఈ విషయంలో సహకరిస్తుందో చెప్పటం కష్టం. ఎందుకంటే చైనా అవకాశ రాజకీయాలు చేస్తుంది. భారత్‌ను ఊరిస్తుంది అని తెలుసు. గతంలో చైనా, భారత్‌పట్ల అనుసరించిన విధానాలే ఇందుకు నిదర్శనం. పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచి చైనా దాడి చేయటం భారత్‌ను కలవర పరచింది. ఇప్పుడు చైనా అమెరికాను అడ్డుకోవటానికి దక్షిణ ఆసియాలో భారత్‌తో కలిసి పనిచేయటానికి, అమెరికా ఆధిపత్యాన్ని నిరోధించటానికి భారత్‌ను మంచి చేసుకుంటుందని నిపుణుల అభిప్రాయం. అయితే చైనా మాత్రం భారత్ సహకారం అవసరమని డ్రాగన్, ఏనుగు రెండుకలిస్తే అమెరికాను అడ్డుకోవచ్చని భారత్‌ను పొగడుతోందని, చైనాపట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఒకమాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే మనస్తత్వం భారత్‌ది. చైనా అలా కాదు పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. ఆసియాలో చైనా తరువాత భారత్ బలమైన దేశమని చైనాకు తెలుసు. వాంగ్ మాట్లాడుతూ చైనా, భారత్ సంబంధాలలోకొన్ని వైరుధ్యాలు వున్నప్పటికి ఈ ఏడాది ఇరు దేశాల సంబంధాలు 75ఏళ్లు కావస్తున్నదని, మా మధ్యచర్చలు ఫలవంతం అవుతాయని వాంగ్ పేర్కొన్నారు. రెండు దేశాలు ప్రాచీన నాగరికతను కలిగివున్నాయని, ఈ నేపథ్యంలో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వాంగ్ పేర్కొనడం గమనార్హం. సుస్థిర అభివృద్ధికి భారత్‌తో కలసి పనిచేస్తామని చైనా వాస్తవికతకు అద్దంపట్టాలి. ఇటీవల అమెరికా వివిధ దేశాలపై విధించిన సుంకాలు ప్రయోజనకరం కాదని, దేశాల మధ్య ఈరకమైన ధోరణి అమెరికా నిరంకుశ విధానానికి నిదర్శనమని, ఏదేశ ప్రయోజనాలు ఆదేశానికి ఉంటాయని, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉండాలి కాని సుంకాలు విధించటం చేటు తెస్తాయని వ్యాఖ్యానించారు. ఏమైతేనేం చైనా, భారత్‌తో సామరస్య పూర్వకంగా మెలగి, రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలని పరిష్కరించుకుని చైనా మాటమీద నిలబడి తన విశ్వసనీయతను చాటుకోవాలి. ●

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న సెల్‌ఫోన్లు


**డాక్టర్ మోటె చిరంజీవి**

సెల్ ఫోన్ మన జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతలా అంటే లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనే వరకు మనతోనే ఉంటుంది. మళ్లీ పడుకున్న తర్వాత మన పక్కనే ఉంటుంది. క్షణానికి ఒక్కసారైనా బుల్లి సెల్ ఫోన్‌ను చూడందే నిద్రపట్టదు. ఇది పెద్దవారి నుంచి చిన్న పిల్లల వరకు అందరికీ ఇదే రుగ్మతలా మారిపోయింది. మనకు తెలియకుండానే దానికి బానిస అవుతున్నాం. ఇది వ్యసనంగా మారి మనల్లే కాకుండా మన పిల్లలను సైతం నాశనం చేస్తోంది. మనం ఏంచేస్తామో మన పిల్లలు కూడా అదే రకంగా చేస్తారు. కాబట్టి మనం నిత్యం ఫోన్ చూస్తూ ఉంటే వారూ కూడా అదే పనిచేస్తున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువవాడితే అంత మంచిదని, 8ఏళ్లలోపు పిల్లలకు ఫోన్లుఇవ్వకపోవడం బెటర్ అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ సేవల వరకు అన్నీ మనం కూర్చున్నచోట నుంచే సెల్‌ఫోన్‌తోనే జరుగుతున్నాయి. వీటి వాడకంవల్ల పనులన్నీ ఈజీగా అయిపోయినట్టుగా అనిపించినా మీకు తెలియకుండానే మీరు సోమరులుగా మారిపోతారు. అలాగే సెల్‌ఫోన్లకు బానిసలు అవుతారు. కరోనా కంటే ముందు పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చేవారేకాదు. కానీ కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసుల వల్లస్కూల్, కాలేజీ పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటుపడ్డారు. నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి ముదుసలి వరకూసెల్ వలయంలో చిక్కుకుపోయారు. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేవరకూ తనపై ఆధారపడేలా మలుచుకుంది. యువతీ యువకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్‌చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు. ప్రత్యక్ష ఫ్రెండ్స్‌కంటే ఆన్‌లైన్ మిత్రులేఎక్కువగా ఉంటున్నారు. అతిగా ఫోన్‌వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంతమంచిదని వైద్యనిపుణులు సూచిస్తు చిన్నప్పుడు అన్నం తినకపోతే జోలపాటలు, ఉగ్గుపాటలు, పాడటం మానేసి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఇప్పటి ఆధునికతరం అమ్మలు తినిపిస్తున్నారు. ఎదుగుతున్న పిల్లల మీద స్మార్ట్‌ఫోన్లు చాలా ఎఫెక్ట్ చూపిస్తాయి. వాళ్లమనసులు, శరీరాలు, మొబైల్ ఫోన్స్, టాబ్స్ లాంటి గాడ్జెట్‌ల నుంచి వచ్చే రేడియేషన్‌వల్ల చాలాఎఫెక్ట్ అవుతాయి. వాళ్లకు హాని కలిగిస్తాయి. సెల్‌ఫోన్లతో పాటు ఇతర వైర్లెస్ పరికరాల



నుంచి వచ్చే మైక్రో వేవ్ రేడియేషన్ చాలాహానికరం. దీని ద్వారా పెద్దలకంటే పిల్లల్లో చాలా ఎక్కువగా ప్రభావం ఉంటుంది. సెల్‌ఫోన్ అలవాటు ఎంతలా ఉందంటే మూడు పూటల తినడానికి స్తోమత లేనివారు కూడా 90శాతం సెల్‌ఫోన్ వినియోగి స్తుండగా, వారిలో 60శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను వినియో గిస్తున్నారని స్వయంగా లెక్కలు చెపుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలు పెట్టినప్పటి నుంచి కనిపించే స్నేహితులు కన్నా, ఆన్‌లైన్ మిత్రులు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మరీ ఎక్కవ వుతున్నారు. అమ్మాయిలను టార్గెట్ చేసే అబ్బాయిలు, అబ్బాయిలను టార్గెట్ చేసే అమ్మాయిలు ఇందులోనే ఎక్కువే. మోసపోవడం, హత్యలు చేయడం, ఆత్మహత్యలకు దారితీ స్తుండటం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. సెల్ చూడకం టూ తండ్రి మందలించాడనో, తల్లిమందలించిందనో, అన్న మందలించిదనో ఉండడం మందలించడంతో క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అవసరానికి ఉపయోగిస్తే బాగుంటుంది కానీ అస్తమానం ఉపయోగిస్తే మాత్రం ఇబ్బందులు, నష్టాలకు గురికాకమానరు. సెల్‌ఫోన్ ఉంటే వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, గూగుల్, యూట్యూబ్ అంటూ సోషల్ మీడియా ఛానల్స్ చూస్తాం. ఇప్పుడు ఆ సామాజిక మాధ్యమాలే మోసాలు, ఆర్థిక సమస్యల్లో కూరుకుపోనిస్తున్నాయి. యూత్‌ఆన్‌లైన్‌లో ఆటలు ఆడుతూ బ్యాంకు ఖాతాల్లోఉన్న డబ్బులను ఖాళీచేసి తల్లి దండ్రులకు క్షోభను కలిగిస్తున్నారు. విద్యావంతులైన వారు సైతం ఇలాంటి మోసాలబారిన తరుచూపడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సైబర్‌దాడులు అధికంఅయిపోయ్యాయి. గంజాయి, డ్రగ్స్, మద్యం ఇవే కాదు డిజిటల్ రూపంలోనూ వ్యసనం యువతను వెంటాడుతోంది. వారు మొబైల్ వదలడం లేదు. చిన్న పిల్లలు అయితే సెల్‌ఫోన్ ఇస్తేనేతింటాం, చెప్పింది చేస్తాం అంటూ మారంచేస్తున్నారు. పేరెంట్స్ కూడా వారిని బుజ్జగించే క్రమంలో పిల్లలచేతుల్లో సెల్‌ఫోన్ పెట్టేస్తున్నారు. దీంతో ఆడుతూ, పాడుతూ టైం గడపాల్సిన బాల్యం, స్మార్ట్ ఫోన్ చెరలో బందీఅవుతోంది. చాలా మంది చిన్నపిల్లలు ఏడుపు ఆపడానికి సెలఫోన్లను అలవాటు చేస్తారు. కానీ ఈసెల్‌ఫోన్ల నుంచి వెలువడే విద్యు దయస్కాంత వికిరణం పిల్లల ఆరోగ్యానికి చాలా డేంజర్ అని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలకు ఫోన్లను ఇచ్చి అన్నం తినిపించే వారు కూడా చాలామందే ఉన్నారు. కానీ ఇలాంటి సమయంలో తల్లులుచాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్‌ఫోన్ నుంచివెలువడే అతినీలలోహిత కిరణాలు మనుష లకు చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. సెల్ ఫోన్ నుంచి వెలువడే యూవీకిరణాలు పిల్లల కళ్లను దెబ్బ తీస్తాయి. దీనివల్ల నిద్రలేమి, మెదడు పనితీరు తగ్గడం, జ్ఞానం, కొన్ని సార్లు పిల్లల ప్రవర్తనను కూడా ప్రభావితం చేస్తుందని నిపు ణులు చెబుతున్నారు. సెల్‌ఫోన్‌ను ఎక్కువగా చూసే పిల్లల్లో మాట్లాడటంలో ఆలస్యం, మానసిక వైకల్యం, గందరగోళం, ఆలోచనా లోపం, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఊబకాయం, ఎముకల ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. మనదేశంలో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్నపిల్లల్లో దాదాపు 93శాతం మంది మొబైల్ గేమ్స్ ఆడడానికి ఇష్టపడుతున్నారు. వాళ్లలో చాలా మందికి అవుట్డోర్ గేమ్స్ ఆడటం ఇష్టం లేదని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన ఒక సర్వేతెలిపింది. దీనిప్రకారం 54శాతం మంది పిల్లలకు వాళ్ల తల్లులే ఫోన్‌వాడడం అల వాటు చేస్తున్నారని, ఇలా మొబైల్ అలవాటు చేసే వాళ్ల దాదాపు 30శాతంమంది మాత్రమే ఉద్యోగాలు చేసే వాళ్ల ఉన్నారు. మిగతా 70 శాతం మంది ఇంట్లోనే ఉంటున్నారని తెలిపింది. ●

# ప్రజావాక్కు



### బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టాలి

గతంలో పట్టణాల్లో మాత్రమే అక్కడక్కడా కనిపించే ఈ బెట్టింగ్ మార్కెట్ నేడు పల్లెటూర్లో కూడా విస్తరిస్తుంది. ప్రస్తుతం చాలా మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్ పైనే పెడుతున్నారు. దీంతో అమాయక ప్రజలు బెట్టింగ్ మాఫియా ఉచ్చులో చిక్కుకుని తమ దగ్గర ఉన్న డబ్బుని ఈబెట్టింగ్ రూపంలో డబ్బు పోవడంతో తర్వాత తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. బెట్టింగ్ రాయుళ్లు బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపీఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉండవచ్చని దిన పత్రికల్లో వార్తలువస్తున్నాయి కాబట్టిబెట్టింగ్ మాఫియాలను గుర్తించి వాటిని నిర్వహించే వారిపైన కఠిన చర్యలు వెంటనే ప్రతీ రాష్ట్రంలో ఆయా పోలీసు శాఖ తీసుకుంటే ఈ బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సామరస్యంతో మెలగాలి

రెండు యుద్ధాల మధ్య ఉండే విరామం మాత్రమే శాంతి అని అప్పుడెప్పుడో ఓ సీనియర్ మిలటరీ ఆఫీసర్ చక్కగా సెలవిచ్చాడు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కుదుర్చడానికి పుతిన్ జెలెన్‌స్కీలతో మంతనాలు చేస్తూండగా ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మాత్రం ఆగట్లేదు. అలాగే ఇజ్రాయిల్ గాజా మీద బాంబుల వర్షాన్నికురిపిస్తూనే ఉంది. వేల మంది అమాయక ప్రాణాలుఈ మారణహోమంలోఆహుతి అయిపోతున్నాయి. ఈ యుద్ధాలవలన అనేక రంగాలలో పెంచుకున్న దేశాభివృద్ధి సర్వనాశనం అయిపోతున్నది. భూగోళం లోని అన్ని దేశాలను ఏలుతున్నవారు సామరస్యంతో, పరస్పర చర్చలతో పరిస్థితులను చక్కదిద్దుకోకపోతే ఇన్నాళ్ళ సంస్కృతి, సంప్రదాయం, మానవత్వం మంట గలసి పోయినట్టే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆన్‌లైన్ షాపింగ్ జాగ్రత్త

ఇప్పుడు అంతా ఆన్లైనే. నిత్యావసరాల నుండి భోజనం, టిఫిన్‌అన్ని ఆన్లైన్‌లో ఆర్డర్‌కు ప్రజలు అలవాటుపడ్డారు. కొందరు సైబర్ నేరగాళ్లు కస్టమర్స్‌కి ఫోన్ చేసి, లేదా మెయిల్ ద్వారా మీరు కొనుగోలు చేసిన వస్తువులపైనా భారీ డిస్కౌంట్ పొందారని, అందుకు మేము పంపే లింక్ క్లిక్ చేయమని ఎరవేస్తారు. ఎవరూ క్లిక్ చేయకూడదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

### సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల గాజాలో చోటుచేసుకున్న వైమానిక దాడులు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. గత 24 గంటల్లో 62మంది పౌరులు మరణించారని గాజా అధికారులు వెల్లడించారు. వీరిలో చిన్నారులు కూడాఉన్నారని తెలుస్తోంది. దక్షిణగాజాలోనిఖాన్ యూనిస్‌వద్ద ఉన్న పునరావాస కేంద్రంపై జరిగినదాడిలో పెద్దసంఖ్యలో శరణార్థులుప్రాణాలు కోల్పోయారు. ఈఘటన అంతర్జాతీయ సమాజాన్ని కదిలించేలా ఉంది. 2007లో హమాస్ గాజాపాలనను చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయిల్ కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నది. గాజాలో నివసించే ప్రజలు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలకు కూడానోచుకోలేని పరిస్థితినెలకొంది. ఇది మానవీయ సంక్షోభానికి దారితీసాయి. ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఘర్షణ ప్రతి కొన్నిసంవత్సరాలకు ఒకసారి ఉధృతమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### నిరసన ప్రాథమిక హక్కు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలపకుండా జీవో జారీ చేయడంవిచారకరం. నిరసనతెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. అది స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రతీక అని పాలకులు మరిచారు. గతప్రభుత్వం అనుసరించిన ఒత్తిడిపూర్వక విధానాల మూలంగానే ఇప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు విద్యార్థులు ఎన్నుకున్నారని గత ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్దరణ లక్ష్యంగా ప్రభుత్వం ఎడో హామీని ఇచ్చింది అని ప్రభుత్వం మరిచినట్టుంది. రెండు దశలుగాసాగినమలి దశపోరాటంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సజీవ సాక్షి అని ప్రభుత్వం మరిచిపోయింది.

-భారత అవినాష్, జనగామ

### గోతులమయంగా మారిన రేగొండ రోడ్డు

హన్మకొండ జిల్లా పరకాలనుండి రేగొండకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా చెన్నాపూర్‌నుండి భారీ గోతులు వున్నాయి. రాత్రి వేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలున్నాయి. ఈ రహదారి గుండా నిత్యం వివిధ ప్రాంతాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-ఎం.నాగరాజు, మంథని

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

27-03Pg5exHMNWJQEP.qxd:27-03Pg5exHMNWJQEP.qxd 1/1/02 6:23 AM Page 1





అచ్చెన్నాయుడిని పుట్టిన రోజు సందర్భంగా సత్కరిస్తున్న చంద్రబాబు

## మంత్రి అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పరిష్కారంలో నిబద్ధత,అంకిత భావంతో సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారన్నారు. ఆయన ఆదర్శవంతమైన నేత అన్నారు. టీడీపీ పట్ల ఆయన ఎంతో గురుతర బాధ్యతతో వ్యవహరించారన్నారు. సచివాలయంలో మంత్రి అచ్చెన్ననాయుడు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు సీఎం చంద్రబాబు ఆప్యాయంగా తినిపించారు. మంత్రి . అచ్చెన్నాయుడుకు సీఎస్ కె. విజయానంద్, మంత్రులు. సవిత, కొల్లు రవీంద్ర, సత్య ప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి, నాదెండ్ల మనోహార్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, రాం ప్రసాద్‌రెడ్డి, నారాలోకేష్, డోలా వీరాంజనేయులు, గుమ్మడి సంధ్యారాణి, కొలను పార్ధసారధి, వంగలపూడి అనిత, బిసి జనార్ధనరెడ్డి, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు.

## 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించండి, వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి

### -పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ అనురాధ,

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటి పన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్, రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్ల మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31 లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిఠాపురంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా వివరించారు. ఈ వంతెన నిర్మాణానికి తాను వాగ్దానం చేసానన్నారు. ఇప్పుడు నిధులు మంజూరు కావడం, పరిపాలనా అనుమతులు ఇవ్వడంతో తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ -సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి ఖిసేతు బంధన్‌ఖి పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంపిపి స్థానాలకు నేడు ఎన్నికలు

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కారణాల వల్ల ఖాళీగా పడిన ఐదు ఎంపిపి స్థానాలకు నాలుగు వైస్ ఎంపిపి స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో భారీగా పోలీసులు మోహరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసు, రెవెన్యూ అధికారులు ఇందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. చనిపోవడం, రాజీనామా చేయడం, తదితరకారణాల వల్ల ఖాళీపడిన ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రొద్దం, గాండ్లపెంట, రామగిరి, కణేకల్లు, కంబదూరు, ఎంపిపి స్తానాలకు ఉరవకొండ, పెద్దపప్పూరు, యల్లనూరు, రాయదుర్గంలలో ఉప ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మండలాల్లో ఇప్పటి వరకు వైసిపి వరే ఎంపిపిలుగా వైస్ ఎంపిపిలుగా ఉన్నారు. గురువారం జరిగే ఉప ఎన్నికల్లో ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు సంబంధించి ఎన్నికల ఫలితాలు మారుతాయా, లేక ఆ పార్టీవారే కొనసాగుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అధికార తెలుగుదేశం పార్టీ వారు బలప్రయోగం చేసి వైసిపి వారిని ఎక్కడైనా తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ఉన్నాయా, లేదా అన్నది తెలియాల్సి ఉంది. రాప్తాడు నియోకవర్గం రామగిరి మండలానికి సంబంధించి ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నిక జరగనుంది. ఈ

### భారీ పోలీసు బందోబస్తుతో ఏర్పాట్లు

### రామగిరిలో ఉద్రిక్త పరిస్థితులు

పరిస్థితుల్లో బుధవారం రామగిరి మండల కేంద్రంలో టిడిపి, వైసిపి వర్గీయులు ఒకరిపై మరొకరు రాళ్లదాడులకు దిగారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను అదుపులోకి తీసుకురావాల్సి వచ్చింది. రామగిరి ఎంపిపి ఎన్నిక గురువారం జరగనుండటంతో వైసిపి వర్గీయులు బుధవారం మధ్యాహ్నం విప్ పత్రాలు అందించేందుకు మండల కేంద్రానికి వచ్చారు. అదే సమయానికి టిడిపి వర్గీయులు కూడా అక్కడకు రావడంతో ఒకరికొకరు మాటమాట పెరిగి గొడవకు దిగారు. వైసిపి వర్గీయులు వచ్చిన వాహనాన్ని టిడిపి వర్గీయులు ధ్వంసం చేశారు. టిడిపి వర్గానికి చెందిన యాదగిరి బొలేరాను వైసిపి వర్గీయులు ధ్వంసం చేశారు. దీనిపై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైసిపి వర్గీయులు తక్కువగా ఉండటంతో, తెలుగుదేశం నాయకులు గుంపులుగా రావడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సిఐ శ్రీధర్, రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ గొడవను సర్దుమనిచే ప్రయత్నం చేశారు. వెంటనే డిఎస్పీ హేమంత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గీకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే తాము అధికారంలో ఉన్నా ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు తామపై దాడులకు దిగుతున్నారని, టిడిపి వర్గీయులు ఆరోపించగా తమపై దాడి చేసి తామే దౌర్జన్యం చేశ్రామంటూ టిడిపి వర్గాలు మాపై నిందలు వేసి కేసుల్లో ఇరికించేందుకు యత్నిస్తున్నారని వైసిపి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్పి రత్న వెంటనే రామగిరికి చేరుకుని అక్కడి పరిస్థితులను సమీక్షించారు.

గురువారం జరగనున్న ఎన్నికకు అక్కడ అధికారులతోనూ పోలీసులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. రామగిరి మండల పరిషత్ కార్యాలయం పోలీసుల ఆధీనంలోకి వెళ్లింది. నేడు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సంఘటనపై కూడా ఇరు వర్గీయుల ఫిర్యాదులను స్వీకరించి సమాచారాన్ని సేకరించి విచారణ జరిపి చర్యలు చేపడుతామని తెలిపారు.

## బ్యాంకింగ్ మోసాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు ఆర్ధికంగా చేయూత నివ్వాలి

### రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి

**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త** దేశంలో బ్యాంకింగ్ రంగంలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయని రాజ్యసభలో వైసీపీ ఎంపి మేడా రఘునాథరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 202425 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో దేశంలో జరిగిన వేలకోట్ల బ్యాంకింగ్ మోసాలకు గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ మోసాల నుంచి బాధితులు గట్టెక్కాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఆర్థికంగా చేతునిచ్చి ఆదుకోవడమే ప్రత్యామ్నాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024 పై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ రంగం సంవత్సరాలుగా నక్షత్రాల రేటుతో వృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ బిల్లును స్వీకరించడానికి ఈ బిల్లును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో బ్యాంకింగ్ మోసాల కేసులు 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో 27 పెరిగి 18,461 కేసులకు చేరుక



ున్నాయి. అంతేక ముందు సంవత్సరం ఇదే కాలంలో 14,480 కేసులు నమోదయ్యాయి. 20 2425 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో పాల్గొన్న మొత్తం మొత్తం దాదాపు ఎనిమిది రెట్లు పెరిగి 21, 367 కోట్లకు చేరిందని వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్లో జరిగిన అగ్రిగోల్డ్ కుంభకోణం గురించి ఈ కుంభకోణంలో ఇక్కడ వైసిపి అధినేత సీఎంగా జగన్ మోహన్ రెడ్డి బాధితులను ఆదుకోవడానికి ప్రత్యక్ష రాష్ట్ర జోక్యాన్ని నిర్ధారించే అపూర్వమైన చర్య తీసుకుందన్నారు. 10.40 లక్షల మంది బాధితులకు 667 కోట్లు విడుదల తీసి ఆదుకున్నట్టు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు ఓలుపల్లి మోహనరంగాకు రిమాండ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2023 ఫిబ్రవరి 20న జరిగిన దాడి కేసులో విజయవాడ కోర్టు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది. రాజమహేంద్రవరం పోలీసులు మంగళవారం స్థానికంగా అతన్ని అదుపులోకి తీసుకొని గన్నవరం, సీఐడీ పోలీసులకు అప్పగించారు. నిందితుడిని తొలుత గన్నవరానికి తర్వాత విజయవాడ సీఐడీ కార్యాలయానికి హాజరు పరిచారు. నేడు విజయవాడలోని సీఐడీ కోర్టులో పోలీసులుహాజరు పరిచారు. ఈ కేసు లో నిందితుడు తన న్యాయవాది ద్వారా ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడు. విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు అతనికి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో ఏ1గా ఉన్న రంగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. వంశీపై నేరారోపణ కేసుల్లో రంగా కీలకంగా వ్యవహరించారనేది పోలీసుల అభియోగం. ఈ క్రమంలో ఆయన పట్టుబడ్డారు. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో రంగా పాత్రపై సిఐడి పోలీసులు విచారణ చేపట్టారు.

# తిరుమల సమాచారం

## అన్నమాచార్యవిగ్రహానికి వంశీకుల అభిషేకం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** పద కవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యవిగ్రహానికి ఆయన వంశీకులు అభిషేకం నిర్వహించారు. ఉదయం అన్నమయ్య విగ్రహానికి విశేష అభిషేకాలు జరిపించి, పూజలు చేశారు. అన్నమాచార్య వంశస్థులు తాళ్ళపాక రాఘవ అన్నమాచార్యులు. తాళ్ళపాక భరద్వాజ్, తాళ్ళపాక హయగ్రీవ నారాయణాచార్యులు, కంచి రాజేశ్, పడితి ప్రేమ్‌కుమార్, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.



## వేడుకగా అన్నమయ్యసంకీర్తనలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి, ఆలపించిన తొలి తెలుగువాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జీవితం పరమపావనమని, స్వామివారి కీర్తిని దశదిశలావ్యాప్తిచేసిన ఆయన సేవలు అజరామరమని అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు తెలిపారు. అన్నమయ్య వర్ధంతి వేడుకలను బుధవారం సాయంత్రం నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి ఊంజల్‌సేవ నిర్వహించారు. అన్నమాచార్య గోష్టిగానం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. తిరిగి అక్కడ నుండి స్వామివారు ఆలయంకు చేరుకున్నారు.



## 30న ఉగాది ఆస్థానం - నేడు గోవిందరాజుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ తెలుగునూతన సంవత్సరం విశ్వావసునమ ఉగాది పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా గురువారం(నేడు) తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అనంతరం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. అనంతరం భక్తులను 9.30గంటల నుండి దర్శనానికి అనుమతించనున్నారు.



## టిటిడి ట్రస్టులకు భారీగా పెరిగిన విరాళాలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవాభావంతో కూడా విద్య,వైద్య రంగాల్లో విశేష సేవలం దిస్తున్న విషయం విదితమే. ఇందు కోసం టిటిడి నిర్వహిస్తున్న పలు పథ కాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలందజేస్తుండటం తెలిసిందే. గత తొమ్మిదిరోజుల్లో వివిధ ట్రస్టులకు 26.85కోట్లరూపాయలు విరాళా లందాయి. ఇందులో అత్యధికంగా శ్రీవారి ఆలయ నిర్మాణట్రస్ట్‌కు 11.67కోట్లు, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 6.14కోట్లు, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు 4.88కోట్లు విరాళాలు అందినట్లు టిటిడి సమాచారం. తాజాగా బుధవారం దాత టిటిడి విద్యాదానట్రస్ట్‌కు 1.01కోట్ల రూపాయలు డిడిలను అందజేశారు. రాజమహేంద్రవరంకు చెందిన తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు 1.01కోట్ల రూపాయలు విరాళాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఎమ్మెల్యే గ్రీవెన్స్‌లో భూసమస్యల గోల: నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కారం

**శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పంచాయతీరాజ్ అతిథి గృహంలో 'గ్రీవెన్స్‌డే'ను నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ భూ సమస్యను పరిష్కరించాలంటే మొర బెట్టుకున్నారు. అయితే ప్రభుత్వ లక్ష్యం ప్రతి సమస్యను నిర్దేశిత కాల పరిమితిలో పరిష్కారిస్తామని సమస్యల్లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుటకు అధికారులు సహాకరించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. వచ్చి భూ సమస్యను వివరించిన వారికి ఎంఎల్ఏ గత వైకాపా పాలనలో మీ భూములకు ఎసరు పెట్టారని దాంతోనేడు కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని తమపై నమ్మకంతో కొల్లలు ఆర్జీలతో పాటు బాధితులు బయటకు వచ్చి మొరబెట్టుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతి బుధవారం ఆయా ప్రాంతాల్లోని ఎంఎల్ఏలు గ్రీవెన్స్ డేను నిర్వహించుటకు ఆదేశించారని ఈ నేపథ్యంలో తాను ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఏ వివరించారు. ఈ దర్బార్‌లో కొల్లలుగా భూ సమస్యలు వచ్చాయని వివరించారు. కొందరు ఇంటి స్థలాలను కబ్జా చేసారని కొందరు మీడియా వారు అప్పటి అధికార పార్టీ ముసుగులో పదుల సంఖ్యలో ఆక్రమించుకున్నారని వివరించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో భూ సమస్యలు కొల్లలుగా ఉన్నాయన్నారు. ఈ ంరెండు మండలాలు శ్రీకాళ హస్తి పట్టణానికి సమీపంలో ఉండటంతో ప్రభుత్వ భూములతో పాటు ప్రజల భూములను కూడా కబ్జాచేసారని ఎంఎల్ఏ వివరించారు. ఇక మీదట ప్రతి సోమవారం ఆర్‌డిఓ సారధ్యంలో గ్రీవెన్స్ డేను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు. వచ్చేనెల 15న నియోజకవర్గంలో 9 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి 'శ్వేత పత్రం'విడుదల చేస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. అలాగే రాబోవు ఏడాది చేపట్టబోయే ప్రగతికి సంబందించి కూడా ప్రణాళికలు విడుదల చేస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. మే మాసంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఆపివేసిన టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి దానితో గ్రీవెన్స్‌డేలో సమస్యలు వింటున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి. పాటు కొత్త పెన్షన్లను కూడా అందిస్తామని వివరించారు. గత పాలకుల హాయంలో ఇళ్ళు, స్థలాలు పొందిన వారు ఒక సారి వెరిఫికేషన్ చేసుకొని తరువాత ఇళ్ళు నిర్మించుకోవాలని ఎంఎల్ఏ పిలుపు నిచ్చారు.



'గ్రీవె న్స్‌డే'లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## నేడు షబ్బె ఖదర్:ఆరాధనతో పాపాల నిష్కృతి

### కన్నీరు మున్నీరుగా అల్లాహ్‌ను శరణజొచ్చే రాత్రి

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** ముస్లిం సొదరులు గురువారం రాత్రి షబ్బెఖదర్‌ను జరుపుకుకోనున్నారు. సాయంత్రం ఇఫ్తార్ విందుల నుంచి కిట కిటలాడుతాయి. రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన రోజు షబ్బేఖదర్. ఈ మేరకు పట్టణంలోని 14 మసీదులను నిర్వహణ కమిటిలు ముస్తాబు చేస్తున్నారు. ఎటు చూసినా ముస్లింలు 'లాయిలాహ ఇల్లల్లా' అంటూ ధ్యానిస్తూ భక్తి పారవశ్యంలో మునిగి శరణుజొచ్చే రాత్రి. కొందరికి ఇదే పండగ రోజుగా భావిస్తారు. ఇందుకు కారణం ఈ రోజే ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే 'దివ్యఖుర్‌ఆన్' ఆకాశం నుంచి భూమికి దైవదూత జిబ్రాయిల్ ద్వారా మహమ్మద్ ప్రవక్తకు అందించిన పవిత్ర దినం. వెయ్యినెలల కన్నా (సుమారు 83 సంవత్సరాల కన్నా) పవిత్ర దినంగా భావిస్తారు. ఈ పవిత్ర గ్రంధంలో ఏ ఒక్క సంవత్సరమో లేక ఒక్కరోజులోనో అల్లాహ్ జిబ్రయిల్ సొల్లెఅలా సొల్లాం ద్వారా మహమ్మద్ ప్రవక్తకు పంపలేదని పేర్కొన్నారు. సుమారు 23సంవత్సరాల పాటు పంపినట్లు పలు మత గ్రంధాల్లో పేర్కొన్నారు. ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ ప్రత్యేకమైన మంత్రంలో(99వ సూరాలో) పేర్కొన్నారు. దానినే 'ఇన్నా అన్సల్న . . లైలుతుల్ ఖదర్.' అంటారు. దివ్యఖుర్‌ఆన్‌ను దేవ దూతల్లో అతి ముఖ్యమైన జిబ్రిల్ సొల్లా అలాహోసొల్లాం అల్లాహ్ నుంచి సరాసరి చివరి ప్రవక్త అయిన మహమ్మద్ సొల్లా అలా ఓ సొల్లాంకు అందించారు. నాటి కాలమాన పరిస్థితుల్ని బట్టి ఈ దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడింది. మక్కా నగరంలో 23 సంవత్సరాల పాటు రంజాన్ మాసంలోని షబ్బెఖదర్ నాడు అందించినట్లు పలుగ్రంధాల్లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు, ఇంజిల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు. కానీ దివ్యఖుర్‌ఆన్ సరాసరి అల్లాహ్ నుంచి అందిన నజరానాగా చెప్పబడుతుంది. కాబట్టి ఈ గ్రంధానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్న ఇన్నాఅన్సల్‌నా అనే సూరాను 'సూరా ఖదర్' అంటారు. దివ్యఖుర్ ఆన్‌లో మొత్తం 114 సూరాలు(మంత్రాలు), 6666 ఆయాత్‌లు ఉన్నాయి. సూరాయే

ఖదర్‌లో 5 ఆయత్‌లు ఉన్నాయి. ఈ సూరాలో ఇలా పేర్కొనబడి ఉంది.

# భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త** సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలు, పరిశోధనలు, ఆర్థిక పరంగా భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గుడుపల్లె మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఆసక్తికర ప్రసంగం చేశారు. భారతదేశ భవిష్యత్తు యువతేనని యువత దేశం గర్వపడేలా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. విద్య అనేది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని భావించిన సిఎం చంద్రబాబునాయుడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఆర్థికం, విద్య, పరిశోధనలతో దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన భావించారన్నారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ అందుబాటులో వచ్చిందని సెల్‌ఫోన్లు, వివిధ రకాల గాడ్జెట్‌లు ఉన్నాయని అయితే వీటిని యువత మంచికి మాత్రమే వినియోగించాలని ఓ తల్లిగా తాను చెబుతున్నానని సూచించారు. తన మనవడు దేవాన్ష్ కూడా టెక్నాలజీని ఎంతమేర వాడాలో అంతమేర మాత్రమే వాడుతాడని పేర్కొన్నారు. ఎఐ, ఒటిటి వంటి టెక్నాలజీని ఎంతవాడాలో అంతే వినియోగించాలన్నారు. ప్రపంచం జనాభాలో రెండో స్థానంలో ఉన్న భారతదేశం టెక్నాలజీ రంగంలో 53వ ర్యాంకులో ఉందన్నారు. 2023లో సైన్స్ మరియు టెక్నాలజీలో పేటెంట్లు పొందడంలో ఆరోస్థానంలో ఉందన్నారు. యువత అంకితభావంతో నూతన ఆలోచనలతో ముందుకుసాగాలని సూచించారు. విద్యార్థులకు విద్య అనేది ఎంతో కీలకమన్నారు. అందులో కూడా ఓ లక్ష్యం, ఓ విజన్ ఉండాలని సూచించారు. కుప్పంలో సైన్స్ పరంగా విద్యార్థుల అభివృద్ధికోసం 1999లోనే సిఎం చంద్రబాబు అగస్త్య ఫౌండేషన్‌కు 172 ఎకరాల స్థలం కేటాయించారని నేడు ఈకేంద్రం అద్భుతమైన సైన్స్ కేంద్రంగా రూపుదిద్దుకుందన్నారు. విద్యార్థులను చూసి తనకు చదువుకునే రోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. విద్యకు గ్రామీణ, పట్టణ ం అనే తేడా ఉండదన్నారు. సిఎం చంద్రబాబునాయుడుకు ప్రజలే ఫస్ట్ అని ఆ తర్వాతే కుటుంబం అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.



.కుప్పం అగస్త్య ఫౌండేషన్‌లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

27-3Pg6exHMNWJQE.qxd:P:27-3Pg6exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



# ప్రకృతి వ్యవసాయంపై సెర్ప్ అధికారులకు శిక్షణ

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ, సెర్ప్ సంస్థల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోందని, జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమ అమలులో భాగంగా మేనేజ్ జాతీయ సంస్థ ఆర్థిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మూడురోజుల రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం గుంటూరు పట్టణంలోని రాయల్ పార్క్ హోటల్ నందు ఈ రోజు బుధవారం ప్రారంభమైనది. ఈశిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నుంచి వ్యవసాయ శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, సెర్ప్ నుంచి డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ సలహాదారులు రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి డాక్టర్ డీవీ రాయుడు మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం కారణంగా మొక్కలు మరియు సూక్ష్మజీవుల మధ్య ఉండే సంబంధం బాబా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిలో ఉచితంగా లభ్యం అయ్యే సూర్యకాంతిని వ్యవసాయ రంగానికి సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా పంట ఉత్పాదకతను పెచుకోవచ్చని తెలిపారు. ప్రొఫెసర్ దబోల్కర్ పరిశోధనలను ప్రస్తావిస్తూ బహుళ పంటల సాగు విధానాలు ఒక ఎకరా విస్తీర్ణంలో ఐదు ఎకరాలకు సమానమైన ఉత్పాదకతగా మార్చగలమని వివరించారు. పెరుగుతున్న సాగు ఖర్చులు నీటికొరత పర్యావరణ సంక్షోభాలు ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. అధిక రసాయనిక ఎరువుల వినియోగం కారణంగా భూసారం తగ్గిపోవడం, కార్బన్ ఉద్గారాలు పెరగడం, నీటి కాలుష్యం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయని ఏలూరు ఘటనలో భారీ లోహాల కలుషిత నీరు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. 1970లో హెక్టారుకు 13 కేజీలు గా ఉన్న ఎరువుల వినియోగం 2022 నాటికి 190 కేజీలకు పెరిగిందని, ప్రపంచంలో అత్యధికంగా ఎరువులను వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా నాలుగవ దేశంగా మారిందని వివరించారు. అత్యధిక ఎరువుల వినియోగం కారణంగా ఆహార పోషక విలువలు తగ్గిపోవడం, తీవ్రమైన వేడిగాలులు, తుఫాన్లు పెరగడం, రైతుల ఆర్థిక సంక్షోభం తీవ్రతరం కావడం వంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలియజేశారు. ప్రపంచం ఎదర్కొంటున్న అనేక సమస్యలకు ప్రకృతి వ్యవసాయం సమగ్ర పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జీవామృతం వంటి జీవ ఉత్ప్రేరకాల వినియోగంతో 365 రోజులపాటు పంటలు పండించడం , నీటి సంరక్షణ పద్దతులు అనుసరించడం వంటి చర్యల ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగా తక్కువ ఖర్చుతో కొనసాగించవచ్చని వివరించారు. ఎపిసిఎన్ఎఫ్ మోడళ్ళను రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో నిర్వహిస్తూ రైతులకు సామూహిక అవగాహన కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉత్తమ రైతుల ప్రోత్సాహం, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం వంటి అంశాలు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలులో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.



# దుర్గమ్మకు ఉగాది పర్వదినాన నృత్యకైంకర్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో ఉగాది పర్వదినాన సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల అద్వితీయ నృత్యకైంకర్యం వుంటుందని ఈఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న దక్షిణోత్తరం (దక్షిణం, ఉత్తరం మేలు కలయిక)పలు నృత్య సంప్రదాయాలను అందులో లబ్ధప్రతిష్టులైన కళాకారులతో ప్రదర్శించడమే భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మమునకు మూలాధారాలను ఆయా నృత్య కైంకర్యములను రక్షించడం కర్తవ్యంగా నృత్య **కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఇఓ వివరించారు. - నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందించే నిత్యాన్న పథకానికి ఏలూరు తంగెళ్ళమూడికి చెందిన శీర కనకమహాలక్ష్మి రు.1లక్ష 36వేల, 400లను విరాళంగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా దాతకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# మత ప్రభోదకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై

## మాజీ సిఎం జగన్ విచారం


**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:**మత ప్రభోదకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ప్రవీణ్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపధ్యంలో విచారణకు డిమాండ్ పాస్టర్, మత ప్రభోదకుడు ప్రవీణ్ పగడాల మృతి అత్యంత బాధాకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ అన్నారు. ప్రవీణ్ మరణంపై సన్నిహితులు, బంధువులు అనుమానాలను వ్యక్తంచేస్తున్నందున దీనిపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు డిమాండ్

## ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు విపరీతమైన డిమాండు ఉందని శ్రీకాకుళం జిల్లా కలెక్టరు స్వప్నిల్ దినకర్ తెలిపారు. ఫార్మా రంగంలో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో ఫార్మా సంస్థల నుంచి కెమికల్ ఇంజినీర్లకు డిమాండు ఎక్కువగా ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా కోర్సులు ప్రారంభించామన్నారు. తలసరి ఆదాయంలో శ్రీకాకుళం జిల్లాలో తలసరి ఆదాయం పెంచేదిశగా చర్యలు తీసుకుంటున్నాం. 2025 2026 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.1.85 లక్షలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జిల్లాలో రైతులు కేవలం వరి పంట మాత్రమే ప్రధానంగా సాగు చేస్తున్నారు, ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కూడా ప్రోత్సహించనున్నామన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో శ్రీకాకుళం జిల్లాలో ప్రగతి సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. జిల్లాలో అరసవల్లి, శ్రీకూర్మం పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలుగా ఉన్నాయని, పర్యాటకరంగం పరంగా కూడా జిల్లాను అభివృద్ధి చేయనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ఉపయోగించడంపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 200 మంది ఉద్యోగులకు ఈ శిక్షణ అందించనున్నామన్నారు.

# ఘనంగా చెన్నైలోని విఐటి-చెన్నై యూనివర్సిటీ డే




విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న దృశ్యం

**చెన్నై, మార్చి 26 ప్రభాతవార్త :** చెన్నై, వండలూరు సమీపంలోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) కళాశాల ప్రాంగణంలో మంగళవారం వీఐటీ-చెన్నై యూనివర్శిటీ డే-2025 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన డాక్టర్ జి.విశ్వనాథన్ విద్యా రంగానికి సంబంధించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రపంచంలోని పలుదేశాలు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని గుర్తుచేశారు. అయితే భారతదేశంలో విద్యకు తగిన ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్యంపై ఎక్కువ ఖర్చు చేసే ఏ దేశమైనా సమగ్ర ఆర్థిక అభివృద్ధిని చూస్తుందని, విద్యలో వెనుకబడిన దేశాలు మిగతా అన్నింటిలోనూ వెనుకబడి ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో కూడా విద్యకు కేటాయింపులు కేవలం 2.5 శాతం మాత్రమేనని, విద్యకు మొత్తం రూ.50 లక్షల కోట్లు మాత్రమే కేటాయంచారని అన్నారు. నూతన విద్యా విధానం విద్యపై జీడీపీలో 6 శాతం ఖర్చు చేయాలని సిఫార్సు చేసిందని తెలిపారు. 60 సంవత్సరాల క్రితం కోఠారి కమిషన్ కూడా ఇదే సిఫార్సు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితలు కంటే విద్యలో ఎక్కువ పెట్టుబడి పెట్టడంపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నైలోని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ వైస్ కాన్సుల్ కత్రినా నాప్ పాల్గొని ఆస్ట్రేలియా-భారతదేశ స్నేహపూర్వక సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయన్నారు. సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా-ఇండియా రిలేషన్స్, ప్రభుత్వం, పరిశ్రమ, విద్య, సమాజం అంతటా ఆస్ట్రేలియన్ మిషన్ల సహకారంతో మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి ఒక వేదిక అని వివరించారు. మైత్రి ద్వాఆర ఆస్ట్రేలియా 20 మిలియన్ డాలర్ల విలువైన ఫెలోషిప్‌లు,

స్కాలర్‌షిప్‌లు, పరిశోధనా గ్రాంట్‌ను ప్రకటించిందని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సుదీప్ కున్నుమాల్ మాట్లాడుతూ అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నత స్థితికి చేరేలా విద్యను అభ్యసించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జీవీ సెల్వం, రిజిస్ట్రార్ డాక్టర్ పి.కె.మనోహరన్, ప్రొ-వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో మాట్లాడారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్రి ద్విచక్ర వాహనంపై రాజమండ్రి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటన వేగవంతంగా విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

# హజ్ యాత్రికులు ఏప్రిల్ 3లోగా బకాయిలను చెల్లించాలి

## హజ్ కమిటీ ఆఫ్ ఇండియా

**గుంతకల్లు రైల్వే,మార్చి 26,ప్రభాతవార్త** ముస్లింలు భక్తిశ్రద్ధలతో అత్యంత పవిత్రంగా భావించే హజ్-2025(హిజ్రీ కాలమానం ప్రకారం-1446)యాత్రకు కేంద్ర ప్రభుత్వ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్తున్న యాత్రికులు తమ తమ బకాయిలను ఏప్రిల్ 3లోగా చెల్లించాలని సంబంధిత అధికారులు తెలిపారు. హజ్ సందర్భంగా ఖుర్బానీకి సంబంధించిన మొత్తం రూ.16,600-00లను అలాగే 10శాతం శిశు విమాన చార్జీలు కలిపి చెల్లించాల్సి ఉంటుంది. బెంగళూరు నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,32,750-00లను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.95,450-00లు చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,30,300-00లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి చెల్లించిన రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.95,250-00లు చెల్లించవలసి ఉంటుంది. చెన్నై నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,33,700-00లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.92,800-00లను, ముంబై నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,19,600-00లను చెల్లించిన వారు ఖుర్బానీ, శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.82,050-00లను చెల్లించాల్సి ఉంటుంది.

# మంత్రి అచ్చెన్నాయుడుకి హోంమంత్రి అనిత జన్మదిన శుభాకాంక్షలు



అచ్చెన్ననాయుడికి కేక్ తిన్పిస్తున్న అనిత

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్న నాయుడికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ తిన్పించారు. ఈ సందర్భంగా ఆమె అచ్చెన్న వ్యక్తిత్వం తమకు ఆదర్శమన్నారు. తమ లాంటి వారెందరికో ఆయన అనేక సందర్భాల్లో మానసిక స్థైర్యాన్ని పెంచారన్నారు. ఈ విషయాన్ని ఆమె "ఎక్స్"లోని తన ఖాతాలో పోస్టు చేసారు.

# పార్వతీపురం డోలీల రహిత జిల్లాగా ప్రయత్నాలు

## - మన్యం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లాను డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలో గిరిజనం ఎక్కువగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో రహదారి సదుపాయం లేకు డోలీలు ఉపయోగిస్తున్నారని, ఆ పరిస్థితి కనిపించకుండా ఉండేలా రహదారి సదుపాయం కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 250 మంది ప్రజలున్న ఆవాసాలకు కూడా రహదారి సదుపాయం కల్పించాలనే దిశగా ప్రణాళికలు రూపొందించామన్నారు. అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని అలాగే మన్యం ప్రాంతంలో జీడిపప్పు సాగును ప్రోత్సహించి ఇక్కడి జీడికి కూడా బ్రాండ్ ఇమేజ్ వచ్చేలా చేస్తామన్నారు. అపరాల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అనీమియా ఎక్కువగా ఉందని దాన్ని కూడా తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కంటైనర్లలో హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లా తలసరి ఆదాయం రూ.1.67లక్షలుగా ఉందని దాన్ని వచ్చే 2025 26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.94 లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా ప్రగతికి పర్యాటరంగం ఎంతో దోహదపడుతుందని, పర్యాటక రంగంలో జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించామన్నారు. జిల్లాలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణ పనులు 60శాతం పూర్తి కావచ్చాయని తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ :మంత్రి అనిత

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త :** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రమాదవశాత్తు మృతి చెందలేదని,అనుమానాస్పదంగా చనిపోయారంటూ ఆందోళన జరుగుతున్న నేపధ్యంలో హోమం త్రి అనిత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు.బుధవారం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై వస్తున్న ఆరోపణల పట్ల హోంమంత్రి అనిత స్పందించారు.తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణాలను ఆమె ఆరాతీశారు.పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సిసి టీవి పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు.క్రైస్తవ సంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కు అంగీకరించినట్లు ఎస్పీ నరసింహాకిషోర్ హోంమంత్రికి వివరించారు.



# బిజినెస్‌మోడల్ కాన్వాస్‌పై పద్మావతిలో చర్చ

**తిరుపతి,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార నమూనాలను రూపొందించేందుకు ఉపయోగ పడే కీలక అంశాలు, వ్యాపార వ్యూహాలు, మార్కెట్ అనలసిస్ గురించి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో బుధవారం సదస్సు జరిగింది. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బిజినెస్ మోడల్ కాన్వాస్ విజయవంతంగా నిర్వహించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యురాలు జెకాత్యాయని, సిఎస్ఇ విభాగం ఆచార్య వి.సరిత, కమ్యూనికేషన్ జర్నలిజం విభాగం టి.శోభారాణి,సిఎస్ఇ విభాగం కె.ప్రశాంతి, ఎంటర్‌ప్రీనర్‌షిప్, ఇన్నోవేషన్ ప్రోత్సహం గురించి తెలిపారు.

# ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్‌లు ప్రారంభం

## - సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ. సిరి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

# ఆదిభట్ల ఎటిఎం దోపిడీపై వీడిన మిస్టరీ

## ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



ఎటిఎం దోపిడీకేసులో అరెస్టయిన అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్‌బాబు. చిత్రంలో మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి తదితరులున్నారు.

**హైదరాబాద్, (మన్సూరాబాద్) మార్చి 26, ప్రభాతవార్త:** రాచకొండ పరిధిలోని ఆదిభట్ల రావిరాల వద్ద ఈ నెల రెండ వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఎస్‌బిఐ ఎటిఎంపై దాడిచేసి 29.69 లక్షల రూపాయల నగదు దోపిడిపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంతరాష్ట్ర నేర గాళ్లుగా తేలింది. ఈ ముఠాలో ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు వీరి వద్ద నుంచి దోపిడి సొత్తులో నాలుగు లక్షల రూపాయలను దొంగలు వాడిన కారును ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు బుధవారం మీడి యాకు వెల్లడించారు. రావిరాల వద్ద గల ఎస్‌బిఐ ఎటిఎం దోపిడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దుండగులు పక్కా పథకంతో వచ్చి ఎటిఎం వున్న గదిలో చొరబడి, సిసి కెమెరాల పై నలుపు రంగు స్ప్రే చేసి, సిసి కెమెరాలు పనిచేయకుండా వైర్లు కట్ చేసి, ఎటిఎం యంత్రాన్ని గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులోని 29 లక్షల 69 వేల 100 రూపాయలను దోచుకోవడం విదిత మే. దీనిపై బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేబ ట్టగా అనేక విషయాలు తెలిశాయి ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంత రాష్ట్ర దొంగల ముఠా తేలింది.

ఈ ముఠాకు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకు చెందిన రాహుల్ ఖాన్ (25) కీలకంగా వున్నాడు. (ఇతను కొంతకాలంగా జెసిబి డ్రైవర్‌గా పనిచేస్తూ పహడి షరీఫ్‌లో వుంటున్నాడు) ఇతని సహచరులు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన ముస్తకీన్ ఖాన్ (28) (ఇతను పటాన్‌చెరులో ఉంటూ టీ హోటల్‌లో పనిచేస్తున్నాడు),తో పాటు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన వాహిద్ ఖాన్ (18), ఇదే ప్రాంతానికి చెందిన షకీల్ ఖాన్ (24), మహమ్మద్ సర్ప రాజ్(28), (వీరంతా జెసిబి ఆపరేటర్లు), రాజస్థాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన షారుక్‌ఖాన్ (25) (ఇతను జెసిబి మెకానిక్‌గా వున్నాడు) రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన జాహుల్ బద్దన్ ఖాన్, (27), రాజస్తాన్ నివాసి రఫీక్ ఖాన్ (36), పాటు హరియాణాకు చెందిన సుబుదిన్ ఖాన్ (28), (వీరిద్దరు మెకానిక్‌లు) ( ఈ నలుగురు నేరగాళ్లు పరారీలో వున్నారు. ఎనిమిది మంది సభ్యులు గల ముఠా ఎటిఎంలను దోపిడి చేయడంలో నేర్పరులుగా పేరుంది. ఈ ముఠా ఇంతకు ముందు బిడిఎల్ బానురు, కుషాయి గూడ, ఒడిశాలోని పతాగర్‌లో మూడుచోట్ల ఎటి ఎంలను ఇదేవిధంగా దోపిడీచేసి అందులోని నగదును దోచుకుంది. ఇదే తరహాలో ఈ నెల 2న తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఈ ముఠా పక్కాగా రావిరాలలో గల ఎస్‌బిఐ ఎటిఎంను బద్దలుకొట్టి అందులోని నగదును దోచుకుంది. దోపిడి కోసం ఈ ముఠా రాజస్తాన్‌కు చెందిన కారును వాడింది. దోపిడి సమయంలో నంబర్ ప్లేట్‌ను మార్చింది.

దోపిడి తరువాత ఈ ముఠా తమ సొంత ఊళ్లకు పారిపోయి మరోమా రు దోపిడి కోసం రాచకొండకు వచ్చింది. దీనిపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఈ ముఠాలోని ఐదుగురిని మంగళవారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నాలుగు లక్షల రూపా యల నగదు, దోపిడి సమయంలో వాడిన కారును, కొన్ని ఉపకరణాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నేర గాళ్లలో రాహుల్ ఖాన్‌పై ఐదు దోపిడి కేసులుండగా ముస్తకీన్ ఖాన్‌పై మూడు దోపిడీ కేసులున్నాయి.

# అప్సర హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు



సాయికృష్ణ (ఫైల్)

**హైదరాబాద్ (హుడాకాంప్లెక్), మార్చి 26, ప్రభాతవార్త:** సరూర్‌నగర్‌లో 2023లో సం చలనం సృష్టించిన అప్సర హత్య కేసులో నిందితుడు పూజారి సాయికృష్ణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు జీవితఖైదు విధించింది. పెళ్లి చేసు కోవాలని ఒత్తిడి చేసిన అప్సరను సాయికృష్ణ దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని మ్యాన్‌హోల్‌లో వేసి సిమెం ట్‌తో మూసేసాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన సరూర్‌నగర్ పోలీసులు సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన కోర్టు నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదుతోపాటు సాక్ష్యాలను తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల జైలుశిక్ష విధిం చింది. వివరాల్లోకి వెళ్తే.. ఎపిలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన అయ్యగారి వెంకటసూర్యసాయికృష్ణ సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్నాడు.

స్థానికంగా మైసమ్మ దేవాయంలో పూజారిగా ఉంటూనే భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా చెన్నైకి చెందిన కురుగంటి అప్సర (30) తల్లితోకలిసి ఇదే కాలనీలో నివాసముండేది. భక్తురాలిగా పరిచయమై, ఆపై ప్రేమగా మారడంతో పూజారి సాయికృష్ణతో శారీరకంగా దగ్గరయ్యారు. తనను వివాహం చేసుకోవాలని అప్సర సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలుపెట్టింది. పథకం ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రవేశానికి చేరుకున్నాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై కారుపై కప్పే కవర్లో ఉపిరి ఆడకుండా చేసేందుకు యత్నించాడు. ప్రతిఘటించడం తో రాయితో తలపై కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది .డ్రైనేజీ మ్యాన్ హోల్ లో మృతదేహం.

.అప్సర మృతదేహాన్ని కవరులో చుట్టి కారు డిక్కీలో వేసుకొని ఇంటి వద్దకు చేరుకున్నాడు. సాయంత్రం.

# ఒడిశా గంజాయి లేడీడాన్ అరెస్టు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** ఒడిశా గంజాయి లేడీడాన్ ఎక్సైజ్ పోలీసులు ఒడిశాలో అరెస్టు చేశారు. తెలంగాణలో ఐదు కేసుల్లో నిందితురాలిగా ఉన్న సంగీ తా సహును అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్‌ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డిఒరిస్సాకు పంపించారు. ఎస్ టి ఎఫ్ ఈ టీం లీడర్ నంద్యాల అంజి రెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ నుంచి వేయి కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒరిస్సాకు కాళీకోట్ వెళ్లిన ఎస్ టి ఎఫ్ సి పంపిన టీమ్ స్థానిక పోలీస్‌ల సహకారం తీసుకొని సంగితా సాహును అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చారు.సంగీతా సాహు గంజాయి లేడీ డాన్ ధూల్‌పేట్‌లో 29 కేజీలు, 11.3 కేజీల రెండు కేసుల్లో పట్టు బడిన నిందితులకు గంజాయిని సరఫ రా చేసింది. ధూల్‌పేట్‌లో శీలాబాయ్, నేహాబాయ్, ఇష్కాసింగ్‌తోపాటు మరి కొంత మందికి గంజాయిని సరఫరా చేసినట్లు పట్టుబడిన గంజాయి నిందితులు ఇచ్చిన వాగ్మూలంతో ఆమెపై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీ సులు కేసులు నమోదు చేశారు.సంగీతా సాహు 2022లో సికిందరాబాద్ రైల్వే పోలీసులకు గంజాయిని హై దరాబాద్క తీసుక వస్తు రైల్వే పోలీసులకు పట్టుబడి జెలుకు వెళ్లిన కేసు కూడ ఉంది.

సికింద్రాబాద్‌రైల్వే పోలీస్ స్టేషన్ ఒక కేసు,ధూల్‌పేట్‌లో 4 కేసుల్లో సంగీతా సాహు నిందితురాలు..ఇన్‌స్టా గ్రామ్‌లో సిని హీరోయిన్ లా వీడియోలు పోస్టు చేస్తుంది. గంజాయి వినియోగం ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి గంజాయి వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుం టుంది సంగీతా సాహు అలియాస్ గీతా సాహు.ఒరిస్సా రాష్ట్రం.

కుర్ధా జి ల్లా. కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు గత నాలు గు సంవత్సరాల నుంచి హోల్‌సేల్ గంజాయి వ్యాపారం లోకి దిగింది. భువనేశ్వర్‌కు దగ్గరగా

ఉండడంతో అనేక రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో మాట్లాడుతూ వారికి గంజాయిని సరఫరా చేస్తు ఉంటుంది.




## వీఎంఆర్‌డీఏకి చెందిన దుకాణాల్లో అగ్ని మాపక పరికరాలు తప్పనిసరి
### వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

⏭ వివరాలు 8లో..



# మేయర్ పదవి దక్కించుకోవాలని కూటమి

**డిప్యూటీ మేయర్ల కుర్చీకి పోటీపడుతున్న కార్పొరేటర్లు**
**సుమారు 12 మంది కార్పొరేటర్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది**
**కూటమిలో భాగంగా బిజెపి, జనసేన డిప్యూటీ మీద కావాలని పట్టు**



**విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త**

జీవీఎంసీ మేయర్ పదవి ఏ విధంగానైనా చెయ్ చిక్కించుకోవాలనే వ్యూహంతో కూటమి ముందుకు అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా తమకు అవసరమైన సంఖ్యా బలం కోసం వేచి ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయ సమీకరణాలు అనుహింగా మారాయి. దీంతో కొంతమంది కార్పొరేటర్లు అప్పుడే పార్టీ మారారు. మరి కొంతమంది గత కొద్దిరోజుల క్రితం జనసేనలో ఒకరు టిడిపిలోకి ఆరుగురు చేరారు. దీంతో మేయర్ పదవికి కావలసినంత బలం చేరుకోవడం తర్వాత కలెక్టర్ కు అవిశ్వాసం పెడుతున్నట్లు వినతిపత్రాన్ని అందజేశారు. అయితే మరోవైపు మేయర్, డిప్యూటీ మేయర్లు పై చర్చి కూడా జరుగుతుంది. మేయర్ గా పిల శ్రీనివాసరావు పేరు ప్రస్తావించగా డిప్యూటీ మేయర్లుగా సుమారు 12 మంది పోటీపడినట్లు చూస్తుంది. ఇద్దరు డిప్యూటీ మేయర్లను ఎన్నుకోవలసి ఉంది. అయితే డిప్యూటీ మేయర్లుగా కూటమిలో ఉన్న బిజెపి, జనసేన కూడా కావాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తుంది. దిక్కుని పదవి ఎవరికి ఇవ్వాలన్న విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఉన్న కార్పొరేటర్లను కూడా మిగిలిన వారిని ఎవరికి ఎవరు మద్దతిస్తున్నారు అని దానిమీద సంసిద్ధత ఏర్పడింది. మరోవైపు వైసీపీ కార్పొరేటర్లు బెంగళూరు కు పైనమయ్యారు. టిడిపి పెట్టిన అవిశ్వాస తీర్పును విజయవంతం కాకుండా ఉండాలని వైసిపి ప్రణాళిక రచిస్తుంది. అందులో భాగంలో అనే వైసీపీ కార్పొరేటర్లను టూరు ప్లాన్ . ఇది ఎక్కడ దారితీస్తుందో అంటూ కార్పొరేటర్లు ముక్కున వేలు వేసుకొని చూస్తున్నారు

# జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

- విశాఖలో ఐదువేల గదులు అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు
- తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.... శ్రీకాకుళం లాస్ట్
- సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాత వార్త :**

రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని ఆరు జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను తీసుకున్న సీఎం.. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. తాను 30 ఏళ్లుగా పర్యాటకాభివృద్ధి కోసం మాట్లాడుతున్నానని, అప్పుడు తన మాటలను అర్థం చేసుకోని కమ్యూనిస్టులు కూడా ఇప్పుడు టూరిజంపై తనతో ఏకీభవిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నిన్న తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.



కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి




చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏప్రిల్ ఆరో తారీకు నుండి ప్రారంభమయ్యే రామరక్షా రథయాత్ర విజయవంతం చేయాలి
### ఆడారి ఆనంద్ కుమార్...



**ఎలమంచిలి, మార్చ్ 26, ప్రభాతవార్త:**

ఏప్రిల్ 6 వ తేదీ శ్రీరామ నవమి నుండి ప్రారంభ కానున్న అయోధ్య శ్రీరామరక్ష రథయాత్ర ను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ కోరారు. బుధవారం ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోనూ గ్రామాల్లోని గల ధార్మిక సభ్యుల సమావేశం పాతవీధి రామాలయంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అయోధ్య ట్రస్టు వారు, కేంద్రం సలహా మేరకు ఈ శ్రీరామరక్ష రథయాత్ర బాధ్యత తీసుకోవడం జరిగిందని, ఇది మీ అందరి సహకారంతో మీరే ముందుకి నడిపించే బాధ్యత తీసుకొని, ప్రజల్లో హిందూ ధర్మంపై చైతన్యం తీసుకొచ్చే బాధ్యత అందరూ తీసుకోవాల్సిందిగా కోరారు. త్వరలోనే ఈ రథయాత్రకు మండలాల వారి కమిటీలు కూడా నిర్వహించి కమిటీలకు ఈ రథయాత్ర బాధ్యత అప్పగించి ప్రతి గ్రామంలో శోభాయాత్రగా భక్తులు వచ్చి వారి గ్రామంలోకి రథం తీసుకెళ్లి మేళ తాళాలతో ఊరేగింపు చేసే విధంగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం చైర్పర్సన్ రమా కుమారి ఆధ్వర్యంలో నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఇన్చార్జిలు శివాజీ రాజు, వర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ వారు, భజన గురువులు, వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సహకార విశ్వవిద్యాలయం ఏర్పాటు అవసరం
### లోకసభలో ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాత వార్త :**

భారతదేశంలో సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ లోక్ సభలో త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లుకి మద్దతు తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం సహకార రంగంలో పరిశోధన, సామర్థ్య నిర్మాణం, గ్లోబల్ ఎక్సలెన్స్‌ను పెంపొందించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8 లక్షలకుపైగా సహకార సంఘాలు పనిచేస్తున్నప్పటికీ, వాటిలో చాలా సంస్థలు నిర్వహణ సమస్యలతో పోరాడుతున్నాయని ఆయన హైలైట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 17,000 సహకార సంఘాలు ఉన్నప్పటికీ, వాటికి సరైన శిక్షణా విధానాలు అందించేందుకు ప్రస్తుతం అంతగా అవకాశాలు లేవని తెలిపారు. కోస్తా ప్రాంతాల్లో సహకార వ్యవస్థలో కీలకమైన మత్స్యకార సంఘాలకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలు, మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరిచేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. "మత్స్యకార సహకార సంఘాలను మరింత శక్తివంతం చేయడం ద్వారా మా సముద్రతీర గ్రామాల్లో జీవనోపాధి మెరుగుపడటమే కాకుండా, సహకార ఉద్యమ ఆత్మను కొనసాగించగలుగుతాం," అని ఆయన అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సహకార విద్యా సంస్థలు ఏర్పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా పనిచేయకుండా ఉన్న సహకార సంఘాలను తిరిగి ప్రోత్సహించేందుకు శిక్షణా కార్యక్రమాలు అవసరమని అన్నారు. ప్రస్తుతం 18% సహకార సంఘాలు నష్టాల్లో ఉన్నాయని, వీటిని లాభదాయకంగా మార్చేందుకు ఈ విశ్వవిద్యాలయం అధ్యయనాలు జరిపి, మోడల్ ప్రాక్టీసెస్ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సహకార రంగంలో ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ పెంపొందించేందుకు ఇదొక కీలక ముందడుగు అవుతుందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. ప్రతి జిల్లాలో ఒక ఆదర్శ సహకార సంఘం ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ ప్రస్తావించారు. బలహీనంగా ఉన్న సహకార సంఘాలను

⏭ తరువాయి 8లో..

## ఎనిమిదేళ్ల చిన్నారిపై కీచక పర్వం..!
### వన్ టౌన్ పరిధిలో దారుణ ఘటన..!
### ఆందోళనలో కుటుంబ సభ్యులు



**విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త**

చిన్నారులపై అకృత్యాలు ఆగడం లేదు. మహిళలతో పాటు బాలికలపై వరుసగా లైంగిక దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వం వీటిపై కఠిన చర్యలు ఉంటాయంటూ పోలీసులను అప్రమత్తం చేసి ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ ఎటువంటి భయం లేకుండా కీచకులు మరింతగా రెచ్చిపోతున్నారు. వన్ టౌన్ లో బుధవారం ఇటువంటి ఘటన జరిగింది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు కూడా ఆందోళన చెందుతున్నారు. తాజాగా విశాఖ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం కలకలం రేపింది. చెంగలరావు పేట మసీదు సమీపంలో ఓ బాలికపై నిందితుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న బాధిత బాలిక కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు కోసం పోలీసులు గలిస్తూనట్లు తెలుస్తోంది!

**నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలి..!**

మహిళ లపై అఘాయిత్యాలు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదని వారిని కఠినంగా శిక్షించాలని పలు మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ బాధితులకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. చిన్నారులపై, మైనర్ బాలికలపై, మహిళలపై లైంగిక వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.




## 108 సూర్య నమస్కారాలు - 20 వేలమంది
# గిరిజన విద్యార్థుల భాగస్వామ్యం
### బ్రోచర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు

**పాడేరు,మార్చి 26, ప్రభాతవార్త:**

జిల్లాలో ఏప్రిల్ ఏడవ తేదీన అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 20 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 సూర్య నమస్కారాలతో యోగా ప్రక్రియ చేసి రికార్డు సాధించే దిశగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం రాష్ట్ర సెక్రటేరియట్ లో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా అందుకు సంబంధించిన బ్రోచర్ ను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల ఆరోగ్యం కోసం కలెక్టర్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటి, మానవ వనరులు, రియల్ టైం గవర్నెన్స్ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ, జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యా రాణి, ఎక్సైజ్ శాఖామాత్యులు కోళ్ళు రవీంద్ర, రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రధాన కార్యదర్శి విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన..
### కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకూడదు... సుందరపు విజయ్ కుమార్.



**ఎలమంచిలి ,మార్చ్ 26 , ప్రభాతవార్త:**

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా కంటే సామాజికంగా ఎక్కువ వినతులు ఉండడం విశేషం. ఈ అర్జీలు స్వయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అందుకుని పరిష్కార మార్గాన్ని కూడా అక్కడే అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారమయ్యే వాటిని పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు

⏭ తరువాయి 8లో..




## ఎన్ఐఓటి జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ ప్రకాష్ విద్యార్థిని

- నాలుగో 8లో..

# అనకాపల్లి జిల్లా అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

**అనకాపల్లి, మార్చి26, ప్రభాత వార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన 3వ కలెక్టర్ల సమావేశంలో రెండవ రోజున జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనకాపల్లి జిల్లా అభివృద్ధి ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ అనకాపల్లి జిల్లా ను భౌగోళిక పరంగా 3 క్లస్టర్లుగా విభజించడం జరిగిందని. అందులో మొదటిది పరిశ్రమలు వీటి పరిధిలో ఉండే 6 మండలాలను పారిశ్రామిక జోన్ గా పరిగణి%శీ%చబడిందని, రెండవది గిరిజన మరియు అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ప్రాంతం 8 మండలాలు రెండవ క్లస్టర్ గా పరిగణించబడిందని, మూడవది వ్యవసాయ ఆధారిత ప్రాంతాలుగా 10 మండలాలు మూడవ క్లస్టర్ గా పరిగణించబడిందని వివరించారు. అనకాపల్లి జిల్లా తలసరి ఆదాయం కోస్తా మండలాల్లో ఎక్కువగాను, గిరిజన ప్రాంతంలో తక్కువగా నమోదయ్యిందని తెలిపారు.

**జిల్లా అభివృద్ధి సూచిక వివరాలు**

ఈ సంవత్సరం వ్యవసాయం 24 శాతం నమోదు అయ్యిందని, వచ్చే సంత్సరం 39 శాతం లక్ష్యం గా పెట్టుకున్నామని. సేవా రంగం లో 23.51 శాతం గా నమోదు అయ్యిందని, వచ్చే సంత్సరం 24.21 శాతం లక్ష్యంగా పెట్టుకున్నామని. పరిశ్రమల రంగంలో 52 శాతంగా నమోదు అయ్యిందని, వచ్చే సంత్సరం 46 శాతంగా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. అన్ని రంగాలు సమాన అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ లక్ష్యాన్ని కుదించడం జరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు.

# గ్రామాల్లోని వాస్తవ విషయాల మేరకు అభివృద్ధి కార్యాచరణ

**ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు:**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**ద్వారా జిల్లా అభివృద్ధిని వివరించిన కలెక్టర్ దినేష్ కుమార్:**



పాడేరు,మార్చి 26, ప్రభాతవార్త:

గ్రామాలలో వాస్తవ విషయాలు పరిశీలించి ఆ మేరకు అభివృద్ధికి కార్యాదరణ రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో జరిగిన రెండవరోజు కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూరాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికల పై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాము. భవిష్యత్తు అంతా టూరిజానిదే అని పేదరికీ నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ప్రతి జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జీగా ఉంటామని, ప్రతి జిల్లాకు ఇన్ చార్జి మంత్రి కూడా ఉన్నారని, వీరందరూ కలిసి ఆయన జిల్లాలను ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పర్చాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆదేశించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలు జరుగుతున్న కార్యక్రమాల గూర్చి వివరించారు. వ్యవసాయం, పరిశ్రమల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. విస్తీర్ణాన్ని పెంచడమే మా ప్రధాన ఫోకస్ ఏరియా అని చెప్పారు. ప్రాంత విస్తరణ తోపాటు ఉత్పాదకతను మెరుగుపరచడం అవసరమని, దాదాపు 10 వేల ఎకరాలు స్థిరీకరించడానికి కొంత నీటిపారుదల సామర్థ్యం అవసరం అన్నారు. ప్రత్యేక స్థాయిలో బల్క్ ప్రాసెసింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశుపోషణలో రాష్ట్ర మొత్తం జి డీ పీ లో అతిపెద్ద భాగం అయినప్పటికీ, ఇక్కడ పాలిచ్చే ఆవులు తక్కువగా ఉన్నందున ఇది చాలా తక్కువగా ఉందన్నారు. సాంప్రదాయకంగా రైతులు, గిరిజనులకు పాలు, టీ, కాఫీలు తాగే అలవాటు లేదు. గొర్రెలు మరియు మేకలు పెంచడానికి ప్యాక్ మరియు పౌల్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 14-20 కోట్ల కొత్త తోటలను అటవీ ప్రాంతానికి విస్తరించడం వల్ల పర్యావరణ ప్రయోజనం చేకూర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అటవీ శాఖ డ్రోన్లను ఉపయోగిస్తోందని, ముఖ్యంగా అగ్నిప్రమాదం, అడవి మంటలను పర్యవేక్షించడానికి, సమర్ధవంతంగా నియంత్రించడానికి సంకల్పించామని చెప్పారు. చేపలు మరియు ఆక్వా, ఆక్వా కల్చర్, ఫిష్ కల్చర్, అభివృద్ధికి 15 వేర్వేరు రిజర్వాయర్లు ఉన్నాయని, ఇందులో రెండు అనకాపల్లిలో ఉన్నాయి. అయితే మాకు చేపలు పట్టి హక్కులు ఉన్నాయని తెలిపారు. వైజాగ్ లోని కేంద్ర సముద్ర చేపల పరిశోధనను సంప్రదించడం జరిగిందని, బృందం వచ్చి ఈ రిజర్వాయర్లను కూడా అధ్యయనం చేసి ఆర్థికంగా లాభదాయకమైనదిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. రిజర్వాయర్ ప్రాంతంలో ఉపయోగించని అన్ని పొటెన్షియల్లను ఉపయోగిస్తామన్నారు. జిల్లాను ఇంటర్- డైనమిక్ జిల్లాగామార్చాలనుకుంటున్నామని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.అనంతరం సి ఏం చంద్రబాబు,ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి,అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ 7వ తేదీన అరకు వ్యాలీలో 108 సూర్య నమస్కారాలను 20 వేల మంది విద్యార్థులతో నిర్వహించనున్న పోస్టర్ ను ఆవిష్కరించారు.

## నాలుగు ముంపు గ్రామాల్లో ఆర్అండ్ఆర్ గ్రామసభలు విజయవంతం....!

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ - ఐటిడిప ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్**



కూనవరం, మార్చి 26, ప్రభాతవార్త :

కూనవరం మండలంలో పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలైన కోండ్రాజుపేట, వాల్పర్ట్ పేట, పంద్రాజుపల్లి, కూడలిపాడు గ్రామాలలో బుధవారం నిర్వహించిన ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు విజయవంతమయ్యాయి. ఈ గ్రామ సభలలో చింతూరు ఐటిడిప ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ హాజరు కావడం జరిగింది. గ్రామ సభలలో ముందుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన అర్హుల మరియు అనర్హుల జాబితాను నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించడం జరిగింది. మొత్తం నాలుగు గ్రామాలలో 875 పిడిఫ్ లకు 813 మందిని అర్హులుగా గుర్తించడం జరిగింది. అలాగే అనర్హుల జాబితాను రిమార్కుతో నిర్వాసితులకు తెలపడం జరిగింది. అనర్హుల జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వారు అర్హులు అయితే జాబితాలో చేర్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. అలాగే జాబితాలో పేరులు లేని నిర్వాసితులు ఉంటే వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందనన్నారు. వారు కూడా అర్జీ చేసుకోవచ్చునన్నారు. అలాగే ఈ గ్రామాలలో అర్హులైన వారు మరియు కొత్త వారి నుంచి 85 దరఖాస్తులను అధికారులు వెంటనే స్వీకరించడం జరిగింది. వచ్చే వారంలో మిగిలిన గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి నిర్వాసితుడికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. నిర్వాసితులు మధ్యవర్తులు మాటలు నమ్మవద్దని, మోసపోవద్దని అన్నారు. గ్రామ సభలలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నసరయ్య, అంబేద్కర్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్, రెవెన్యూ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, స్థానిక ఎస్సై లత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూనవరంలో స్ట్రక్చర్ వేల్యూ గ్రామసభ



కూనవరం, మార్చి 26, ప్రభాతవార్త:

కూనవరంలో నేడు ( ఈనెల 27న ) స్ట్రక్చర్ వేల్యూ (ఇంటి విలువ) గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఇందుకు సంబంధించి నిర్వాసిత గ్రామస్తులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నసరయ్య సమావేశం నిర్వహించారు. ఈ గ్రామ సభకు అవార్డు వేల్యూషన్ నోటీసు తీసుకున్న కూనవరం, మరియు టేకుల బోరు గ్రామాలకు చెందిన వారు హాజరు కావాలని తెలిపారు. అవార్డు నోటీసులో వివరించిన జిరాక్స్ కాఫీలు తీసుకురావాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు, గ్రామ కార్యదర్శి సురేష్, ఆర్ ఐ జల్లి సత్యనారాయణ, వీఆర్వో వెంకన్న పాల్గొన్నారు.

## వి ఎం ఆర్ డి ఎ కి చెందిన దుకాణాల్లో అగ్ని మాపక పరికరాలు తప్పనిసరి

**వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాత వార్త :

వి ఎం ఆర్ డి ఎ కి చెందిన దుకాణాల్లో , వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా అగ్ని మాపక పరికరాలు అమర్చాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. బుధవారం ఉదయం సెంట్రల్ పార్క్ ఎదురుగా వి ఎం ఆర్ డి ఎ కి చెందిన షాప్ 14లో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి శ్రీ మురళీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు తో కలిసి సందర్శించారు. ప్రమాద తీవ్రత ను అడిగి తెలుసుకున్నారు. ఇకపై వి ఎం ఆర్ డి ఎ కి చెందిన అన్ని షాప్ ల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాల్లో ఉన్న షాపుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్నింటిలో కూడా అగ్ని మాపక పరికరాలు ఎట్టిపరిస్థితుల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన తో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఐఓటి జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ ప్రకాష్ విద్యార్థిని

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐఓటి చెన్నాయ్ ఇంటర్నేషనల్ సింపోసిజం అడ్వాన్స్మెంట్స్ ఇన్ మెరైన్ రెన్యుబుల్ ఎనర్జీవేడుక సందర్భంగా చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఈపోటీలలో పాల్గొన్న విశాఖపట్నం శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న సిహెచ్ బావజ్ఞా ప్రథమ స్థానాన్ని , 9వ తరగతి చదువుతున్న ఐ వి ఆర్ లాస్య ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరు స్థిరమైన విద్యుత్ ఉత్పత్తి కోసం సముద్ర వనరులు అనగా గాలి, అలలు ప్రవాహం, ఉష్ణోగ్రత ఇనిస్టిన్ సిద్ధాంతం ఈ ఎంసి ను ఎలా ఉపయోగించాలో అనే అంశం మీద బొమ్మ గీయడం జరిగింది. జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాన్ని గెలుచుకోవడం నిజంగా గర్వించదగిన విషయం విజేతలైన పోటీలలో జాతీయ స్థాయిలో విజేతలైన విద్యార్థులకు చెన్నైలో ముఖ్య అతిథి ఎన్ఐఓటి జి అండ్ డైరెక్టర్ , శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్ వి రమణ మూర్తి జ్ఞాపిక , సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్ఐటి జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులను శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ దిట్టారి వాసు ప్రకాష్ అభినందించారు.

## జాతీయ సహకార విశ్వవిద్యాలయం ఏర్పాటు అవసరం

(7వ పేజీ నుంచి తరువాయి)

పునరుద్ధరించేందుకు మోడల్ కోఆపరేటివ్ వ్యవస్థలు రూపొందించాలని అన్నారు. సరైన శిక్షణ, అధ్యయనాల ద్వారా సహకార రంగాన్ని సమర్థంగా నడిపించగల నాయకులను తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అమూల్, ఇఫ్కో, నందిని వంటి విజయవంతమైన సహకార సంస్థలను మాదిరిగా తీసుకుని, దేశవ్యాప్తంగా మరిన్ని సహకార విజయగాథలు సృష్టించేందుకు ఈ విశ్వవిద్యాలయం కీలక భూమిక పోషిస్తుందని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు.

## జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన..

(7వ పేజీ నుంచి తరువాయి)

నియోజకవర్గంలోని ప్రతి బుధవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకూడదని సమస్య అనేది ఉంటే వెంటనే పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచు కోవాలని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. జనవాణి కార్యక్రమంలో 300 పైగా అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, అన్నం బాబ్జి కూటమి నాయకులు , వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

**బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డిమాండ్**

పాడేరు,మార్చి 26,ప్రభాతవార్త:

పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర దర్యాప్తు జరిపించాలి బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు,బుధవారం పాడేరు లో పత్రికలు కు విడుదల చేసిన ప్రకటన లో కోరారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి అనుమానాస్పదంగా ఉండడం వల్ల ఆయన మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన మృతికి కారుకులైన వారిని చట్టప్రకారం ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ డిమాండ్ ఈ సందర్భంగా ప్రవీణ్ కుటుంబానికి ఆయన సానుభూతి తెలిపారు

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం....

**సీడీపీవో.ఎం. వరహాలమ్మ.....**

ముంచంగిపుట్టు మార్చి 26,(ప్రభాతవార్త)::

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు-2, మినీ అంగన్వాడీ కార్యకర్తలు-3, ఆయాలు - 3 మరియు పీఎం జనమన్ స్కీంలో కొత్తగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాల్లో ఆయాలు 3 పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఎం. వరహలమ్మ బుధవారం తెలిపారు. పోస్టుల వివరాలు అంగన్వాడి కార్యకర్త - జోడిగుమ్మా మరియు మద్దులబంధ మినీ అంగన్వాడి కార్యకర్త తలబిరాడ, రాంపుట్టూ మరియు కుర్రాయిపుట్టు అంగన్వాడి సహాయకురాలు - పట్నపడలపుట్టు, దేగలపుట్టు మరియు గాజులబంద పీఎం జన్మన్ పథకం కింద కొత్తగా మంజూరు అయిన ఎదుకొండాలబంధ, అంగన్వాడి సహాయకూరలుగాఎదుకొండాలబంధ బంగరుపల్లె, వల్లయిబిరు/ మల్లెపొదరు అంగన్వాడి కేంద్రాల నుండి అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 26 నుంచి వచ్చే నెల 10లోగా ముంచంగిపుట్టు ఐసీడీఎస్ కార్యాలలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రతి తెల్లరేషన్ కార్డుదారులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**ప్రభుత్వం పథకాలు కావాలంటే ఈ కె వై సి తప్పనిసరి .......**

**టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగస్వామి :**



ముంచంగి పుట్టు మార్చి 26,(ప్రభాతవార్త)::

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామపంచాయతీ వ్యాప్తంగా జోరుగా ఈ కేవైసీ కార్యక్రమం జరుగుతుంది ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి మాట్లాడుతూ ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలు అన్ని అందుతాయని ఈ కేవైసీ ఏ ప్రాంతంలో ఉన్న రేషన్ కార్డు నెంబర్ ద్వారా చేసుకోవచ్చని ప్రభుత్వ పథకాలు పొందే ప్రతి ఒక్కరికి ఈ కేవైసీ తప్పనిసరి అని ప్రతి గ్రామానికి వెళ్లి జిసిసి డీలర్లు దగ్గరుండి ప్రతి ఒక్కరికి ఈ కేవైసీ చేయించాలని ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాండురంగ స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమ్మర్ల గిరీష్ టిడిపి నాయకులు గోపాలం నాగేష్ సహదేవ్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి భూమిని విరాళంగా ఇచ్చాం.. మాకు న్యాయం చేయండి

**పీఓకు గుడివాడ గ్రామం తమర్భ. కొండబాబు తమర్ప విశ్వనాథ్ విజ్ఞాప్తి:**



పాడేరు,మార్చ్26,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం గుడివాడ గ్రామం తమర్భ రామన్న దొర అప్పట్లో ప్రభుత్వానికి 5 ఎకరాల 78 సెంట్లు ఐ టి డి ఎ ప్రభుత్వానికి విరాళంగా భూమి ఇవ్వడం జరిగిందనీ అయన కుమారుడు తమర్భ. దొరకొండ బాబు మా నాన్న ప్రభుత్వానికి భూమి దానం చేయగా మిగతా భూమిని 2 ఎకరాల 30 సెంట్లు మిగిలి ఉందనీ గుడివాడ గ్రామానికి చెందిన తమర్భ. కొండబాబు తమర్ప విశ్వనాథ్ ( కుమారుడు) పేర్కొన్నారు. పాడేరు పి ఎం అర్ సి రేకులు కాలనీ పరిధిలో మేము ఈమధ్య ఎం అర్ ఓ ఆఫీస్ కి వెళ్లి నా యొక్క భూమి సర్వే చేయమని అర్జీ పెట్టుకోవడం జరిగిందన్నారు.దీంతో సర్వేర్ వచ్చి పీ ఎం అర్ సి రేకులు కాలనీలో పరిధిలో ఉన్నటువంటి నా భూమిని సర్వే చేశారు , ఎమ్మార్వో ఆఫీస్ వారు సర్వే చేయగా ప్రస్తుతానికి నా భూమి 1 ఎకరం 4 సెంట్లు . ఉందని నిర్థారించి తెలియజేయడం జరిగిందన్నారు. సోమవారం నాడు ఉదయం స్థానిక ఐ టి డి ఎ ప్రాజెక్ట్ ఆఫీస్ అధికారి ని కలిసి మా యొక్క గోడును వివరించుకోవడం జరిగిందన్నారు.దీనికి ప్రాజెక్ట్ అధికారి వెంటనే స్పందించి శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ తో చర్చించి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్టు అయన తెలిపారు. మా పూర్వీకులు, మా పెద్దలు మా యొక్క భూమిని ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు కానీ ప్రభుత్వం ఈరోజు వరకు మాకు ఎటువంటి ఉపాధి, కల్పించలేదు మాకు ఎటువంటి ఉపాధి లేక మా యొక్క జీవనం కొనసాగించలేకపోతున్నామనీ పీఓ దృష్టికి తమ సమస్యలు వివరించామన్నారు. ఈరోజు కి కూడా పాడేరు మండలం గుడివాడ గ్రామంలో స్థానికుడిని మాకు ఉండటానికి సొంత ఇల్లు కూడా లేని పరిస్థితి మాది . దయచేసి ప్రభుత్వం మా యొక్క విన్నపాన్ని స్వీకరించి తగు న్యాయం చేస్తారని జిల్లా కలెక్టర్ కి లిమరియు ప్రాజెక్ట్ అధికారికి కోరుతున్నామని తమర్భ కొండబాబు తమర్ప. విశ్వనాథ్ పేర్కొన్నారు.

# అందరికీ భూ పట్ట ....

**85 మంది లబ్ధి దారులకు త్వరలోనే పట్టా అందజేస్తాము ......**

**కుమ్మరిపుట్ లో జరిగిన రిసర్వే డిటిఆర్ గ్రామ సభలో ధారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ.....**





ముంచంగిపుట్టు మార్చి 26(ప్రభాతవార్త)::

అల్లూరి సీతారామరామరాజు జిల్లా ముంచింగి పుట్ మండలం ధారేల గ్రామా పంచాయితీ కుమ్మరి పుట్ గ్రామంలో జరిగిన రిసర్వె డిటీఆర్ గ్రామ సభ లో సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతు కుమ్మారిపుట్ గ్రామం లో ఈరోజు రిసర్వె గ్రామ సభ నిర్వహించడం జరిగిందనీ ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం గతంలో జరిగిన రి సర్వే కి సంబదించి ఆధార్ కార్డు నంబర్, ఇంటి పేరు, ఫోన్ నంబర్ ఇవాన్ని చేర్పులు మార్పులు చేసుకోవచ్చని అందులో భాగంగా ఈరోజు జరిగిన గ్రామ సభ లో ఫోన్ నంబర్ కరెక్షన్ 18 మంది కి, పేరు మార్పు ఒకరికి మరియు ఇంటిపేర్పు మార్పు ఒకరికి గుర్తించడం జరిగిందని త్వరలోనే వీరికి కరక్షన్ చేసి కొత్త పట్టాలు అందిస్తామని ,ఈ కొత్త ప్రభుత్వం లో పంచాయితి ప్రజలందరికి పట్టాలు అందజేస్తమని అయన ఈ సందర్భంగా తెలియా జేశారు ఈ కార్య క్రమంలో లో రిసార్వే డిటి చిట్టాపులి భూపతి పడాల్, మండల సర్వేయర్ , విఆర్వో శ్రీనువస్ పడాల్, సర్వేయర్ కరుణ కుమారి , గ్రామ ప్రజలు లబ్ది ధార్లు పాల్గొన్నారు.


## సిపిఎం ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీప ముట్టడి -భారీ ర్యాలీ..



చింతూరు మార్చి 26 ప్రభాతవార్త.

ప్రజా చైతన్య యాత్రల్లో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం 500 మంది గిరిజనులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెండింగ్ సమస్య లు పరిష్కరించాలని ఐటిడిప కార్యాలయాన్ని ముట్టడించారు.. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని, వలస ఆదివాసీల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పోలవరం ఆర్ అండ్ ఆర్ సమస్యతో పాటుగా పరిహారం పట్ల ప్రభుత్వం త్వరిత గతిన ఏర్పాట్లు చేయాలని, రేషన్ కార్డుల సమస్య పరిష్కరించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని డిమాండ్ చేశారు. మౌలిక సమస్యలపై పిఓ తో నాయకులు చర్చ జరిపారు. అనంతరం ప్రజల ముందుకు వచ్చిన ఐటీడీప పీవో అపూర్వ భారత్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పట్ల ఆయా శాఖల వారీగా అధికారులను పంపించి త్వరితగతిన సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. తునికాకు సంబంధించి అటవీశాఖ అధికారులతో మాట్లాడి టెండర్లు పై చర్చ జరుపుతామన్నారు వలస ఆదివాసుల విద్యుత్ సమస్య పట్ల విద్యుత్ అధికారులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. త్రాగునీటి సమస్య రెండు వారాల్లో పరిష్కారం చేస్తామని ఏప్రిల్ 15 నాటికి పోలవరం పిడిఎఫ్ ప్రకారం ఒక్కో గ్రామాన్ని తీసుకొని సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమీ అమలు కావడం లేదని, గ్రామాల్లో త్రాగునీరు రోడ్లు డ్రైన్లు సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందన్నారు. మహిళలకు నెలకు 1500 రూపాయలు, 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పింఛన్లు, జల జీవన్ పథకంతో త్రాగునీటి సౌకర్యం వంటివి ఏమి అమలు చేయడం లేదని తెలిపారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఐటీడీప కేవలం దరఖాస్తులు తీసుకోవడంతోనే సరిపెట్టుకుంటున్నారని సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం పరిహారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అధికారుల అవగాహన లోపం కొట్టొచ్చినట్లు కనపడుతుందన్నారు. మరో రెండు నెలల్లో ముంపు మండలాలు వరదల్లో చిక్కుకుంటాయని నిర్వాసితులు ఆందోళన పడుతున్న గాని అవగాహన లేని అధికారులను గ్రామ సభలకు పంపి సమయం వృధా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలక ప్రభుత్వాలు ప్రజల సమస్యల పట్ల దృష్టి సారించాలని లేకుంటే బాధిత ప్రజానీకంతో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన దరఖాస్తులను ఏపీఓకు ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సేసం సురేష్ పులి సంతోష్ , సోయం చినబాబు, బాబు బొర్రయ్య, పాయం సీతారామయ్య ,ఎర్రంశెట్టి శ్రీనివాస్, మల్లం సుబ్బమ్మ, కారం సుందరయ్య ,పోడియం లక్ష్మణ్ ,ఎంపీటీసీ పూనమ్ ప్రదీప్, సర్పంచ్ మారయ్య బొగ్గా ఎంకమ్మ, మొట్టమ రాజయ్య పార్వతి, చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అరకు ఆర్ఐటిఐ జాబ్ మేళాలో 19 మంది ఎంపిక



అరకు రూరల్, మార్చి 26 ప్రభాత వార్త :-

అరకు వ్యాలీ గవర్నమెంట్ ఆర్ ఐ టి ఐ ప్రాంగణం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) నిర్వహించిన మెగా జాబ్ మేళలో మూడు కంపెనీలు పాల్గొనగా మొత్తం 51 మంది యువతి యువకులు హాజరు కాగా అందులో 19 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి. రోహిణి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ డి వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఆఫీసర్ కె బొంజు బాబు, ఏపీ ఎస్ ఎస్ డి సి జిల్లా సెగ్మెంట్ ఆఫీసర్ గంగాజీ, కోఆర్డినేటర్ కె మధు మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడ నమ్మకాలపై చైతన్యం నింపిన మ్యాజిక్ షో

**గిరిజనులు మూఢనమ్మకాలను వీడనాడాలి**

**జన విజ్ఞాన వేదిక, ఆదివాసీ గిరిజన సంఘం**



అరకులోయ, మార్చి 26, ప్రభాత వార్త :-

సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో ప్రజలు మూఢనమ్మకాలను వీడనాడాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు రెడ్డి, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి పొద్దు బాలదేవ్, అనంతగిరి ఎస్ ఐ డి శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం లోతేరు పంచాయతీ డుంబ్రిగూడ గ్రామానికి చెందిన అదారి డోంబు ఇటీవల మూఢనమ్మకాలు కారణంగా సజీవదహనం అయిన నేపథ్యంలో, పోలీసుల సహకారంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం లోతేరు లో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీరాములు గిరిజన ప్రాంతంలో జరుగుతున్న మూఢనమ్మకాలపై మోసాలపై వివిధ రకాల మ్యాజిక్ షో ద్వారా గిరిజనులు,విద్యార్థులకు ఈ సందర్భంగా చైతన్యం పరిచారు. సైన్స్ ను నమ్మాలని మూఢనమ్మకాలను వీడాలని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. గిరిజనులు ఎవరికైనా అనారోగ్యం బాగో లేనప్పుడు ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలని అప్పుడే జబ్బు నయమవుతుందన్నారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చిన గ్రామ పెద్దలకు గాని సర్పంచ్ గాని పోలీస్ స్టేషన్లను వచ్చి సరిదిద్దుకోవాలని ఇటువంటి సంఘటనలకు పాల్పడ్డ వద్దని సూచించారు. మహిళ పోలీసులు సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామాల్లో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన పరచాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుబాయ్ కళావతి, జన విజ్ఞాన వేదిక సభ్యుడు డిగ్రీ కళాశాల ఉపాధ్యాయుడు డాక్టర్ శోభన్ బోడ్నాయిక్, పాస్టర్ ఇసాక్, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో రామన్న, విఆర్ఓ నాగేశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ తాతా బాబు, మహిళ పోలీసులు,పోలీస్ సిబ్బంది, గిరిజనులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు లీటర్ల నాటు సారాతో పట్టుబడిన మహిళ



చింతపల్లి మార్చి 26, ప్రభాత వార్త :-

మండలంలో నిర్వహించిన దాడుల్లో నాలుగు లీటర్ల నాటు సారా తో మహిళ పట్టుబడిందని ఎక్సైజ్ సీఐ. జె. కూర్మా రావు తెలిపారు. బుధవారం మండలంలోని రింతాడ గ్రామంలో తన సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రింతడా గ్రామానికి చెందిన మహిళ వద్ద నాలుగు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేశామన్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా ఆమెకు 14 రోజుల రిమాండ్ ను విధించార ని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై కరుణాలత, కానిస్టేబుళ్లు ఆర్. డి. రాయుడు, జి .చంద్రరావు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

**ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు**




పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం పాడేరులోని కాఫీ హౌస్లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత అత్యంత కీలకమైనదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు వైద్యం, బీమా సదుపాయాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం చూపడం తగదన్నారు. అలాగే , జర్నలిస్టులకు చిరకాల కలగా ఉన్న సొంతింటిని ఈ ప్రభుత్వమైనా సాకారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ అవిరాళ కృషి వల్లే గత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జీవో ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పునరుద్ఘాటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు/ఇళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఫెడరేషన్ పనిచేస్తోందన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే కూటమి పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే పలుమార్లు పలువురు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞాపనల రూపంలో అందజే శామన్నారు. త్వరలోనే ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలుస్తామని చెప్పారు. జర్నలిస్టులకు అండగా నిలిచే సంఘం ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని చెప్పారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అల్లూరి జిల్లా అధ్యక్షునిగా పి.డి.చక్రవర్తి ఇతర కార్యవర్గం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఆంజనేయులు ఏ.పి.డబ్ల్యూ.జే.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.కొండబాబు ,రాష్ట్ర నాయకులు, బి. ఈశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.వెంకటేష్ అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు, ఏ.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ వేతనదారులు సంఖ్యను పెంచాలి.. ఏపిఓ రెడ్డిబాబు



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాత వార్త

ఉపాధిహామీ వేతనదారులు సంఖ్య ను పెంచాలని సిబ్బందికి ఏ. పి. ఓ రెడ్డిబాబు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా రెడ్డిబాబు మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో 25 పారం ఫండ్స్ పూర్తి కావాలన్నారు. సోంపిట్స్ పూర్తి చేసి యం. బుక్ చేయాలన్నారు. 100 పని దినాలు లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎ. పి. ఓ రెడ్డిబాబు, ఇ. సి. రాజబాబు, టి. ఎ లు రామశ్రీను, దుర్గా శ్రీను, బి. ఎఫ్.టి.లు, రామలక్ష్మి, వీరలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# కార్యకర్తే అధినేత... పార్టీకి తలరాత..!

**వివిధ విభాగాల్లో సన్మానం అందుకున్న మండల టిడిపినేతలు**



కొయ్యూరు మార్చి 26 ప్రభాతవార్త

కార్యకర్తలే పార్టీకి అధినేతలని, వారే పార్టీ తలరాతలని మాజీ ఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, అలాగే పలువురు నియోజకవర్గ నేతలు అభివర్ణించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన 'కార్యకర్తలే అధినేత' అనే కార్యక్రమంలో భాగంగా మండలపార్టీ లో క్రియశీలకంగా పని చేసిన వివిధ కేటగిరిల వారీగా కార్యకర్తలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా మండలానికి చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు (వీర సత్యన్నాయణ ), ఎస్టీ సెల్ మరియు సోషల్ మీడియా విభాగంలో జంపా వెంకట రమణ (జోగేంద్ర ), బూత్ ఇంచార్జి పాంగి భీమరాజు. మహిళా కార్యదర్శి గర్రంగి రాజేశ్వరి . సభ్యత్వాల విభాగంలో తోకల దేవి, ఐటీడిపి విభాగంలో కురుజు శ్రీనుబాబులను సన్మానించారు. చింతపల్లి రిపోర్టర్ గారూ...ఏంటీ వార్త. శ్రీమతి, గారు అంటూ. ఇంత గుడ్డిగా ఎలా పంపుతున్నారు

## పార్లమెంట్‌లోనే ప్రోటోకాల్ పాటించకపోతే ఎలా?

**ఎన్డీఏ ప్రభుత్వ తీరుపై చింతపల్లి ఎంపీపీ అనూష దేవి ఆక్షేపన!**



చింతపల్లి మార్చి 26 ప్రభాతవార్త.

నియమ నిబంధనలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రజాస్వామ్య విలువలు ....ఇలా ప్రతి విషయంలోని దేశానికి దిశా నిర్దేశం చేసే పార్లమెంట్ లోనే ప్రోటోకాల్ ను పాటించకపోతే ప్రజాస్వామ్యం అపహాస్యమైనట్టు కాదా? అని చింతపల్లి ఎంపీపీ లికోరాబు అనూష దేవి ఆక్షేపించారు. పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి అరకు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యులు గుమ్మా తనుజారాణినీ ఆహ్వానించకపోవడంపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చింతపల్లిలో ఆమె క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విలువలు పాటించాల్సిన పార్లమెంట్ లోనే వాటికి తిలోదకాలు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. పార్లమెంట్ లో జరిగిన కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులకు అందులోనూ ఏ కార్యక్రమం అయితే జరుగుతుందో ఆ కార్యక్రమానికి సంబంధించిన నియోజకవర్గ సభ్యులకు ఆహ్వానం ఇవ్వకపోవడంతో యావద్దేశం మొత్తం ఎన్ డి ఏ ప్రభుత్వ తీరును తప్పుపడుతుందన్నారు. ఈ తరహా విధానాలే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఏ మాదిరిగా గౌరవం ఇస్తుందో ఇదే స్పష్టమైన సంకేతం అన్నారు. అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనుజారాణి తెలియజేయకుండా పార్లమెంట్ ఆవరణంలో ఈ కార్యక్రమం చేయడమే పెద్ద పొరపాటు అన్నారు. దేశ స్థాయిలో ఉన్న చోటే ఇలా అన్యాయం జరిగితే రాష్ట్ర, జిల్లా, గ్రామీణ స్థాయిలో ఆ ప్రజాప్రతినిధులకు ఏ మాదిరిగా గౌరవం ఉంటుందో ఒకసారి అంతా ఆలోచించాలన్నారు. ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు.

**గిరిజన జాతి అంటే చులకన భావమా? ఎందుకు వివక్ష?**

పార్లమెంట్ ఆవరణంలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి అరకు ఎంపీ తనూజ రాణినీ ఆహ్వానించకపోవడం కేవలం ఆమెకు జరిగిన అన్యాయమో లేదా వైసిపి నేతలపట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుగానో భావించకూడదని ఇది యావత్ గిరిజన జాతి పట్ల చులకన చూపునకు ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిదర్శనంఅని అనూష దేవి పేర్కొన్నారు. ఓట్ల రాజకీయం కోసమే గిరిజనులకు మేలు చేస్తున్నామని చెప్తున్నారే తప్ప అధికారం వచ్చిన తర్వాత వారి పట్ల ఎంత నిర్భీతిగా వ్యవహరిస్తున్నారో ఇటువంటి ఘటనలు సాక్ష్యం అన్నారు.

ఇకనైనా ఇటువంటి తప్పిదాలు జరగకుండా ఎన్ డి ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలను ప్రతిపక్షాల నుంచి చవిచూడాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

## మాడుగుల మోదకొండమ్మను దర్శించుకున్న జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



వి.మాడుగుల, మార్చి 26, ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు. అల్లూరి సీతారామ జిల్లా ఫెడరేషన్ సర్వసభ్య సమావేశానికి వెళుతున్న ఆయనను ఏపిడబ్ల్యూజేఎఫ్ మాడుగుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజే శారు. ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు చేతుల మీదు గా అమ్మవారి చిత్రపటాలు అందజేసి, అమ్మవారి కండు వాలతో సన్మానం చేయించడం జరిగింది. అలాగే మాడుగుల ప్రెస్ క్లబ్ తరపున అనకాపల్లి జిల్లా సర్వ సభ్య సమావేశంలో ఏర్పడిన నూతన జిల్లా కార్యవర్గంలో మాడుగులకు చెందిన కొండ్రు జాన్ బనియన్ కు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కొండబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంక టేష్, ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్, ఏపిబిజెపి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మాకిరెడ్డి వెంకటరమణ, ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ త్రిమూర్తులు, నాగుతో పాటు మాడుగుల నియోజవర్గ ఫెడరేషన్ ప్రతినిధులు ఎం.రాజాబాబు, ఎం.శ్రీనివాస్ మూర్తి, ఎం.సతీష్, దాసరి అచ్యుతరావు, ఎస్.కె. మస్తాన్, శివమణికంఠ, ఆర్లిరాజు పాల్గొన్నారు.

## మాడుగులలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక



వి.మాడుగుల, మార్చి26, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మాడుగుల ఎంపీడీవో కార్యాలయంలో బుధవా రం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక పథక సంచాలకులు పూర్ణిమ, విజిలెన్స్ అధికారి నిర్మలాదేవి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వ హించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2023-24 ఆర్థిక సంవత్స రంలో మాడుగుల మండలం నందు వేతనాలు రూపంలో రూ.11.56 కోట్లు, మెటీరియల్ రూపంలో రూ.5.73 కోట్లు,మొత్తం రూ.17.29 కోట్లు ఖర్చు చేసిన పనులు విషయమై ప్రజా వేదిక జరిగింది. ఈ నేల 4వ తేది నుండి 20 వ తేది వరకు గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని మాడుగుల ఎంపీడీవో కే అప్పారావు ప్రకటన ద్వారా తెలిపారు. 29 పంచాయితీల్లో జరిగిన సామాజిక తనిఖీపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు. అలాగే ప్రజా వేదికలోమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బూరె బాబురావు, ఏపీడి శ్రీనివాస్, ఎస్ఆర్ పి.రాజేంద్ర, దేముడు, జగ్గారావు, పంచాయితీ సెక్రటరి, ఈఏ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగిన సర్వసభ్య సమావేశం



సబ్బవరం, మార్చి 26, ప్రభాతవార్త

మండలోగల ఎంపీడీవో ఆవరణంలో గల సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంకి 19 మంది ఎంపీటీసీలు కాగా వారిలో 11 మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. సర్పంచులు సూపర్ సర్పంచులు, సూపర్ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులతో ఆవరణమంతా కిటకిటలాడింది. ఈ సమా వేశం ఎంపీపీ భోగం సూరి కుమారి అధ్యక్షతన కొనసాగింది, ఈ కార్యక్రమంలో అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు మరియు పెండింగ్లో ఉన్న సమస్యలపై కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోగం సూరి కుమారి రామానాయుడు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆమె కోరారు. తహశీల్దార్ పి చిన్నకృష్ణ ఎంపీడీవో పి పద్మజ, ఏవో శివ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

కసింకోట, మార్చి 27, ప్రభాతవార్త

కశింకోట మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ ఆర్డిఎస్ఎస్ పనులు కారణంగా గురువారం ఉదయం 9గంటల నుండి 1 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, ఎన్జి పాలెం, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం చింతల పాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినపాలెం, పరవాడపాలెం జమాదుల పాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటావానిపాలెం, ఏవిఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, గొల్లగుంట, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకివానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈఎస్ రామకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## కేజీబీవీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

కసింకోట, మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని తేగాడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, నందు 6,11వ తరగతుల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ కశింకోట ప్రిన్సిపల్ దొండా చంద్రకళ తెలిపారు. మార్చి 22వ తేదీ నుంచి దరఖాస్తులు ప్రారంభించామని ఏప్రిల్ 11వ తేదీ వరకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోసం మినహాయిస్తే 8,9,12వ తరగతిలో కూడ దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాప్ అవుట్లు (బడి మధ్యలో మానేసిన వారు )ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామని చెప్పారు.

## విషాదంలో దేవవరం..


### విశ్రాంతి వీఆర్ఓ కోన నరసింహమూర్తి మృతి..! పలువురు సంతాపం..



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన విశ్రాంతి వీఆర్ఓ మనసులు కోన నరసింహమూర్తి (76), మంగళవారం రాత్రి మృతి చెందారు. మండలంలోని దేవవరం గ్రామం నుంచి మొదలైన ఆయన వృత్తి చిన్న దొడ్డి గల్లు గ్రామంతో పదవీ విరమణ చేశారు. నరసింహమూర్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్నారు. మంగళవారం రాత్రి ఆరోగ్యం క్షీణించడంతో ఇంటివద్ద మృతి చెందారు. నరసింహమూర్తి మృతి చెందిన విషయం గ్రామంలో తెలియడంతో గ్రామం అంతా విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామంలో ఎటు వంటి కార్యక్రమాలు జరగాలన్న గ్రామ పెద్దగా నరసింహమూర్తి వ్యవహరించేవారు. అటువంటి నరసింహమూర్తి మృతి తీవ్ర విషాదాన్ని నింపింది.! ఆయన మృతి పట్ల మండలానికి చెందిన పలువురు సంతాపం వ్యక్తం చేశారు. నరసింహమూర్తి మృతదేహాన్ని మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు, అంగరాజు రాము రాజు, ఇందుకూరి సుధారాజు, రవిరాజు, పైల నూక నాయుడు, ఉప సర్పంచ్ చంటి రాజు, కొరిబిల్లి సూర్య గణేష్, పలువురు వీఆర్వోలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అచంట రామకృష్ణ తోపాటు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, చిన్న దొడ్డి గల్లు రమేష్ రాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు తదితరులు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## రికార్డులను పరిశీలించిన డి.ఎస్.పి



రోలుగుంట, మార్చి 26, ప్రభాతవార్త

రోలుగుంట పోలీస్టేషన్ను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన అనకాపల్లి డి.ఎస్.పి ఎం.శ్రావణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్నందు రికార్డులను పరిశీలించారు. కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బందితో మాట్లాడి వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, గంజాయి రవాణా చేసే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరిధిలో ఉన్న గంజాయి నిందితులను ప్రత్యేకమైన బృందాలు ఏర్పాటు చేసి పట్టుకోవాలని తెలిపారు. గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి స్వాధీన పరచుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతతో వ్యవహరించి చాలని ఎస్పై రామకృష్ణా రావుకి వెల్లడించారు. కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్, జి.కోటేశ్వరరావు ఆమెతో పాటు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి.!



నక్కపల్లి,మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురైన ఒక మహిళ విశాఖపట్నంలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఉద్దండ పురం గ్రామానికి చెందిన మేకల లత్తం (51) రోడ్డు దాటుతుండగా 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. గాయపడిన ఆమెను విశాఖపట్నం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు తూ మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి: పాస్టర్లు డిమాండ్



నక్కపల్లి,మార్చి 26, ప్రభాతవార్త

పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని నక్కపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ డిమాండ్ చేశారు. ఆయన మృతి పట్ల సంతాపంగా నక్కపల్లి పాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పాస్టర్స్ ఫెలోషిప్ సారథ్యంలో బుధవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మండల పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు జాన్ డేవిడ్ మాట్లాడుతూ మతసామరస్యానికి కట్టుబడిన ఆంధ్ర రాష్ట్రంలో అన్ని మతాలవారు సోదర భావంతో కలిసిమెలిసి నడుచుకునే మన రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమైన విషయమని అన్నారు. కొంతమంది మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు రాజకీయంగా ఆర్థికంగా మనుగడు సాధించేందుకు ప్రయత్నించడం చాలా దారుణమైన విషయమని అన్నారు. పాస్టర్ పగ డాల ప్రవీణ్ కుమార్ ప్రయాణంలో ఉంటుండగా రాజమండ్రి కొవ్వూరు మధ్యన రోడ్డు ప్రమాదమా లేక హత్య జరిగిందో..! తెలియడం లేదని, ఇది చాలా బాధాకరమైన సంఘటనని, సమాజ శ్రేయస్సు కోసం



పేదవారి కోసం రాష్ట్రం, దేశం బాగు కోసం నిరంతరం ప్రార్థన చేసే ప్రవీణ్ కుమార్ మృతి అనుమానాలకు తావిస్తుందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇది హత్య లేదా ప్రమాదకరమైన సంఘటన అనేది సమగ్రమైన విచారణ చేపట్టి క్రైస్తవ సమాజానికి మేలు చేయాలని కోరారు. పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పట్ల స్పందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనిత, రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేటట్లు సహక రించాలని, క్రైస్తవ సమాజానికి ధైర్యాన్ని కల్పించాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. రాజ మండ్రిలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు నాయకులు మాసారాజు, స్టీఫెన్ పాల్, ఐజాక్, వినయ్ కుమార్లతో పాటు నలుగురు ఉన్నారు.

## హైకోర్టు కీలక తీర్పును వెంటనే అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న



సబ్బవరం, మార్చి 26, ప్రభాతవార్త

సబ్బవరం మండలం వంగలి పంచాయతీ పరిధిలో గల పెట్రోయూని వర్సటి భూసేకరణ లో గౌవర హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. వంగలి పెట్రోయూని వర్సటి భూసేకరణలో వ్యవసాయ కూలీలకు కూడా పునరావాస చట్టం ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పిందని తెలిపారు. విశాఖ పట్నం జిల్లో పెట్రోలియం యూని వర్శిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘు నందన రావు, జస్టిస్ కుంచంమహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈ మేరకు శుక్రవారం కీలక తీర్పు నిచ్చిందిని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయి లో పునరావాస ప్రయోజ నాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసి దన్నారు కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదని పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనం వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలి' అని స్పష్టం చేసిందని అన్నారు భూసేకరణ చట్టం-2013 లో నిర్దే శించిన నిబంధనల మేరకు పునావాసం, నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం, చేసిందని అన్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు వారాల్లోగా ప్రభుత్వం జారీ చేయాలని ఆదే శించిందని తెలిపారు డి ఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లకు పరిహారం ఇవ్వక పోయినా, 2013 భూసేకరణ చట్ట నిబంధనల ప్రకారం ఇతర పున రావాస ప్రయోజనాలను కల్పించాలని పేర్కొందని తెలిపారు పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా చెల్లించాలందని తెలిపారు వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాలంని అన్నారు.

## పారిశుద్ధ్య నిర్మూలనే మన లక్ష్యం: ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఎండిఓ దెందు కూరు సీతారామరాజు తెలిపారు. రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డిపిఓ శిరీష రాణి పర్య వేక్షణలో జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి సారథ్యంలో క్లాస్ మిత్ర, గ్రామ కార్యదర్శిలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నక్కపల్లి చెత్త సంపద కేంద్రం వద్ద నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గ్రామాల్లో ఏ విధంగా తడి పొడి చెత్తను సేకరించాలి తద్వారా సంపద కేంద్రానికి తీసుకొచ్చే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహనపరిచేటట్లు ఎటువంటి చర్యలు తీసుకోవా లని విషయంపై పలు సూచనలు చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పల్లె ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పాయకరావుపేట, మార్చి 26, ప్రభాతవార్త

జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో జనవరి 18న నిర్వహించిన 2025 - 2026 ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల నందు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ముత్యాల విశృత్ మేడిశెట్టి అవిష్ కొంజర్ల వెంకట చంద్రమౌళి దూలపల్లి విఖ్యాత్ ఎంపికయ్యారు ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్ వి కే నరసింహారావు సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. పాయకరావుపేట ఈవో పిఆర్ డి చెక్కా చంద్రశేఖర్, నక్కపల్లి ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి మూర్తి, శిక్షణకు కో-ఆర్డినేటర్గా వ్యవహరించిన నరసింహారాజు, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మాకవరపాలెం డిప్యూటీ తహశీల్దార్గా నూకరాజు



మాకవరపాలెం, మార్చి 26, ప్రభాతవార్త

మాకవరపాలెం మండల డిప్యూటీ తహశీల్దారిగా కాకర నూకరాజు బాధ్య తల స్వీకరించారు. ఈ మేరకు బుధవారం డీటీగా బాధ్యతలు స్వీకరించిన నూకరాజును కార్యాలయ సిబ్బంది, పార్టీ నాయకులు కలిసి అభినంద నలు తెలియజేశారు. ఇంతవరకు మాకవరపాలెం డీటీగా పనిచేసిన సోమశేఖర్ ఎలమంచిలి మండలం సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారిగా డిప్యూటేషన్ మీద వెళ్లారు. ఎలమంచిలి మండలంలో సివిల్ సప్లై డి, టిగా పనిచేస్తున్న కాకర నూకరాజును మాకవరపాలెం డిప్యూటీ తాసిల్దారిగా బదిలీపై వచ్చారు. డిటి నూకరాజు మాట్లాడుతూ మాకవర పాలెం మండలంలోని రెవిన్యూ సమస్యలపై దృష్టి సారించి, తహసిల్దార్ ఆదేశాల మేరకు సిబ్బందిని కలుపుకొని తనవంతుగా పూర్తిస్థాయిలో పని చేస్తానన్నారు.

## దార్ల రవి అద్భుతం.!



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

కార్పెంటర్స్ దినోత్సవం సందర్భంగా వడ్రంగి కళాకారులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కతో పనిముట్లను తయారీ చేశాడు. ఇది తయారు చేయడానికిగంట సమయం పట్టిందని రవి తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొదటి త్రైమాసికంలో పనుల ప్రణాళిక వెల్లడి



వి.మాడుగుల, మార్చి 26, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించవలసిన పనులను మాడుగుల ఎంపీడీవో బుధ వారం ప్రకటన విడుదల చేశారు. 2025 - 26 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మొదటి త్రైమాసి కంలో చేపట్టవలసిన పనులను పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమ దేవి ఆదేశాల మేరకు ప్రకటన విడుదల చేసినట్లు ఎంపీడీవో కె.అప్పారావు తెలిపారు. మొదటి త్రైమాసి కంలో పంచ ప్రాధాన్యాలుగా తీసుకుని మొదటి ప్రాధాన్యంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల నీటి తొట్లు కార్యక్రమం ద్వారా పశువుల నీటి తోటి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశాల్లో నిర్మించాలని, రెండవదిగా సేద్యపు నీటి కుంటలను లక్ష్యం మేరకు పూర్తి చేయడం. మూడవదిగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో పంట కాలువల ను పునరుద్ధ రించడం. నాల్గవదిగ పశువుల కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచుట. ఐదవదిగా దినసరి వేతనం రూ.300 ఎప్పటికప్పుడు కచ్చితంగా అవగాహన కల్పించడం వంటివి నూతన వార్షికంలో ప్రణాళిక ద్వారా పనులను జరిగించుట కొరకు ప్రకటన ఎంపీడీవో కె.అప్పారావు వెల్లడించారు.

## ఘనంగా ముగిసిన పోషన్- భీ, పడాయి -భీ శిక్షణ.!



నక్కపల్లి,మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి జూనియర్ కళాశాలలో ప్రతిష్టాత్మంగా మూడు రోజులు పాటు పిఓ ఎం. శ్రీవిద్య ఆధ్వర్యంలో పోషణ్ భీ-పడాయి బి, కార్యక్రమం బుధ వారంతో రెండో దఫా ఘనంగా ముగి సాయి. చివరి రోజు కౌమార దశలో ఉన్న బాలిక నుంచి గర్భిటీగా, బాలింతగా, బిడ్డకు సరైన పద్ధతుల్లో పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు సరైనా మార్గ దర్శకం ద్వారా పుట్టిన దగ్గర నుంచి 5 సం. ల పిల్లల ద్వారా ఎదుగుదల, అభివృద్ధి మైలురాళం సహకరించుట ద్వారా దివ్యాంగులను గుర్తించి వెంటనే వారికి అన్ని రకాల సేవలు, వనరులను సమకూర్చుట వలన వాళ్ళు దైనందిన జీవితంలో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందని వివిధ పద్ధతుల్లో ఈ మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఆర్ బి ఎస్ కె రాష్ట్రా బాల స్వష్య కార్యక్రమం ద్వారా



వైకల్యాన్ని గుర్తించి వాళ్ళని సరైనా చికిత్స చేయించవచ్చు అంగన్వాడి కేంద్రాల్లో తోటి పిల్లలతో దివ్యాంగ పిల్లలు కలిసి ఆడుకోవడం, చూడటం వినడం, మాట్లాడ టం ద్వారా చాలా వరకు వాళ్ళ దైనందిన జీవితంలో మార్పు తీసుకు రావచ్చు అనేది పూర్తిస్థాయిలో పలు మెలకువలు ద్వారా తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సూపర్వైజర్లు కే.లలిత, కనకదుర్గల ఆధ్వ ర్యంలో ముగిశాయి. ఈ మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శిం చిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో దుర్గారాణి తోపాటు అనేకమైన నూతన మెలకువలను ప్రదర్శించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఇకపై వాణిజ్య సంస్థలు, మాల్స్, మల్టిప్లెక్స్లలో పార్కింగ్ ఉచితం

### కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే



విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

వాణిజ్య సంస్థలు, మాల్స్, మల్టిప్లెక్స్లలో పార్కింగ్ రుసుమును యాజమాన్యాలు, బయటి వ్యక్తులు వసూలు చేయడం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చేయరాదని ఏపీ రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసిందని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే స్పష్టం చేశారు. బుధవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్.44 ప్రకారం ఈ ఏడాది మార్చి 24న జారీ చేసిన జీవోలో, గతంలో జారీ చేసిన 2017 మార్చి 28న జీవో ఎంఎస్ నెంబర్.119 ను అమలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు జీవో అమలుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మోడల్ బిల్డింగ్ బై-లాస్-2016 ఆధారంగా రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్యకలాపాలకు వర్తించే ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్- 2017ను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. అందులో పేర్కొన్న విధంగా భవనాలలో తప్పనిసరిగా పార్కింగ్ స్థలాన్ని అందించడానికి నిబంధనలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని మాల్స్, మల్టీప్లెక్స్లు మొదలైన వాటి నుండి పార్కింగ్ రుసుము వసూలుకు వ్యతిరేకంగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. పార్కింగ్ స్థలాన్ని ఉచితంగా అందించాలని అభ్యర్థించడం జరిగిందన్నారు. వాహనాల పార్కింగ్ వ్యవధి మొదటి 30 నిమిషాల వరకు ఉచితం అంటే, ఏ వ్యక్తి నుండి పార్కింగ్ ఫీజు రుసుము వసూలు చేయబడదని అన్నారు. 30 నిమిషాల పైన తర్వాత ఒక గంట వరకు వాహనం పార్క్ చేసిన వ్యక్తికి ఎంత మొత్తానికి అయినా బిల్లు ఇస్తే అది కూడా ఉచితంగానే అని తెలిపారు. ఒక గంట పైన సంబంధిత మాల్ మల్టీప్లెక్స్లో షాపింగ్ చేసినట్లు రుజువు చూపించకపోతే ఇతర వ్యక్తుల విషయంలో పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చన్నారు. వాహనాన్ని పార్క్ చేసిన వ్యక్తి పేర్కొన్న వ్యవధిలో చెల్లించాల్సిన పార్కింగ్ రుసుము సంబంధిత మాల్, మల్టిప్లెక్స్లో షాపింగ్ చేసినట్లు రుజువుగా బిల్లు, సినిమా టికెట్ చూపిస్తే ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ ఆదేశాలు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయన్నారు. ఈ ఆదేశాలను దిక్కరిస్తే ఏపీ కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదనుగుణంగా తదుపరి అవసరమైన చర్య తీసుకుంటారని ప్రభుత్వ ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ పేర్కొన్నట్లు తెలిపారు. కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ వి.విక్రమ్ రాజు, నేషనల్ సెక్రటరీ దొడ్డి చంద్రశేఖర్, విశాఖ జిల్లా ఇన్చార్జ్ ఇక్బాల్ జాఫర్, న్యాయవాది సుకన్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విశ్వవిద్యాలయంతో తెలుగు విద్యార్థులకు ప్రపంచ విద్య సాకారం...

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంటా. నూకరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ విశ్వ విద్యాల యం ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (జీఎన్యు)తో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఒప్పందం చేసుకోవడం చాలా ఆనందించ వలసిన విషయమని, దీని ద్వారా సుమారుగా 1300 కోట్ల రూపాయల పెట్టుబడితో 500 మందికి పైగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. జార్జియా దేశంలోనే అతిపెద్ద యూనివర్సిటీ అయిన జీఎన్యు రాకతో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని, నూతన ఆవిష్కరణలు ప్రోత్సాహించడం జరుగుతుందని, జార్జియా యూనివర్సిటీ టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తుందని, ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచి, తెలుగు యువతకు ప్రపంచ దేశాలలోనే ప్రత్యేకమైన గుర్తింపు వచ్చేవిధంగా చేయాలన్న తపనకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు గంటా. నూకరాజు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## అనుమతులు లేని లే -అవుట్లపై నోటీస్ బోర్డులు



మాకవరపాలెం, మార్చి 26, ప్రభాతవార్త

మాకవరపాలెం తామరం రెవెన్యూ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన లే-అవుట్లను అధికారులు నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం తామరం రెవిన్యూ పరిధి అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న సర్వే నంబరు 67లో ఎ 19.93 సెంట్లు భూములో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే - అవుట్ ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ / వివిఎంఆర్డిఏ నుంచి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా తామరం పంచాయతీ కార్యదర్శి సేవా బాలదొర తన సిబ్బందితో కలిసి లే-అవుట్ పై హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సందర్భంగా కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ల నిర్మించాలి అంటే తప్పనిసరి గా పంచాయతీ/ వి.ఎం.ఆర్.డి.ఏ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

## విద్యార్థికి అభినందనలు

నర్సీపట్నం, మార్చి 26, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రాంతానికి చెందిన వేదస్యవిని అకాడమీకి చెందిన కసా ధరన్ తేజకి నవోదయకి ఎంపిక కావడంతో ఆ విద్యార్థిని అకాడమీకి చెందిన ఉపాధ్యా యులతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినం దించారు. వారితో పాటు నక్కపల్లి ప్రాంతానికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ తుమ్మ కల్పన దంపతులు ఘనంగా అభినందించారు.



నక్కపల్లి జూనియర్ కళాశాల వద్ద రెండు రోజులు పాటు పిఓ ఎం. శ్రీవిద్య పరిరక్షణలో జరిగిన పోషన్ బి- పడాయి బి శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే.లలిత, కనకదుర్గల ఆధ్వర్యంలో వివిధ ప్రదర్శనలతో వారి వారి ప్రతిభను శిక్షణలో పొందుపరిచిన దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

## మృతుని కుటుంబానికి జనసేన పార్టీ నాయకుల ఆర్థికసాయం



వి.ఆర్.పురం,మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కోట్ల.వెంకన్న కుటుంభానికి, బుధవారం జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సహాయంగా కొంత నగదు అందించారు. మృతుని కుమారుడు కోట్ల.సాయిబాబు జనసేన పార్టీ కార్యాకర్త. అసలే పేదరికం, తండ్రి మరణంతో దుఃఖంలో ఉన్న సాయిబాబను, ఆ పార్టీ నాయకులు పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల.సాయికృష్ణ, ఉపాధ్యక్షురాలు బాగుల.ప్రమీలారాణి, మండల కార్యాదర్శి బాగుల.అంజనరావు, మండల నాయకులు ములకాల.కిషోర్ కుమార్, కోట్ల.విజయరామరాజు, పెదపెట్ల.పవన్ కళ్యాణ్, పెట్ట.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



హుకుంపేట, మార్చి 26, ప్రభాతవార్త:

హుకుంపేట మండలం కొట్నా పల్లి జాతీయ రహదారిపై మంగళ వారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతిచెందగా మనువాడికి తీవ్ర గాయాలయ్యాయి. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం డుంబ్రిగూడా మండలం పాముల పుట్ట గ్రామానికి చెందిన గెమ్మెలినూకరాజు,ధసుద, దంపతులతొపాటు మనవడు , అభిషేక్ కోట్నా పల్లి చర్చిలో ప్రార్థనకు వెళ్లి తమ గ్రామానికి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా అరకు నుండి చింతపల్లి వెళుతున్న ట్రాలీ, జాతీయ రహదారికి చెందిన వాహనం వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో భార్యాభర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడకక్కడే భార్యాభర్తలు మృతి చెందారు. భార్యాభర్తల తో పాటు ప్రయాణం చేస్తున్న మనవడికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు హుకుంపేట పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించడంతో హుటాహుటిన హుకుంపేట ఎస్సై ఎల్ సురేష్ సంఘటనకు చేరుకుని మృతదేహాలను పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మృత్యువాత పడిన దంపతుల బంధువులు బుధవారం మధ్యాహ్నం హుకుంపేట పోలీస్ స్టేషన్ రోడ్డుపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మృతి చెందిన భార్యాభర్తలకు న్యాయం చేయాలని సంఘటనకు కారణమైన హైవే అధికారుల పై చర్యలుతీసుకోవాలని గాయపడిన భార్యాభర్తల మనవడు అభిషేక్ కి మెరుగైన వైద్యం చేయించాలని లేకపోతే మృతదేహాలను తమ గ్రామానికి తీసుకు వెళ్లేదేని భీస్మించుకుని రోడ్డుపై బైఠాయించారు. ఈ ఆందోళన కార్యక్రమం వలన రోడ్డుకిరువైపుల వాహనాలు ఆగిపోవడం వలన రవాణాకు కొంతవరకు ఆటంకం కలిగింది. హుకుంపేట సీఐ సన్యాసినాయుడు, ఎస్సై సురేష్ జాతీయ రహదారి అధికారులతో మంతనాలు జరిపి ఎట్టకే లకు దహన సంస్కరణలు నిమిత్తము మరియు తీవ్రంగా గాయపడిన బాలుడు అభిషేక్ చికిత్స నిమిత్తము 10 లక్షలు రూపాయలు ఇస్తామని జాతీయ రహదారి అధికారులు ఒప్పుకోవడంతో శాంతించిన బంధువులు మృతదేహాలను తమ గ్రామానికి తీసుకువెళ్లి దాన సంస్కరణలు నిర్వహించారు.

## పార్లమెంట్ సాక్షిగా గిరిజన మహిళా ఎంపీకి ఘోరమైన అవమానం : పాడేరు మాజీ ఎమ్మెల్యే,

### వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి:



పాడేరు,మార్చ్26,ప్రభాతవార్త:

న్యూఢిల్లీ పార్లమెంట్ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని దానికి కూటమి నాయకులు, కేంద్రమంత్రులు చేతులమీదుగా రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ అందరూ కూడా పాల్గొన్నారని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వై సీ పీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులు సాగుచేస్తున్నటువంటి కాఫీ ఉత్పత్తినీ అంతర్జాతీయంగా గుర్తింపు పొందినటువంటి కాఫీ పంటను పార్లమెంట్లో స్టాల్స్ ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామం గిరిజన ప్రాంత నాయకులుగా మేము స్వాగతిస్తున్నాం..కాని గిరిజన ప్రాంతం అయినటువంటి అరకు పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అరకు ఎంపీ గుమ్మా తనుజా రాణి ని ఆహ్వానించకపోవడం చాలా బాధాకరం దీనిని మేము గిరిజన ప్రాంత నాయకులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని భాగ్యలక్ష్మి అన్నారు. ఎందుకంటే అరకు పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నటివంటి ఒక గిరిజన మహిళా ఎంపీ గుమ్మా తనుజా రాణికి ఆహ్వానం లేకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు. పార్లమెంట్ ప్రాంగణంలోనే ప్రోటోకాల్ ను పాటించకుండా స్థానికంగా ఉన్న ఒక ఎంపీ గిరిజన మహిళను గౌరవించకపోవడం అనేది బాధాకరమన్నారు.అదేవిధంగా రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ఒక ప్రజాప్రతినిధికి ఇలాంటి అవమానకరమైన సంఘటన మరొకరికి రాకుండా పునరావితం కాకూడదని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేస్తున్నామన్నారు. పార్టీలు ఏదైనా కానివ్వండి.. గుమ్మా తనుజా ఒక పార్టీనీ రిప్రెజెంట్ చేస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన ఎంపీ గా ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. పార్లమెంట్ పరిధిలో ఎంతో ప్రసిద్ధి చెందినటువంటి అరకు కాఫీ స్టాల్స్ ఢిల్లీ పార్లమెంట్ పరిధిలో ఇనగరేషన్ చేస్తున్న సందర్భంలో అరకు ఎంపీని ఆహ్వానించాలని ఆలోచన రాకపోవడం అనేది చాలా చాలా దురదృష్టకరం.. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కేవలం వైస్సార్సీపీ పార్టీ లో ఎన్నోకోబడిన ఒక ఎంపీ గా ఒక గిరిజన మహిళ అనే చిన్న చూపు అనే బావన తోనే ఎంపీ ని ఆహ్వానించలేదని మేము నమ్ముతున్నాం.. ఖచ్చితంగా దీనిని గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలు కానివ్వండి అదే విధంగా నేను ఒక సాటి గిరిజన మహిళగా నాయకులుగా ఖండిస్తున్నామన్నారు. దయచేసి ఈ విషయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని అక్కడ ఉన్న కేంద్రమంత్రులు గాని మేధావులు గాని ఆలోచన చేయాలని దీన్ని మళ్ళీ పునరావృతం కాకుండా ఉండాలని చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు.

## క్రైస్తవ బోధకుడు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

క్రైస్తవ బోధకులు పసగల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి పీ.అప్పాలనరస డిమాండ్ చేసారు. రాజమండ్రిలో జరిగిన ఈ ఘటనపై ప్రజల్లో అనేకఅనుమానాలున్నాయని ఇతను క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నాడనే కారణంతో కొంతమంది దుండగులు ఆయన మృతికి కారణమయ్యారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు, తనను హత్యచేయొచ్చని ప్రవీణ్ వ్యక్తం చేసిన అనుమానం దీనికి బలమైన ఆధారాలు చూపుతున్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వంవెంటనే స్పందించి విచారణ జరిపించాల్సిందిగా జిల్లా కార్యదర్శి అప్పలనరస కోరారు.

## 28న పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జాబ్ మేళా

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం నందు ఈ నెల 28 వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా .పి.రోహిణి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మదర్ & ఫాదర్ హెల్త్ కేర్ సర్వీసెస్, మీషో , దేవ్ ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో కొలువులు భర్తీ చేయనున్నారు. దీనికి పదవ తరగతి, ఐ టి ఐ, ఎం ఏ, ఎంబీఏ మరియు ఏదైనా డిగ్రీఉత్తీర్ణులైన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. అసక్తి కల్గి 18 నుండి 40 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతీ యువకులు స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తమ చదువుకున్న ధ్రువ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 6302636174 లేదా 9949927899 నెంబరులను సంప్రదించ వచ్చని తెలిపారు.

## అక్రమ కలపను నిలుపుదల చేయాలి



డుంబ్రిగుడ, రూరల్, మార్చి 26ప్రభాత వార్త :

గసబ పంచాయతీ లో అద్దు అడుపులేకుండ ఒడిశా నుండి వచ్చిన వ్యాపారులు స్థానికులు అమ్ముకున్న కలప అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలించుకు పోతున్నారు,అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారు. అని ఆ ప్రాంత గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఇంచార్జీ వీఆర్వో ను సంప్రదించగా ఎటువంటి అనుమతులు మంజూరు చెయ్యలేదని తెలిపారు , కావున ఫారెస్ట్ శాఖ అధికారులు వారు.చొరవ తీసుకొని అక్రమ కలప తరలింపు ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

## కేజీబీవీ విద్యాలయంలో దరఖాస్తులకు ఆహ్వానం



### ప్రిన్సిపల్ కె. సుమా మాధురి.

చింతపల్లి మార్చి 26 ప్రభాతవార్త.

మండలంలోని తాజంగి కేజీబీవీ విద్యాలయంలో 20 25-2026 సంవత్సరానికిగాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె. సుమ మాధురి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కేజీబీవీలో 6వ. తరగతిలో 40 సీట్లు, 7వ. తరగతిలో 1 సీటు, 9వ. తరగతిలో 1 ఒక సీటు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎం ఇ సి గ్రూప్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పాఠశాలలో ఉచిత వసతి, పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ తదితర ప్రభుత్వ అందించే అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయన్నారు. సందేహాలు ఉన్నవారు నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

## సీనియర్ అసిస్టెంట్ సతీష్ మృతి తీరని లోటు

### జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ



పాడేరు,మార్చి26, ప్రభాతవార్త:

సీనియర్ అసిస్టెంట్ బి. సతీష్ అకాల మృతి తీరని లోటని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ సతీష్ విశాఖపట్నం ఆయన స్వగృహంలో బుధవారం తెల్లవారుజామున బ్రెయిన్ స్ట్రోక్ తో హఠాత్తుగా మరణించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సతీష్ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్, డి. ఆర్. ఓ కె. పద్మావతి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ సతీష్ ఆదర్శవంతమైన సేవలు అందించారని అన్నారు. సతీష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ జేసారు. కలెక్టరేట్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టరేట్లో ఉన్న అన్ని విభాగాల ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ కె. పద్మావతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సి.హెచ్. తిరుమల రావు, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు, డిపి ఆర్ ఓ పి. గోవిందరాజులు, డివిజనల్ పి ఆర్ ఓ పండు రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి బి.గణేష్, ఎస్టేట్ సరిత, కలెక్టర్లో ఉన్న వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల ఇన్చార్జీలు, హ్యాండ్లింగ్ ఛార్జీలు రద్దు చేయవద్దు

### యధావిధిగా కొనసాగించాలి: చైర్మన్ శ్రావణ్ వినతిపత్రం:



పాడేరు,మార్చి 26,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా కేంద్రం లో కిడారీ క్యాంపు కార్యాలయంలో పెట్రోల్ బంకుల సమస్యలు పరిష్కరించాలని పెట్రోల్ బంకుల ఇన్చార్జీలు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిసిసి చైర్మన్ దృష్టికి హ్యాండ్లింగ్ చార్జిల్ వల్ల తీవ్ర నష్టపోతున్నామని ఇటువంటి నిర్ణయాలు జిసిసి ఎండి తీసుకోవడం చాలా అన్యాయమని వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని జిసిసి చైర్మన్ ను కోరారు. అయితే హెచ్పీసీఎల్ వారు వేయి లీటర్లకు గాను 0.75% పెట్రోల్ కొరకు 0.25% డీజిల్ కొరకు వచ్చిన ఓపరేషన్ విలువను పెట్రోల్ బంకుల ఇన్చార్జిల్ లోన లాయబిలిటీ ఎకౌంట్లో తగ్గించు కొని నష్టాలను బంకు ఇన్చార్జిలపై మోపుతున్నారని దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నామని చైర్మన్ దృష్టికి తీసుకురాగా దీనిని పరిశీలించి త్వరలో పరిష్కార మార్గాలు చూపుతానని 16 పెట్రోల్ బంకుల ఇన్చార్జిలను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 16 పెట్రోల్ బంకుల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ఆయా, మినీ అంగన్వాడి కార్యకర్త పోస్టుల భర్తీ

### చింతపల్లి సిడిపిఓ జీ రమణ.



చింతపల్లి మార్చి 26 ప్రభాతవార్త.

చింతపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త మరియు మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టుల ఖాళీల భర్తీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శిశు అభివృద్ధి పథక అధికారిని జి. రమణ తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కిటుముల పంచాయతీ జాజులపాలెం గ్రామంలో అంగన్వాడీ ఆయా 1, లోతుగడ్డ పంచాయతీ పిసిరి మామిడి గ్రామంలో అంగన్వాడి ఆయా 1, కీటుముల పంచాయితీ పకాబు గ్రామంలో మినీ అంగన్వాడి కార్యకర్త 1, ఖాళీలు ఉన్నాయన్నారు. అలాగే పిఎం జన్మన్ ఏ డబ్ల్యూ సి లో మండలంలోని బలపం పంచాయితీ సూర్తిపల్లి గ్రామంలో అంగన్వాడీ ఆయా 1, కొత్తపాలెం పంచాయతీ దేగల పాలెం గ్రామంలో అంగన్వాడి ఆయా 1, కుడుము సారి పంచాయతీ జడుగూరు గ్రామంలో అంగన్వాడీ ఆయా 1 ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక నివాసులై ఉండి, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. నిర్దేశించిన అభ్యర్థులు లేని పక్షంలో 18 సంవత్సరాలు వయసున్న వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పదవ తరగతి ఆపైన చదివిన అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ పోస్టులకు స్థానిక గిరిజన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలను ఈనెల 26 నుండి ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సంబంధిత శిశు అభివృద్ధి పథక అధికారి వారి కార్యాలయంలో నేరుగా గాని, పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులను అందజేయవచ్చునన్నారు. దరఖాస్తు తో పాటు విద్యార్థులు కులం ,నివాసం, తదితర ధ్రువపత్రాలను గజిటెడ్ సంతకం చేసి దరఖాస్తుల సమర్పించాలని కోరారు. అసంపూర్తిగా ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవని ఆమె పేర్కొన్నారు.

## స్థానికసంస్థల ఉప ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లాలో రెండు మండల పరిషత్తులు ,ఒక గ్రామ పంచాయతీలో ఏర్పడిన ఆకస్మిక ఖాళీలకు ఉపఎన్నికల నిర్వహణ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 18 వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ నెం. 35 మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేసినట్లు పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి.యస్ .కుమార్ తెలియజేశారు. రాజీనామాల వలన ఖాళీ అయిన జి.మాడుగుల మండల అధ్యక్ష పదవికి, గెమ్మెలి పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి మరియు సభ్యుని మృతి వలన ఏర్పడిన చింతూరు మండల కో-ఆప్షన్ సభ్యులు పదవికి ఎన్నికలకు ప్రెసైడింగ్ అధికారులు గా జిల్లా నీటి యాజమాన్య సంస్థ( డ్వామా) పథక సంచాలకులు విద్యా సాగర్ , అరకు ఈఓఆర్డీ సత్యనారాయణ మరియు రంపచోడవరం డి.యల్.డి.ఓ కోటేశ్వరరావు లను నియమించారు. జి.మాడుగుల మండలంలో 13 మంది యం.పి.టి.సి సభ్యులు,చింతూరు మండలంలో 12 మంది యం.పి.టి.సి సభ్యులు, మరియు గెమ్మెలి పంచాయతీ లో 14 మంది వార్డ్ సభ్యులకు మరియు సర్పంచ్ కు ఈ నెల 23 వ తేదీన ఎన్నికల నోటీసులు జారీ చేశారు. ఈ నెల 27 వ తేదీ గురువారం ఉదయం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, చేతులు ఎత్తడం ద్వారా ఆయా మండలాల యం.పి.టి.సి సభ్యులు మండల అధ్యక్షులను /కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకుంటారన్నారు. అలాగే సర్పంచ్ వార్డు సభ్యులు కలసి గెమ్మెలి పంచాయతీ ఉప సర్పంచ్ ను ఎన్నుకుంటారన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు సమానమైన ఓట్లు వస్తే లాటరీ విధానంలో విజేతను ప్రకటిస్తామన్నారు.

## శ్రీ భీమలింగేశ్వర స్వామి వార్షికోత్సవ పోస్టరు ఆవిష్కరణ

### రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:



పాడేరు,హుకుంపేట మార్చి26,ప్రభాతవార్త:

ప్రతి మనిషి భక్తి భావం పెంపొందించుకోన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.మండలం లోఉక్కుర్బా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ భీమ లింగేశ్వర స్వామి వార్షిక ఉత్సాహ పోస్టర్ను బుధవారం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కుర్బా గ్రామంలో భీమా లింగేశ్వర స్వామి ఆలయం కట్టడం ఎంతో సంతోషదాయకమని ప్రతి మనిషి దేవునిపై భక్తి భావన కలిగి ఉండాలని అప్పుడే ప్రశాంతత దొరుకుతుం దన్నారు.ఉక్కుర్బా ,ఒంటిపుట్టు ,రాకశ్రాయి, ఇసుక గరువు, పత్రిమెట్టా ,పొదిలి వంటి తదితర గ్రామంలో ఉన్న భక్తులందరూ కలిసి భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మించటం ఎంతో ఆనందమని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉన్నప్పుడు ప్రేమ అభిమానాలు వారిలో ఉంటాయని తెలిపారు. ఏప్రిల్ 12 ,13 ,14 తేదీల్లో ఆలయ వార్షిక ఉత్సాహాలను నిర్వహిస్తున్న కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపారు. 12 13 14 తేదీల్లో భీమ లింగేశ్వర స్వామి భక్తులందరూ హాజరై ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం చేయాలని దైవ సన్నిధిలో నేను రావడానికి నన్ను ఆహ్వానించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ యూత్ మరియు ఆలయ గౌరవ అధ్యక్షులు లకే చిట్టిబాబు ఉత్సవ కమిటీ చైర్మన్ కమ్మిడి సత్యనారాయణ ఎంపీటీసీ భీమలింగేశ్వరరావు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

## ధ్రువపత్రాలను సకాలంలో జారీ చేయాలి

### తహసిల్దార్ రవికుమార్.



చింతపల్లి మార్చి 26 ప్రభాతవార్త

వివిధ ధ్రువపత్రాల కోసం కార్యాలయానికి వచ్చేవారికి ఇబ్బంది కలగకుండా సకాలంలో ధ్రువపత్రాలను అందజేయాలని తహసిల్దార్ పి. రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక సచివాలయంలో ఎంపీడీవో యుఎస్బి శ్రీనివాసరావుతో కలిసి గ్రామ రెవెన్యూ అధికారులు, డేటా ఆపరేటర్లు తో గ్రామ సచివాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది అందరూ ఐక్యతతో ఉంటూ జనన, మరణ, కులం, ఆదాయం, పెళ్లి దృవపత్రాలు కొరకు వచ్చే వారికి సకాలంలో అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వేలు వంటివి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ శతాహసిల్దార్ చంద్రశేఖర్, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

కొయ్యూరు, మార్చి 26, ప్రభాతవార్త




బుధవారం మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. సుధ పర్యవేక్షణలో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ కేవీ ప్రసాద్, తహసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, పాడేరు మెడికల్ ఆఫీసర్ డా. కే.జే రాఘవేంద్ర ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ మెంబర్ బి .రాజు, వైస్ చైర్మన్ ఎస్ .గంగరాజు, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ జి .గౌరీశంకర్, డౌనూరు వీఆర్వో జయవాణి, మూలపేట వీఆర్వో బి .కుమారి, డౌనూరు సచివాలయం సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినిలు మరియు కళాశాల సిబ్బంది ఉత్సాహంతో రక్తదానం చేశారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



### కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు మార్చి 26 ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా ఉన్న వివిధ అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీకై అర్హులైన స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎం భీమవరం పంచాయతీ జెర్రిగుంది ఆయా, యు. చీడి పాలెం లో ఆయా, ఆడాకుల పంచాయతీ డి.కొత్తూరు మినీ అంగన్వాడీ కార్యకర్త, అలాగే ఎం భీమవరం పంచాయతీ వాలుగూడెం మినీ అంగన్వాడి కేంద్ర కార్యకర్త, కినపర్తి పంచాయతీ మునగల మెట్ట మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టుల భర్తీకై దరఖాస్తులు స్వీకరించనున్నట్టు వివరించారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండి, స్థానికులై ఉండి, తాసిల్దారు వారిచే పొందిన ఒరిజినల్ కుల ఆదాయ నివాస ధ్వపత్రాలు సమర్పించాలన్నారు. భర్త నివాస ధ్రువపత్రం విధిగా పొందాలన్నారు. ఈనెల 26 నుండి ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయానికి నేరుగా గాని, పోస్టల్ ద్వారా గాని దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## పిఎంఇజి పథకం రుణాలకు మైనార్టీ వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### ఎ.పి.ఎస్.యం.ఎఫ్.సి కార్యనిర్వాహక సంచాలకులు షంసున్నిసా బేగం:

పాడేరు,మార్చ్26,ప్రభాతవార్త:పిఎంఇజిపథకం రుణాలు కొరకు మైనారిటీ వర్గముల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏ.పి.ఎస్.యం.ఎఫ్.సి కార్యనిర్వాహక సంచాలకులు షంసున్నిసా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకము కింద లబ్ధిపొందుటకు జిల్లాలోని మైనారిటీ వర్గములైన ముస్లిములు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు మరియు పారశీకుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ పథకము కింద తయారీ రంగానికి రూ.50 లక్షలు, సేవ రంగానికి రూ. 20 లక్షలు గరిష్టంగా ఋణం లభిస్తుందని, ప్రాజెక్టు ఏర్పాటు చేయు ప్రాంతము, లబ్దిదారుల వర్గీకరణను బట్టి కేంద్ర ప్రభుత్వముచే ప్రాజెక్టు విలువలో 15 శాతము నుండి 35 శాతము వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. లబ్దిదారుల ఎంపిక విధానము జిల్లా స్థాయిలో పథకము అమలుపరచు సంస్థ లైన, జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా ఖాదీ బోర్డు మరియు ఖాదీ %ఁ% గ్రామీణ పరిశ్రమల కమిషన్ వారి ద్వారా సంబంధిత బ్యాంక్ వారితో సంప్రదించి స్కోరింగ్ విధానం ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్దన్నారు. ఈ పథకము నందు ఋణము కొరకు ధరఖాస్తు చేయగోరు మైనారిటీ అభ్యర్థులు కనీస వయస్సు 18 సం. లు. దాటి ఉండవలెనని, గరిష్ట వయో పరిమితి, ఆదాయ పరిమితి లేదని స్పష్టం చేసారు. తయారీ రంగంలో రూ. 10.00 లక్షలు పైబడిన ప్రాజెక్టులు మరియు సేవా రంగములో రూ.5. 00 లక్షలు పైబడిన ప్రాజెక్టుల స్థాపనకు అభ్యర్థులు కనీసం 8 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు వారి అర్హతల మేరకు వెబ్ సైటు లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9849901159, 9441716209, 0891 - 2502271 నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

## రైతు గుర్తింపు కార్డులను ఆన్లైన్ చేసుకోవాలి

### చింతపల్లి వ్యవసాయ అధికారి బి. శ్రీనివాసరావు.



చింతపల్లి మార్చి 26 ప్రభాతవార్త.

మండలంలోని రైతులందరూ రైతు గుర్తింపు కార్డును ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన స విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ రైతులకు రైతు గుర్తింపు కార్డు ఆన్లైన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు జిరాయితీ పట్టాదారులకు మొదటి ప్రాధాన్యతతో ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ గుర్తింపు కార్డును పొందడం ద్వారా రైతులు వ్యవసాయ అనుబంధ శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ మరియు పథకాలను పొందవచ్చు అన్నారు. విత్తనాలు వ్యవసాయ పరికరాలు అన్నదాత సుఖీభవ అంటే పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుంది అన్నారు. కాబట్టి రైతులందరూ రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి రైతు గుర్తింపు కార్డును చేయించుకోవాలనీ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

## మూఢ నమ్మకాలను నమ్మొద్దు - బంగారు భవిష్యత్ను పాడు చేసుకోవద్దు



అరకులోయ, మార్చి 26, ప్రభాత వార్త :-

మూఢనమ్మకాల బారిన పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమిడి కృష్ణ కుమారి అన్నారు. బుధవారం విలేకరుల తో ఆమె మాట్లాడుతూ మూడనమ్మకాలు వలన బంగారు భవిష్యత్తు పాడవుతుందని చెప్పారు. అరకులోయ మండలం డుంబ్రి గుడ గ్రామంలో జరిగిన దారుణ సంఘటనే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు ఒకవైపు మూఢ నమ్మకాలు ను నమ్మొద్దని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఎక్కడో ఒక చోట మూఢనమ్మకాలకు అమాయక జీవితాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మూఢనమ్మకాలను ఎవరూ నమ్మొద్దని, బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు.

## 28న పాడేరు డివిజన్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

ఈ నెల 28 వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పాడేరు డివిజన్ లో గల హుకుంపేట సబ్ స్టేషన్ లో అడ్డుమండ ఫీడర్ మరమతుల నిమ్మితం అడ్డుమండ,సన్యాసమ్మపాలెం, భారపల్లి, కొంతేలి గ్రామాలకు, పెదబయలు సబ్ స్టేషన్ లో పెదబయలు రూరల్ ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం చుట్టుమెట్ట, సికరి, అరడకోట గ్రామాలకు, జి.కె.వీధి సబ్ స్టేషన్ లోని కుంకుమపూడి ఫీడర్ మరమతుల నిమ్మితం కుంకుమపూడి, చిన్న అగ్రహారం, పెద అగ్రహారం గ్రామాలకు, జి.మాడుగుల సబ్ స్టేషన్ లో సులభం ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం సొలభం, పెదలోచాలి, గడుతురు, వంతల గ్రామాలకు, కొయ్యూరు సబ్ స్టేషన్ లో కొయ్యూరు రూరల్ ఫీడర్ మరమతుల నిమ్మితం భుదరల్ల, రేవళ్ళు గ్రామాలకు, దుంబ్రిగుడ సబ్ స్టేషన్ లో కించుమండ ఫీడర్ మరమతుల నిమ్మితం కించుమండ, పోతంగి, రంగాలసింగి, లైగండ, కంద్రుం గ్రామాలకు మరియు భీమవరం సబ్ స్టేషన్ లో భీమవరం టౌన్ ఫీడర్ మరమత్తుల నిమిత్తం భీమవరం గుమ్మకోట, భీమపోలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి ఎన్ ఏం అప్పారావు తెలియజేసారు.

## ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా శ్రీనుబాబు

### (జిల్లా సహాయ కార్యదర్శిగా వీర్రాజు)



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫెడరేషన్ సమావేశం బుధవారం పాడేరు జిల్లా కేంద్రంలో గల కాఫీ బోర్డ్ హౌస్ లో రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అల్లూరి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా రాజవొమ్మంగి పాత్రికేయుడు ఈక శ్రీనుబాబును (ఇమేజ్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే మండలానికి చెంది ప్రింట్ మీడియా పాత్రికేయులు తూపాటి వీర్రాజును సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల పాతిక్రియలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సూరిబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. తాము ఎన్నిక కావడానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర, జిల్లా, నాయకులు సహచర పాత్రికేయులు రామరాజు, విజయ్ కుమార్ లకు శ్రీనుబాబు, వీర్రాజు లు, కృతజ్ఞతలు తెలిపారు.

## 9 వరకూ గురుకులాల్లో ప్రవేశానికి గడువు పెంపు



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త.

రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల బాలికొన్నత పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి గడువు వచ్చే నెల 9వ తేదీ వరకు పెంచినట్లు రాజవొమ్మంగి పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదివిన విద్యార్థులు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకుని గురుకులంలో ప్రవేశం పొందవచ్చునన్నారు. విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, తల్లి ఆధార్ కార్డు, కుల దృవీకరణ పత్రం, చదువుకున్న పాఠశాల పేరు, మీడియం వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 75691517సంప్రదించాలన్నారు.

## నేటి నుండి నూకాలమ్మ తల్లి జాతర ప్రారంభం



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాత వార్త

మండల ప్రజల ఆరాధ్య దేవతగా రాజవొమ్మంగిలో ఉన్న నూకాలమ్మ తల్లి జాతర ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమతాయని ఉత్సవకమిటీ, సర్పంచ్ గొల్లపూడి రమణి, గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేసామని ఉత్సవ కమిటీ అన్నారు. జాతీయ రహదారి ప్రారంభం నుండి ఆలయం వరకూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. శతాబ్ద చరిత్ర గల నూకాలమ్మతల్లిని అనునిత్యం భక్తులు దర్శించుకొని పూజలను చేస్తారు.

## అంగన్వాడీ హెల్పర్కు అంగన్వాడీ కార్యకర్తగా ప్రమోషన్...

### సిడిపిఓ చేతుల మీదుగా హెల్పర్ తలారి .శ్రీదేవి కి పదోన్నతి పత్రం అందజేత...



ముంచంగి పుట్టు మార్చి 26 (ప్రభాతవార్త)::

అల్లూరి సీతారామరాజు జిల్లామండల పరిధిలో గల ముంచంగిపుట్టు సెక్టార్ కు చెందిన జర్రెల పంచాయతీ, దేగల పుట్టు గ్రామ అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ గ విధులు నిర్వాహిస్తున్న తలారి శ్రీదేవి కు ప్రభుత్వ ఆదేశాల మేర జీవో కు అనుగుణంగా హెల్పర్ పోస్ట్ నుండి అంగన్వాడి కార్యకర్తగా బాధ్యతలు స్వీకరనకు ఈనెల 13వ తారీఖున జాయినింగ్ ఆర్డర్ ప్రభుత్వం జారీ చేసిందని మండల ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ తెలిపారు. అంగన్వాడీల ట్రైనింగుల కార్యక్రమాలు మండల కేంద్రంలో నిర్వహించడంతో పదోన్నతుల పత్రాన్ని బుధవారం శ్రీ దేవి కు ఐ సి డి ఎస్ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ వరహాలమ్మ అంగన్వాడి కార్యకర్త నవంబర్ నెలలో అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ప్రమోషన్ కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయగా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. హెల్పర్ కు సుమారు 8 సంవత్సరాల సర్వీసు తోపాటు , విద్యార్హత కలిగి ఉండడంతో ఆమెకు అంగన్వాడి కార్యకర్తగా ప్రమోషన్ చేసి పదోన్నతుల పత్రాన్ని ప్రభుత్వం జారీ చేశారని తెలిపారు. ప్రభుత్వం నియమ నిబంధనాలకు అనుగుణంగా విధులు నిర్వహించే బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. దేగల పుట్టు అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని, 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు వయోపరిమితి కలిగిన అభ్యర్థులు పదవ తరగతి ఉత్తర్నితులైయుండి గ్రామంలో కోడలు ఈ అయ పోస్టుకు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని పేర్కొన్నారు.

## వెలిచేటి సీతారామయ్యకు సంగీత స్వరభూషణ అవార్డు ప్రధానం

జగదాంబ, మార్చి 26, ప్రభాతవార్త



భూషణ్ బ్రదర్స్ అండ్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ సాంస్కృతిక సినీ సంగీత సంస్థ విశాఖపట్నం 32వ వార్షికోత్సవం సంధర్భంను పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఫణి భూషణ్ ఆధ్వర్యంలో విశాఖ నగరానికి చెందిన ప్రముఖ సంగీత దర్శకులు వెలిచేటి సీతారామయ్యకు "సంగీత స్వరభూషణతో బుధవారం ద్వారాకా నగర్ పౌర గ్రంధాలయంలో "సంగీత స్వరభూషణ" ఆత్మీయ పురస్కారంతో సత్కరించారు. ఈ సంధర్భంగా హిందీ తెలుగు సినీ సంగీత విభావరిని నిర్వహించారు. సన్మాన గ్రహిత వెలిచేటి సీతారామయ్య మాట్లాడుతూ తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ గాయని గాయకులు సంగీత పరమైన మెలకువలతో సినీ గీతాలను ఆలపించారన్నారు. అంతే గాని సౌండ్ ఇంజనీర్ పైన వాద్య కలకారుల పైన ఒత్తిడి తెరాదనీ సూచించారు. ఈ సంధర్భంగా విజయ నిర్మాణ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్‌ను కళాకారులకు ఆయన చేసిన ప్రోత్సాహంను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాయకులు బి.ఫణి భూషణ్, డి.భూపతి రావు, శశి భూషణ్, కృష్ణం రాజు, శశి, యమున, కళ్యాణి, గిరిజ తదితర గాయిని గాయకులు ఘంటశాల, మహమ్మద్ రఫిలు పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు.

## సంకీర్తనా సారధి అన్నమాచార్యులు

జగదాంబ మార్చి 26 ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి కార్యాలయంలో అన్నమాచార్యుని వర్ధంతి, స్వర్గీయ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ స్మరిస్తూ సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది . ముందుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకొండి వెంకటరావు అన్నమాచార్యుని చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాగంటి సోమ సుందర్ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామిని సంకీర్తనలతో కీర్తించి అన్నమయ్య సంకీర్తనా సారధిగా నిలిచారని కొనియాడారు. టీటీడీ ద్వారా అన్నమాచార్య సంకీర్తనల వైభవానికి సేవలందించిన దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంగీత సేవలు సదా స్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, ఉపాధ్యక్షులు కే సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పి జగన్మోహన్రావు , కోశాధికారి జి మధుబాబు, సంయుక్త కార్యదర్శి వి మధుసూదనరావు, సహాయ కోశాధికారి ఎం నాగేశ్వరరావు సంస్థ శిష్య బృందం నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ శిష్యులు అన్నమాచార్య సంకీర్తనలు శ్రావ్యంగా గానం చేసి అందరి మన్ననలను పొందారు .

ఈయెల 29న టీడీపీ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలి

## 29న జరగనున్న టీడీపీ అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

పద్మనాభం, మార్చి 26, ప్రభాతవార్త



రాష్ట్ర టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు మండలంలో పలు గ్రామాల లో ఈ నెల 29న జరగనున్న టీడీపీ అవిర్భావ దినోత్సవంను విజయ వంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ కోరారు. గతంలో చేసిన పార్టీ సభ్యత్వాలకు గాను అమరావతి నుండి వచ్చిన గుర్తింపు కార్డులను ఆయనతో పాటు మాజీ జెడ్పీటీసీ దామోదరరావు బుధవారం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలో కార్యకర్తలకు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందశాతం సభ్యత్వాలను చేసిన బుడ్డివలస,గొల్లలపాలెం నాయకులు ఎస్.వెంకట్రావు, పైల శ్రీనును వారు సన్మానించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పార్టీ జెండాను ఎగురవేయాలని అన్నారు. అలాగే పార్టీ గుర్తింపు కార్డులను ఇంటింటికీ తిరిగి కార్యకర్తలకు అందజేయాలని అన్నారు.త్వరలో నియమించనున్న కుటుంబ సాధికారి మత్రల జాబితాను త్వరలో అందజేయాలని అన్నారు. మండలంలో 14 వేల గుర్తింపు కార్డులను పంపిణీ చేయనున్నారని అన్నారు. నాయకులు ఎర్రినాయుడు, బుచ్చిపం తులు, మహంతి శ్రీను, గంగరాజు, ప్రసాదు, నాగు, పైడినాయుడు, జి.మహేష్, నందిని పాల్గొన్నారు.

## బి.తాళ్లవలసలో శరవేగంగా నిర్మితమవుతున్న దుర్గాదేవి ఆలయం

పద్మనాభం, మార్చి 26, ప్రభాతవార్త



మండలంలో బి.తాళ్ల వలస గ్రామంలో కొలువు దీరిన దుర్గమ్మతల్లి నూతన ఆల యం నిర్మాణపనులు శరవే గంగా జరుగు తున్నాయి. ఇదే గ్రామాని కి చెందిన చందకవారి కుటుంబాల ఆర్థిక సాయం సుమారు ముప్పై లక్షల రూపాయ లతో ఈ ఆలయం నిర్మాణ పనులను చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ చందక శ్రీను అన్నారు. ఏప్రిల్ నెలాఖరకి ఈ ఆలయం పూర్తవుతుందని ఆయన అన్నారు. మేనెలలో ఆలయం ప్రారంభం, విగ్రహప్రతిష్ఠ జరుగుతాయన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలి

అనకాపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

ఈనెల 28 నుండి వచ్చే నెల 27వ తేదివరకు జరిగే నూకాం బిక అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీల నాగ శ్రీను విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ నెల 28 న అమ్మవారి జాతర, 29న కొత్త అమావాస్య ఉత్సవం, 30న ఉగాదితో పాటు నెల రోజులు (ఏప్రిల్ 27 వరకు) ఉత్సవాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆలయాన్ని ఇప్పటికే తాటాకు పందిళ్ళతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆలయానికి రంగులు వేయటం జరిగిందన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించటం పూర్తయిందని తెలిపారు. స్వాగత ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. నూకాంబిక జాతరను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఉత్సవాలను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్కి )సహాయ సహకారాలతో సూచనలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, మంత్రి అనిత శాసనసభ్యులు విచ్చేస్తారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను మంత్రివర్యులు అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నెలరోజులు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఉత్సవ నిర్వహణ అధికారి శోభారాణి, కార్యనిర్వాహన అధికారి వెంపలి రాంబాబు తదితరులు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలీస్ పికెట్ తో పాటు మెడికల్ క్యాంపు ఆలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలను ఇప్పటికే మెరుగుపరచడం జరిగిందన్నారు. ఆక్రమణలను తొలగించటం జరుగుతుందన్నారు. ధర్మకర్తలు రవికుమార్, సతీష్, ఆనంద్, కాండ్రేగుల జగ్గారావు, మారిశెట్టి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.



## భూ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ఆనందపురం, మార్చి 26, ప్రభాతవార్త

అనందపురం మండలంలోని కుసులువాడ గ్రామంలో బుధవారం రీసర్వే పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు రీ సర్వే వలన కలిగే ప్రయోజనాలు గురించి అధికారులు వివరించారు. రీ సర్వే జరిగే సమయంలో రైతులు తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు. వారసత్వ, కొనుగోలు భూములు, బహుమతి రూపంలో ఉన్న భూములను కొలిచి రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు. రైతులు పాల్గొని గ్రామ సభలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అధికారులు దృష్టికి తీసుకొని వచ్చి నివృత్తి చేసుకున్నారు. రీసర్వేలో పాల్గొనే రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ పి. శ్యామ్ ప్రసాద్, డివిజనల్ సర్వే అధికారి కొండలరావు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, మండల సర్వేయర్ అప్పన్న, సర్పంచ్ మహంతి వెంకట లక్ష్మి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ఫిట్ పరీక్షతో కొలొరెక్టెల్ క్యాన్సర్‌కు చెక్

### కోల్ఫిట్ విభాగం ప్రారంభోత్సవంలో డా.సుమన్‌దాస్



ఆరిలోవ, మార్చి 26, ప్రభాతవార్త

కొలొరెక్టల్ క్యాన్సర్ (పెద్దపేగు క్యాన్సర్)ను ముందుగా గుర్తించి, నివారించాలనే దృఢ సంకల్పం తో అత్యాధునిక కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కోల్ పిట్ పరీక్ష విభాగం ఆరిలోవ హెల్త్ సిటీ లో వున్న అపోలో అస్పత్రిలో బుధవారం ప్రారంభించారు. ముందుగానే వ్యాధిని గుర్తించే ఈ పరీక్ష వల్ల రోగి కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం నుంచి బయటపడడానికి వీలుంటుందని, సకాలంలో చికిత్స అందించటం ద్వారా మెరుగైన ఫలితాలను పొందవచ్చని అపోలో వైద్య నిపుణులు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సుమన్ దాస్ మాట్లాడుతూ "కొలొరెక్టల్ ఫిట్ మరియు కొలొనోస్కోపీతో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా, ప్రీక్యాన్సర్ పాలిప్లను గుర్తించి, అవి క్యాన్సర్‌గా మారక ముందే తొలగించగలమన్నారు. 45-75 సంవత్సరాల వయస్సు వారు జాగ్రత అవసర మన్నారు.అపోలో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ వెంట్రపాటి ప్రదీప్ మాట్లాడుతూ అధునాతన వైద్య నైపుణ్యం, రోగనిర్ధారణ సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా, ముందస్తు గుర్తింపు, సకాలంలో వైద్యం ద్వారా అనేక ప్రాణాలను కాపాడగలమని అన్నారు. కోల్ఫిట్ కార్యక్రమం, స్క్రీనింగ్ ప్యాకేజీలు, అపాయింట్మెంట్ల ఇతర సందేహాల కోసం 7799333582కు సంప్రదించలని తెలిపారు.

## ఎమ్మెల్యే వెలగపూడిని కలిసిన కెల్లా సునీత సత్యనారాయణ



ఆరిలోవ, మార్చి 26, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ కండువా ధరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబును కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు అందజేసి సాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చూస్తానని అన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి పై అవిశ్వాస తీర్మానం..

### 19 మంది వైసీపీ కౌన్సిలర్లు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానం నోటీసును కమిషనర్ అందజేసిన కౌన్సిలర్లు...

ఎలమంచిలి, మార్చి26, ప్రభాతవార్త:



ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామాకుమారిపై బుధ వారం 19 మంది కౌన్సిలర్లు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానం నోటీసును కమి షనర్‌కు అందజేశారు. 2021 ఫిబ్రవరి నెలలో జరిగిన మున్సిపల్ ఎలక్షన్ల లో మొత్తం 25 స్థానాలు గాను వైసిపి పార్టీ చెందిన 23 మంది కౌన్సిలర్లు, ఒకరు ఇండిపెండెంట్, ఒకరు తెలుగుదేశం పార్టీ చెందిన అభ్యర్థి గెలుపొందారు, వీరిలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా పిల్లా రమాకుమారి బాధ్యతలు అనంతరం 2024 ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో పిల్లా రామా కుమారి వైసిపికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. దీనిపై వైసీపీ అధిష్టానం మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారిపై అవిశ్వాస తీర్మానం చేయవలసిందిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజును ఆదేశించారు. దీనిపై బుధవారం కౌన్సిలర్లతో యూవీ రమణమూర్తి రాజు తన కార్యాలయంలో సమావేశమై చర్చించి అనంతరం 19 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన అవిశ్వాస తీర్మానం నోటీసును కలెక్టర్ కార్యాలయంలోనూ, ఆర్డీవో కార్యాలయం లోనూ, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజుకు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త మాట్లాడుతూ పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అవిశ్వాస తీర్మాన నోటీసులు ఇచ్చామని తెలిపారు. వైయస్ఆర్సీపీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ న్యాయ చట్ట అభ్యసంతో ఉద్యోగ అవకాశాలు

### అనుగుణంగా విద్యా విధాన రూపకల్పన అభివృద్ధి చెందుతున్న దృశ్యాలపై అవగాహన

సబ్బవరం, మార్చి 26, ప్రభాతవార్త



సబ్బవరం మండలంలో గల దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ (డిఎస్ఎన్ ఎల్‌యు) లోని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ లా అండ్ అలైడ్ డిసిప్లిన్స్ (సిఐఎల్ఏడి) "అంత ర్జాతీయ చట్టంలో నూతన ధోరణులు, ఉద్యోగ అవకాశాలు అనే అంశం మీద న్యాయ నిష్ణాతులు, పరిశోధకులు, విద్యార్థులను ఒకచోట చేర్చి అంతర్జాతీయ న్యాయ చట్ట అభ్యస ముతో ఉద్యోగ అవకాశాలు, విద్యా విధాన రూప కల్పన అభివృద్ధి చెందుతున్న దృశ్యాన్ని చర్చించింది.ప్రపంచీకరణలో న్యాయసాధనను పునర్నిర్మిస్తు న్నందున, ఈ వర్క్‌షాప్ అంతర్జాతీయ న్యాయ రంగంలో నిపుణులకు అవకాశాలు, సవాళ్లు మరియు భవిష్యత్తు అవకాశాల, సమగ్ర అవలోకనాన్నిఅందించడానికి ప్రయత్నించింది.ప్రారంభ సెషన్ డిఎస్ఎన్ ఎల్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) డి.సూర్య ప్రకాశరావు స్వాగత ప్రసంగం తోప్రారంభమైంది. ప్రపంచీకరణతో ఇంటర్నేషనల్ లా మీద తర్ఫీదు పొందిన అనేక అవకాశాలు ఉన్నాయని, అందుకే ఇంటర్నేషనల్ లా మీద యూనివర్సిటీలో ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసి అధ్యయనం చేస్తున్నామని, విద్యార్థులు ఇంటర్నేషనల్ లాను ఒక అవకాశంగా తీసుకుని ఎదగాలని తెలిపారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవాలోని ఇంటర్నేషనల్లాయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) ఆర్. వెంకట్రావు అంతర్జాతీయ, దేశీయ చట్టాల అధ్యయనం ఎలా అవకాశాలను సృష్టిస్తుందో వివరిస్తూ, జాతీయ న్యాయ పరిశోధనలో ఒకప్పుడు విశాఖపట్నం దేశంలోనే ప్రముఖంగా ఉండేదని ఆ వారసత్వాన్ని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయంకొనసాగించాలని ఆకాంక్షిస్తూ, ప్రపంచీకరణ తో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిందని, దానిఅనుగుణంగా ఇంటర్నేషనల్ లా కూడా ఎంతో అవసరం గా మారిందని, దేశాల మధ్య వివాదాలే కదుండా ఒక దేశ పౌరసత్వం కలిగిన వ్యక్తులు మరోదేశం లోని వ్యక్తులతో చేసే, కలిగి ఉండే వివిధ రకాల సంబంధాలు మేద లావాదేవీలకు సంబంధించిన వివాదాల పరిష్కరించే అంశంలో అనేక ఉద్యగాఅవకాశాలుఉన్నయని తెలిపారు. ఎదిగేందుకు ఆకాశమే హద్దు అన్నట్లుగా ప్రపంచీకరణతోఇంటర్నేషనల్ లా ఎంచుకున్న వారికి కూడా అదే విధంగా ఉన్నాయని తెలిపారు. మరో అతిథిగా విచ్చేసిన విదేశాంగ మంత్రిత్వ శాఖలో చట్టపరమైన మరియు ఒప్పందాలు విభాగం డైరెక్టర్ డా. ఎడ్ల ఉమాశంకర్ మాట్లాడుతూ వివిధ దేశాలతో రకరకాల ఒడంబడిక లలో జరిగే ఒప్పందాల తయారీలో ఉద్భవిస్తున్న ధోరణులు అందులో ఉండేఅవకాశాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం యొక్క చివరి ప్రపంచ న్యాయ సంస్థలలో ఉపాధి మార్గాలు, అంతర్జాతీయ దౌత్యం, మధ్యవర్తిత్వంలో విద్యార్థులు, నిపుణులకు సహాయపడటానికి రూపొందించబడిన ఒక సావనీర్ ఐన సిఐఎల్ఏడి గైడ్ ఆన్ కెరీర్స్ ఇన్ ఇంటర్నేషనల్ లా విడుదల చేశారు.ఈ కార్యక్రములో రిజిస్ట్రార్ డా.విశ్వ చంద్రనాథ్ మాదాసు, సిఐఎల్ఏడి సెంటర్ కన్వీనర్ డా.సిహెచ్. లక్ష్మి, సిఐఎల్ఏడి అధ్యాపక సభ్యులు- డా.నీలిమా బి.డాక్టర్ ఎస్. కిరణ్ కుమారి, షెర్లీ హెప్సిబా, గాలి పరివర్తన, విద్యార్థి సభ్యులు, అధ్యాపక సభ్యులు, డిఎస్ఎన్ఎల్‌యులో నమోదైన ఇతరలు పాల్గొనేవారు, అంతర్జాతీయంగా, దేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల నుంచి సుమారు నాలుగు వందల మంది హాజరైనారు.

## ముగిసిన పోషన్- భీ, పడాయి -భీ శిక్షణ

గొలుగొండ, మార్చి 26, ప్రభాతవార్త



జోగుంపేట హైస్కూల్లో గత మూడు రోజులుగా అంగన్వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. మూడు రోజులు పాటు సిడిపిఓ శ్రీ గౌరీ ఆధ్వర్యంలో పోషణ్ భీ- పడాయి బిపై అవగాహన కల్పించారు చివరి రోజు కౌమార దశలో ఉన్న బాలిక నుంచి గర్భిటీగా, బాలింతగా, బిడ్డకు అన్ని దశల్లో పౌష్టికాహారం అందించే విధానం, ఆరోగ్య పరీక్షలు నిర్వహణపై కూడా అవగాహన కల్పించారు. పుట్టిన దగ్గర నుంచి 5 సం.ల పిల్లలు ఎదుగుదల పోషక విలువలు పెంపొందిస్తాయని అన్నారు. దివ్యాంగులను గుర్తించి మెరుగైన సౌకర్యాలు ఓనరులను సమకూర్చాల న్నారు. తద్వారా వాళ్ళు దైనందిన జీవితంలో ముందుకు వెళ్ళడానికి దోహాదపడుతుందని అన్నారు. అన్ని విధానాల్లో ఈ మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. ఆర్‌బిఎస్ కె రాష్ట్రా బాల స్వష్ట్య కార్యక్రమం ద్వారా వైకల్యాన్ని గుర్తించి వాళ్ళని సరైనా చికిత్స చేయించవచ్చు అంగన్వాడి కేంద్రాల్లో తోటి పిల్లలతో దివ్యాంగ పిల్లలు కలిసి ఉండేలా చూడాలన్నారు. చూడటం వినడం, మాట్లాడటం ద్వారా వాళ్ళ దైనందిన జీవితంలో మార్పు తీసుకు రావచ్చు ఉన్నారు. బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, సూపర్వైజర్లు సత్య శ్రీ, సత్యవతి, అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## తప్పిపోయిన విద్యార్థిని ఛేదించిన పోలీసులు

మాకవరపాలెం, మార్చి 26, ప్రభాతవార్త



తామరం కృపా కమల్ హై స్కూల్ (ఇమ్మానియేలు) పాఠశాల నుంచి నాలుగు రోజు క్రితం తప్పిపోయిన విద్యార్థిని గుర్తించి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు మాకవర పాలెం ఎస్సై పి.దామోదర నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేక రులకు అందించిన సమాచారం మేరకు మార్చి 22వ తేదీ మధ్యాహ్నం కృపా కమల్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న హర్షితేజ(14) పాఠశాల యాజమాన్యాలు తెలియ కుండా పరారయ్యాడు. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సీపట్నం రోడ్‌లో ఇన్స్పెక్టర్ ఆదేశాలతో మూడు పోలీసు బృందాలు వేరువేరుగా వివిధ ప్రాంతాల్లో విచారణ చేసినట్లు తెలిపారు. ఎట్టకేలకు 26వ తేదీ బుధవారం విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ ప్రాంతంలో విద్యార్థి హర్షి తేజను గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు గుర్తించిన విద్యార్థిని తీసుకొచ్చి మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో విద్యార్థి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## చోరీ జరిగిన 12 గంటల్లో చోరీ సొత్తు స్వాధీనం

చోడవరం, మార్చి 26, ప్రభాతవార్త:



చోడవరం పంచాయతీ పరిధిలో జరిగిన ఒక చోరీ సంఘటన 12 గంటల్లోనే చేదించి చోరి సొత్తు పోలీ సులు స్వాధీన పరుచుకున్నారు. వివరాలు పరిశీలిస్తే చోడవరం మండలం పిఎస్ పేట గ్రామానికి చెందిన కొల్లి లక్ష్మి ఈనెల 25న ఉదయం 8 గంటల సమ యంలో తన ఇంటికి తాళాలు వేసుకొని పొలంలోకి వెళ్లి తిరిగి ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసేసరికి తన ఇంట్లో పెట్టిన 2 పేటల బంగారు పుస్తులతాడు (3 తులాలు), నల్లపూసల దండ (2½ తులాలు) మొత్తం 5½ తులాల బంగారు వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై బి నాగకార్తిక్ కేసు నమోదు చేసి, పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ వారి సహాయంతో దర్యాప్తు చేస్తుండగా, ఈ చోరి చేసిన వారు పోలీస్ వారికి భయపడి సదరు వస్తువులను తెచ్చి పిర్యాది ఇంటిలో పడవేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కేసు నమోదు చోసిన 12 గంట్లాలోనే చోరీ సొత్తును స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం

ఎలమంచిలి, మార్చి 26, ప్రభాతవార్త



పట్టణములోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎలమంచిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకా పల్లి జిల్లా ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు పి శ్రీమాన్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ ఆడారి గంగాధర్, సీనియర్ పాత్రికేయులు ఆర్ చిట్టిబాబు, డి సుబ్బరాజు, డి రమణ, సిహెచ్ సంతోష్ కుమార్, నాయుడు, చిన్నాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOSTI RAVINAINI W/O UDAY HARISH PILLA previously called PILLA RAVINAINI R/O 9-42-2/6, BALAJI NAGAR, SIRIPURAM, VIZAG now changed my name from PILLA RAVINAINI to KOSTI RAVINAINI Henceforth I will be called as KOSTI RAVINAINI for all purposes.
(Ro.No.48066)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పురిటిపెంట వేలంపాట వాయిదా



గజపతినగరం మార్చి 26 ప్రభాతవార్త :

పురిటిపెంట గ్రామపంచాయతీ రోజువారి మార్కెట్ వేలంపాట వాయిదా పడింది. బుధవారం సర్పంచ్ విజయలక్ష్మి ,ఉప సర్పంచ్ మండల సురేష్ సమక్షంలో కార్యదర్శి శ్రీనివాసు రోజువారి మార్కెట్ వేలంపాట నిర్వహించారు. ఆరుగురు పాటదారులు పాటలో పాల్గొన్నారు. నిర్ణయించిన ధర 2,20,000 రూపాయలు కాగా, పాటదారుడు తాడ్డి పైడ్రాజు రెండు లక్షల వరకు వేలం పాట పాడారు. నిర్ణయించిన ధర కన్నా తక్కువ కావడంతో అధికారులు వేలంపాటను ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు.

## గ్యాస్‌పై అదనపు వసూళ్ళతో వినియోగదా

బలిజిపేట, మార్చి 26 ప్రభతవార్త :



మండల కేంద్రంలో గల ఈశ్వర హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ సంస్థ గ్యాస్ బండపై 30 రూపాయలు నుండి 50 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు గ్యాస్ వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ డీలర్లు వినియోగదారుల డెలివరీ చార్జీలు పేరుతో దోచుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీ నుండి ఐదు కిలోమీటర్ల దూరం లోపల ఎలాంటి చార్జీలు వసూలు చేయకూడదన్న నియమం ఉన్నప్పటికీ అదనపు చార్జీ వసూలు చేస్తున్నారని తెలిపారు ఐదు కిలోమీటర్ల దూరం నుండి 15 కిలోమీటర్ల దూరం లోపల 20 రూపాయలు 15 కిలోమీటర్ల దూరం ఎక్కువైతే 30 రూపాయలు గ్యాస్ బండకు అదనముగా వసూలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలు ఉన్నప్పటికీ మండలములో ఐదు కిలోమీటర్ల దూరం పరిధిలో ఉన్న గ్రామాలు పలగల బలిజిపేట చిలకలపల్లి నారాయణపురం మిత్తి వలస పెద పెంకి తుమరాడ, గంగాపురం, చెల్లింపేట గ్రామాలలో అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు వ్యక్తపరుస్తున్నారు సంబంధించిన అధికారులు స్పందించి వినియోదారులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.

## బేబీనాయన ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

బొబ్బిలి, మార్చి 26 ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీనాయన) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, బొబ్బిలిలోని రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రాంగారావు కళాశాల సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాయి. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధికల్పనలో భాగంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పీ.జీ.లలో ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి బొబ్బిలిలోని రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు కళాశాలలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తారు. 18 నుండి 20 బహుళ జాతి కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళాలో ఆ యా కంపెనీల ప్రతినిధులు అర్హత కలిగిన అభ్యర్థులను వారి వారి కంపెనీలలో ఎంపిక చేసుకుంటారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను వెబ్ సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. అంతేకాకుండా అడ్మిట్ కార్డు, రెస్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, ఒక జత జెరాక్స్‌తో పాటు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళాకు హాజరు కావాలి. మరిన్ని వివరములకు ఫోన్ నెంబర్ 7286042743 లేదా టోల్ ఫ్రీ 9988853335ని సంప్రదించవచ్చు.

## పంటకు తగ్గ ఫలితం దక్కాలి

గరుగుబిల్లి, మార్చి 26 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ సహకారంతో రైన్ ఫారెస్ట్ అలియన్స్ నిర్వహణలో, జట్టు సంస్థ పర్యవేక్షణలో మామిడి, జీడి మరియు పసుపు పంటలకు రైన్ ఫారెస్ట్ అలియన్స్ సర్టిఫికేషన్ చేయు విధానంపై మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతు సాధికార సంస్థ సిలబస్ డెవలప్‌మెంటు సీనియర్ కన్సల్టెంట్, జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు ముఖ్య సలహాదారు అయిన డాక్టర్ డి పారినాయుడు అధ్యక్షతన తోటపల్లిలో గల జట్టు ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన మూడురోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా నీల్ కాంత్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం మండలంలో జీవ ప్రాజెక్ట్ పరిధిలోని 28 గ్రామాలలో ఉన్న ఆది తల్లి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ రైతులు తమ పండించే పంటలు ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ చేసుకోడానికి అనువుగా రైన్ ఫారెస్ట్ అలయన్స్ దృవీకరణను ఎఫ్ .పి. ఓ ద్వారా చేపట్టే అవకాశం రావడం రైతులకు శుభపరిణామమని తెలిపారు. ఒక వ్యక్తి చదువును నిర్ణయించేది సర్టిఫికెట్ అయితే, అదేవిధంగా రైతులు పండించే పంట ఉత్పత్తుల నాణ్యతను, అందులోని రసాయన అవశేషాల స్థాయిని నిర్ణయించేది పంటల ద్రువీకరణ ఆధారంగా వాటి అమ్మకాలు, వినియోగం ఆధారపడి ఉంటుంద న్నారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ..జిల్లా ప్రకృతి.. ..వ్యవసాయ.. ..ప్రబంధకులు.. ..(డి.పి.యం).. మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు వ్యవసాయం చేయడం పెను భారంగా భావిస్తున్న తరుణంలో పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గడం ,పండిన పంటలకు మార్కెట్లో ధర అనుకూలంగా లేకపోవడం, వ్యవసాయంలో కూలీల లభ్యత తగ్గడం మరియు పెట్టుబడులు పెరగడం వలన రైతులకు వ్యవసాయంపై ఆసక్తి సన్నగిల్లేలా చేస్తోందని, అటువంటి పరిస్థితులు మెరుగుపరుచుకోవడానికి పండించిన పంటలను సర్టిఫికెట్ చేయడం ద్వారా తగిన లాభాలను అందుకుని అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. . జీడి, మామిడి పంటలలో సస్యరక్షణ చర్యలు, ఆదిక దిగుబడులు సాధించడంపై వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైన్ ఫారెస్ట్ అలయన్స్ సర్టిఫికేషన్ కాన్సలైంట్ల బృందం నేపా, శ్రీధర్, రోజా చంద్, జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజ్, బడినుండి పొలం బడికి కన్సల్టెంట్ టి. శివాజీ,ఏపీసీఎన్ఎఫ్ ఎం.ఎం.ఎల్ గణేష్ శరత్ చంద్ర, జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. ప్రబోధ్, అధితల్లి సీఈఓ పెకాపు మురళీ, డైరెక్టర్లు సీతారాం, ప్రసాద్,గౌరీశంకర్, మిన్నారావు, భీమారావు, కొండబారిడి లాండ్ స్కేప్ కో ఆర్డినేటర్ మణికుమార్, జట్టు సిబ్బంది, మా తోట రైతులు పాల్గొనడం జరిగిందన్నారు.

## యువత క్రీడా నైపుణ్యతను వెలికి తీయాలి డిఎస్పి రాంబాబు

కురుపాం, మార్చి 26 ప్రభాతవార్త :



యువత క్రీడా నైపుణ్యతను వెలికి తీసి తమ సత్తాను చాటి చెప్పాలని పాలకొండ డివిజన్ డిఎస్పి రాంబాబు అన్నారు. బుధవారం కురుపాం మండలం నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ధర్మ లక్ష్మీపురంలో జరిగిన క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ టోర్నమెంట్స్ నీరకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత నైపుణ్యత కలిగి ఉంటుందని ఆ నైపుణ్యతను క్రీడల ద్వారా వెలికి తీయాలని ఆయన అన్నారు .తనకి ప్రాంతము సుపరిచితమని ఆయన పేర్కొన్నారు.గెలుపొందిన వారికి మొదట బహుమతి పదివేల రూపాయలు తో సహా సర్టిఫికెట్ ఇవ్వబడునుని, అలాగే రెండో బహుమతి గెలుపొందిన వారికి ఐదు వేల రూపాయలు అవార్డును అందజేయన్నట్లు ఆయన తెలిపారు.క్రీడల్లో పాల్గున్నా యువత స్నేహపూర్వకంగా ఆడి గెలుపొందలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి గుమ్మలక్ష్మిపురం , నీలకంఠాపురం, జిఎం వలస సబ్ ఇన్స్పెక్టర్లు ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారులు ఫిర్యాదులు పరిశీలన

మక్కువ మార్చి 26 ప్రభాతవార్త:



ఇటీవల సి జి ఆర్ ఎఫ్ సాలూరు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను వెరిఫికేషన్ బుధవారం మండల విద్యుత్ శాఖ ఏఈ జి జోగి నాయుడు చేశారు. పెదగాసిల గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ఎస్టిమేట్లు తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అదే గ్రామంలో ఉన్న మదర్ ట్రాన్స్ఫార్మర్ స్ట్రక్చర్ పూర్తిగా దెబ్బతిన్న కారణంగా స్ట్రక్చర్ స్థానంలో ప్లింట్ ను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మరో వ్యవసాయ విద్యుత్తు లైను పైన వచ్చిన ఫిర్యాదుకు స్థానిక లైన్మెన్ శ్రీనివాస్ కు స్కెచ్ రెడీ చేసి ఇష్టమేట్లు వేసున్నట్లు ఆయన తెలిపారు.

### పి ఆర్ ఏ ఈ దృష్టిలో పెడతాం:

ఇటీవల గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టిన నేపథ్యంలో విద్యుత్ స్తంభం మార్చకుండానే రోడ్డు వేయడం జరిగింది. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చడానికి సంబంధిత అధికారికి షిఫ్టింగ్ చార్జ్ కట్టవలసింది ఇంటిమేషన్ కాపీ అందజేస్తామని ఆయన ఇచ్చిన నివేదికపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎల్ఎం గౌరీ శంకర్, సిబ్బంది అప్పారావు, తిరుపతి పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజా వేదికలో వైసిపి, టిడిపి బాహిబహీ



గుర్ల, మార్చి 26 ప్రభాతవార్త

సామాజిక తనిఖీ ప్రజా ప్రజా వేదికలో వైసిపి తెదేపా పార్టీ కార్యకర్తలు మధ్య గందరగోళం చోటుచేసుకుంది. జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఉదయం 11 గంటలు మొదలైన కార్యక్రమం అర్ధరాత్రి 12 వరకు కొనసాగింది. జిల్లా ఉపాధి హామీ దుమా ప్రాజెక్టు అధికారి శారదా దేవి మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 42 గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై 9 మంది సిబ్బందితో సోషల్ ఆడిట్ నిర్వహించారు.గ్రామ స్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసి అక్కడ నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు మళ్ళీ మండల స్థాయిలో సోషల్ ఆడిట్ వాటిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అచ్యుతాపుర,పెనుబర్తి,తాటిపూడి జమ్మూ ,కొండగంద్రేడు,గూడెం,జమ్ముపేట, చింతల పేట తదితర19 గ్రామాలకు సంబంధించి జరిగిన సామాజిక తనిఖీ నివేదిక వచ్చేసరికి ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు జరిగాయనిఫిర్యాదు లు రావడంతో గ్రామస్థాయిలో నాయకులు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.ముఖ్యంగా19 గ్రామాలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ లు సంబంధించి ఆ గ్రామాల తెదేపా, వైసిపి కార్యకర్తలు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకోవడం తో గందరగోళం నెలకొనడంతో అర్ధరాత్రి వరకు సామాజిక తనిఖీ నిర్వహించవలసి వచ్చింది. దీంతో ఆరోపణలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో మరల ఎంక్వయిరీ కి ఆదేశించినట్లు తెలుస్తుంది. మండల స్థాయిలో జిల్లాలో కల్లా అత్యధిక పనులు గుర్ల మండలం జరిగాయని తెలిపారు.1645 పనులుగాను 31 కోటి దాటి వ్యయం చేసినట్లు తెలిపారు.జిల్లాలో అత్యధికంగా పనులు మండలంలో జరిగాయని తెలిపారు. గ్రామస్థాయిలో సక్రమంగా వేతనదారులకు పనులు కల్పించడం విఫలమయ్యారని ఆమె అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరు సక్రమంగా లేదని సోకేస్ నోటీసులు జారీ చేస్తామని అన్నారు చాలా వరకు మొక్కలు రోడ్లు తదితర వాటిపై చేసిన పనులు తోపాటు సక్రమంగా లేవని తెలిసింది. ఎస్సీ ఎస్టీ దివ్యాంగులకు పూర్తి స్థాయిలో పనులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రికార్డులు పనితీరు పండ్లు సక్రమంగా కల్పించకపోతే అందరిపై చర్యలు తప్పవన్నారు అదేవిధంగా గ్రామస్థాయిలో మచ్చర్లు దిద్దుబాట్లు జరిగినట్లు తెలిపారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లు వలస వెళ్లిన వారి పేర్లు తో పనులు కల్పించినట్లు తెలిపారు.పూర్తిస్థాయి దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమాలు ఏపీవో కామేశ్వరరావు సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి లక్ష్మణరావు ఎంపీడీవో శేషు ఏపీడి పద్మజ ఉపాధి హామీ ఎపిడి విజిలెన్స్ అధికారి శ్రీనివాసు అధికారులు జడ్పిటిసి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కుల విధివిధానాలపై అవగాహన కల్పించిన డిఎస్పీ

గరివిడి, మార్చి 26 ప్రభాతవార్త



మానవహక్కుల కు సంభందించిన విధివిధానాలు పై చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు చీపురుపల్లి సర్కిల్ పరిధిలో గల పోలీసు అధికారులు కి అవగాహన కల్పించారు. హ్యూమన్ రైట్స్ అమలు చేసే విధానం,పోలీసులు పాటిం చాల్సిన విధివిధానాలు వాటిపై ఉండే చట్టాలుకి సంభందించిన పలు అంశాలను వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు స్థానికంగా ఒక కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర రావు, చీపురుపల్లి, గరివిడి, బుదరాయవలస, గుర్ల ఎస్ ఐ లు ఎల్.దామోదర్, బి.లోకేశ్వర రావు, జె. లోకేష్, పి.నారాయణ రావు లు పాల్గొన్నారు.

## తవ్వి వదిలేశారు.. ఎన్నాళ్ళీ రహదారి కష్టాలు..

చీపురుపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :



కొత్తగా రోడ్డు వేస్తాం అంటూ బాగా ఉన్న రహదారిని తవ్వేసి వదిలేయడంతో ఆ రోడ్డుపైన ప్రయాణం చేయలేక నానా అవస్థలు పడుతున్నామంటూ చీపురుపల్లి మండలంలోని ఎలకల పేట, నాగంపేట, రావివలస, గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో బళ్ళు నడుపుకోవడానికి అనుకూలంగా ఉన్న తారు రోడ్డుని కొత్త రోడ్డు వేస్తామంటూ తవ్వే వదిలేయడంతో ప్రస్తుతం ఆ రహదారి గుండా ఖాళీ బాటను కూడా నలబల లేక అవస్థలు పడుతున్నామంటూ ఆయా గ్రామస్తుల ప్రజలు వాపోతున్నారు. చీపురుపల్లి శ్రీకాకుళం ప్రధాన రహదారిగా అనుకుని రావివలస నాగంపేట ఎలకల పేట గ్రామాల మధ్య నుండి గతంలో తారు రోడ్లను నిర్మించారు. వాటిని మరమ్మత్తుల పేరుతో శుభ్రంగా ఉన్న రోడ్లను తవ్వి వదిలేసి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్కరూ కనీసం పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు నడపలేక కనీసం ఆ రహదారి పైన నడవలేక ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు వాపోయారు. పలుమార్లు అధికారులు పాలకుల దృష్టికి తమ రహదారి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ కనీసం ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రహదారి వినియోగిస్తూ ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఆ రహదారిపై ప్రయాణించేటప్పుడు నిత్యం నరకం అనుభవించడంతోపాటు తమ వాహనాలు కూడా మరమ్మతులు గురవుతున్నాయంటూ పలు వాహన చోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు దృష్టి సారించి తమ గ్రామాల రహదారి సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## పిల్లలు పోషణ విద్యపై శిక్షణ ముగింపు

పాచిపెంట, మార్చి 26 ప్రభాతవార్త :



పాచిపెంట జూనియర్ కళాశాలలో మూడు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తల కు పిల్లలు పోషణ విద్య శిక్షణ పై కార్యక్రమం బుధవారంతో ముగింపు జరిగింది. శిక్షణా కార్యక్రమంలో సిడిపిఓ బి అనంతలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని పిల్లలకు పిల్లలు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇందిరా రాజి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషపై ఉచిత శిక్షణ

నెల్లిమర్ల,మార్చి 26 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర యంలో నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు స్కిల్‌బీ సంస థ ప్రతినిధి ఉజ్వల్ వెల్లడించారు. నెల్లిమర్లలోని మిమ్స్ నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్, ఎంఎస్‌సి నర్సింగ్ జిఎన్ఎం విద్యార్థులకు ఇందుకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ సహకారంతో ఎనిమిది నెలల శిక్షణ అనంతరం జర్మనీలో 2.5 లక్షల నుంచి 3.5 లక్షలు రూపాయిలు జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని, వీసా, ప్రయాణ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ఉద్యోగాలు చేయాలనుకున్న వారికి వసతి,ఆరోగ్య భీమా,పింఛన్లు సదుపాయా లు కల్పిస్తామని జర్మనీ ప్రతినిధి విక్టోరియా తెలిపారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి.వేణుగోపాల్,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిఆర్ షమ్‌షీర్ బేగం, జిల్లా స్కిల్ డెవెలప్‌మెంటు అధికారి జి.ప్రశాంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగటానికి నీరు లేదు.. రాత్రయితే వీధిలైటు లేదు

సాలూరు, మార్చి 26 ప్రభాతవార్త

సాలూరు మండలం డెన్స్ రాయి గ్రామంలో గత మూడు నెలలుగా తాగునీటి మోటారు పాడైన కారణంగా మంచి నీటి కోసం గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాగే గ్రామంలో వీధి లైట్లు లేకపోవడంతో చీకట్లో గ్రామం ఉంటుందని ఆవేదన చెబుతున్నారు. అది తెలు సుకొని సిపిఎం పార్టీ నాయకులు ప్రజా చైతన్యయాత్ర లో భాగంగా బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎన్. వై. నాయుడు మాట్లాడుతు ఈ గ్రామంలో వాటర్ పైలెట్ మోటారు చేడిపపోయినా పట్టించుకునే నాథుడు లేక గిరిజనులు పాడుబడిన నూతినుండి కలుషిత నీటితో అవసరాలు తీర్చుకుంటున్నారన్నారు. వేసవిలో గిరిజన గ్రామాలు నీరు విద్యుత్ సమస్యలు అధికారులు పట్టిం చుకోవడంలేదని విమర్శించారు. అలాగే కలెక్టర్ సమీక్ష లుజరిపి తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి మర్రి శ్రీను , లహరి, చిన్న,లుబ్బు, కుర్ర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## చిన్న శ్రీనుని పరామర్శించిన ప్రముఖులు

విజయనగరం, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ని బుధవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఆయన కుమారుడు ప్రణీత్ మరణం పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియచేశారు. పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు,రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, ఇందుకూరి రఘురాజు,పి.సురేష్ బాబు, ఏపీ పర్యాటక శాఖ డైరెక్టర్ సుధారాణి, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మితో పాటు ఉత్తరాంధ్రా పరిధిలోని పలువురు కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రణీత్‌కు నివాళులు అర్పించి అనంతరం చిన్న శ్రీనును పరామర్శించారు.

## ప్రివిలేజ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అదితి

విజయనగరం, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర శాసనసభ ప్రివిలేజ్ కమిటీ తొలి సమావేశం బుధవారం జరిగింది. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా పాల్గొన్న ఈ సమావేశానికి హాజరైన సభ్యులందరికీ వారికి అప్పగించిన శాసనబద్ధమైన కార్య నిర్వహణ చేయాలని సూచించారు.

## పిఎండిఎస్ కిట్లు అందజేత

కొత్తవలస, మార్చి 26 ప్రభాతవార్త :



మండలంలోని , గొల్లలపాలెం గ్రామంలో కొత్తవలస ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పిఎండిఎస్ కిట్లు (ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్) ముందుగా నేలను పచ్చదనంతో కప్పడం, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ (కెఎపి) సర్వే, ప్రకృతి వ్యవసాయం పై మహిళా రైతులకు అవగాహన కల్పించి, ర్యాలీ, గ్రామ సభ లో ఉత్తమ మహిళా రైతులకు గ్రామ సర్పంచ్ నంబారు మంగమ్మ,.. ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ..వెంకటరమణ సన్మానం చేయడం జరిగింది. గ్రామ సభలో ఇంటింటా విత్తనాలు, మడి మడిలో నవధాన్యాలు, చిరుధాన్యాల్లో పిఎండిఎస్ కిట్లు, నువ్వుల్లో పిఎండిఎస్ ఇంటెంటు కిట్లు రైతుల నుండి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఎపిసిఎన్ఎఫ్ పి. కోటిబాబు ఎంటి, బి. శ్యామల ఎల్ 1, ఐ.సి. ఆర్. పి లు భవాని, వాసులక్ష్మి, రాజేశ్వరి, విఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బొత్సపరామర్శ

దత్తిరాజేరు, మార్చి 26 ప్రభాతవార్త :



ఇటీవల పెదమానాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు వాసుదేవ్ పట్నాయక్. మృతి చెందడంతో విషయం తెలుసుకోన్న గజపతినగరం నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బొత్స.అప్పలనర్సయ్య బుధవారం కుటుంబాన్ని పరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మనోధర్యాన్ని కల్పించారు ఆయన వెంట స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు.రౌతురాజేశ్వరి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు సర్పంచ్ గొట్టివాడ దాసు ఎంపిటీసీ కన్నయ్య మాజీ సర్పంచ్ మహదేవ్ ఫణీంద్ర ఉప సర్పంచ్ ఆదినారాయణ కిలుగు కనకరాజు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం కావాలి

### ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల,మార్చి 26 ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు టిడిపి శ్రేణులు సమాయత్తం కావాలని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, ఇఫ్కో జాతీయ డైరెక్టర్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలో బుధవారం టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన పార్టీ నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకులు,బూత్,క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశానికి బంగా ర్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు ప్రతి కార్యకర్త,నాయుకుడు ప్రతిష్టగా తీసుకుని ఇప్పటి నుంచే కష్టించి పనిచేయాలని అన్నారు.టిడిపి అధిష్టానం రూపొందించిన కెఎస్ఎస్ (కుటుంబ సాధికారిత సారథి) వ్యవస్థను పటిష్టంగా నడిపించాలని అన్నారు. పార్టీ పటిష్టానికి కెఎస్ఎస్‌లు క్రియాశీలంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజక వర్గంలోని కార్యకర్తల సమస్యలను అధిష్టానానికి ఎప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతున్నదని అన్నారు. నియోజక వర్గ టిడిపి కి మంచి రోజులు రానున్నాయని అన్నారు. అంత వరకు ఓపిక పట్టాలని అన్నారు.గడచిన ఎన్నికల్లో అధిష్టానం ఆదేశానుసారం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు శ్రమించి పొత్తు ధర్మాన్ని గౌరవించి జనసేన అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించామని ఆయన గుర్తు చేశారు. అయితే ఎన్నికల తర్వాత కార్యకర్తలు, నాయకుల సమస్యల పరిష్కార విషయంలో అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమేనని అన్నారు. గతంలో మనల్ని ఇబ్బందులకు గురిచేసిన వైసిపి నాయకులకే ఇప్పుడు కూడా గౌరవం దక్కుతున్నదని అన్నారు.అధిక సంఖ్యలో టిడిపి ఓట్లతోనే గెలిచాల్ని కనీస ఆలోచన కూడా ఆమెకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు డెంకాడ మాజీ ఎంపీపి కంది చంద్రశేఖర్‌రావు, నెల్లిమర్ల, బోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్,కర్రోతు సత్యం, పల్లె భాస్కరరావు, మహంతి శంకరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ జెడ్‌పిటిసిలు పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాదరావు, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ,టిడిపి ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల రాజశేఖర్, పాణిరాజు, బొంతు వెంకటరమణ,అట్టాడ శ్రీధర్, మహిళా నాయకురాళ్లు చిల్లా పద్మావతి, చీకటి సుహాసిని, కింతాడ కళావతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఉదారత చాటుకున్న శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు



కంచిలి, మార్చి 26 ప్రభాతవార్త

కంచిలి మండలంలోని బీపీ కాలనీలో నివాసం ఉంటున్న రీనా బెహరా ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై దగ్ధమైంది. పేదరికంతో బాధ పడుతున్న రీనా బెహర కుటుంబ సభ్యులకు స్థానిక విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు మరియు యాజమాన్యం 10వేలు రూపాయలు ఆర్థిక చేయూతను అందించారు. ఈ నగదును విద్యార్థులు మరియు పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ ఉమా చేతుల మీదుగా అందజేశారు.

## పెద్దశ్రీరాంపురం బాలికకు ఆర్థిక సహాయం

కంచిలి, మార్చి 26 ప్రభాతవార్త



కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన పులక నక్షత్ర అనే బాలికకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.21,300 ల చెక్కును ప్రభుత్వ విప్, బెందాళం అశోక్ చేతుల మీదుగా అందజేశారు.

## సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్సీ నర్తు



కంచిలి, మార్చి 26 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయినట్లు వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయతో కలిసి నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఇచ్ఛాపురంలో వంశధార బహుద అనుసంధానం కిడ్నీ సమస్యలపై అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒకటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ముఖ్యమంత్రి మాటలు గాల్లో మాటలని, ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ శాసనమండలిలో రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ 90 రోజులుగా నిలిచిపోయిందని రైతులు కల్లాల్లో ధాన్యం నిల్వ ఉంచి అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శాసనమండలిలో ప్రస్తావించడం వలన జిల్లా యంత్రాంగం కదిలి గడచిన రెండు రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 732 మంది రైతులకు వైఎస్సార్ పార్టీ వలన మేలు చేకూరాలని అన్నారు. అధికార పార్టీలో జిల్లా నుంచి ఒక మంత్రిగా, ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికి జిల్లాలో అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. ఐదు సంవత్సరాల వైకాపా పదవీ కాలంలో రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంగా ఆర్థిక ఇబ్బందులు నెలకొన్నప్పటికీ గత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో దాదాపు 800 కోట్లు కిడ్నీ సమస్యలు పరిష్కారం కోసం ఖర్చుపెట్టి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మొదటిసారిగా 10000 పెంచిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చెల్లుతుందని అన్నారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు నిండు సభలో అబద్ధాలు చెప్పడం ప్రజలు గమనిస్తున్నట్లు చెప్పారు. అలాగే సమావేశంలో శ్రీకాకుళం జిల్లాలో గల కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ యూనిట్లు పెంచాల్సిన ఆవశ్యకతను పదివేలు పెన్షన్‌కు మరో ఐదు వేలు కలిపి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొస్తున్న విద్య సంస్కరణలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందులు, గ్రామాల్లో జరుగుతున్న ఆందోళన కౌన్సిల్‌లో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వంశధార నది బహుదానదితో అనుసంధానం చేస్తామని మాయమాటలు చెప్పి ఈ బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు చేయకపోవడం ఇచ్ఛాపురం నియోజకవర్గం కూటమి ప్రభుత్వంకున్న శ్రద్ధ ఏమిటో తెలుస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాసు, పైల దేవదాసురెడ్డి, కంచిలి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

కొత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షులు, తెదేపా నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ డైరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు కేక్ కట్ చేసి మంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ డైరీ డెవలప్‌మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లాకు వన్నెతో పాటు ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారని కీర్తించారు. అనుక్షణం కార్యకర్తల బాగోగుల కోసం ఆలోచించే ఏకైక కార్యకర్తల నాయకుడు మంత్రి అచ్చెన్నాయుడు అని ఆయన గుర్తు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లోఈ్మనారాయణ (తాతబాబు), రేగేటి కన్నయ్యస్వామి, కొయిలాపు సంజీవరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, సర్పంచ్ పుచ్చ అప్పారావు, దారపు రామకృష్ణ, కర్లెమ్మ పంచాయతీ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, సీపాన అశోక్‌కుమార్‌లతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళా కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు.

## సిరిపురం జన్మదిన వేడుకల సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

కొత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు జన్మదిన వేడుకలను స్థానిక మండల బిజెపి అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ మేరకు మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ఎంతో బలోపేతమవుతుందన్నారు. అలాంటి నేత జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ జరగడం ఎంతో సంతోషంగా ఉందని మండల అధ్యక్షులు బూరాడ అన్నారు. అనంతరం వారంతా కేక్ కట్ చేసి పలువురుకు మిఠాయిలు పంచిపెట్టారు. అంతకంటే ముందు సిరిపురం పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో మండల బిజెపి అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, చోడవరపు నరసింహమూర్తి, రేగేటి భాస్కరరావులతో పాటు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5లక్షలతో కాలువ పనులు



రేగిడి, మార్చి 26 ప్రభాతవార్త

మండలం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేష్ ఆధ్వర్యంలో కాలువ పనులు చేపట్టారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఐదు లక్షల రూపాయలు జెడ్పీ నిధులతో తమ గ్రామంలో కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు. తమ ఇబ్బందులు గుర్తించి కాలువ పనులు చేపట్టి త్వరితగతిన కాలువ పనులు నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ వెంకటేష్‌కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## డిజిటల్ అసిస్టెంట్‌ల ఏఎస్ఓ ప్రమోషన్ ఉత్తర్వులు పునరాలోచించాలి

ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త



రాష్ట్రంలోని గ్రామ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్లకు ఇటీవల ఎఎస్ఓగా ప్రమోషన్ కొరకు ఏర్పాటు చేసిన కమిటీ జీఓను వెనక్కి తీసుకున్న సందర్భంగా జీఓను పునరాలోచించి మరల కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని నియోజకవర్గానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్లు యాప్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజుకు వినతిపత్రం అందించారు. వీరిలో దాదాపు 80శాతం బిటెక్, ఎంటెక్, పిహెచ్‌డి, పట్టాలు పొంది, టెక్నికల్‌గా మేధస్సు ఉన్నవారే కనుక వారిని టెక్నికల్ వైపు పదోన్నతి కల్పించాలని కోరారు. సీఎం విజన్ స్వర్ణాంధ్ర 2047 కలల సహకారానికి అన్ని విధాలుగా వారికి అర్హత ఉందని అన్నారు. సీఎంపై డిప్యూటీ సీఎంపై వారికి నమ్మకం ఉందని, వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ సభ్యులు పొల్లాయి అశోక్, పి.జగదీష్, లొల్ల విజయ్, డి.లోకేష్, నీరజ, డి.నవీన్, జయదేవ్, శేషారావు, వెంకటేష్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నీటి నిల్వ కోసం ఫారం ఫాండ్స్ ఏర్పాటు అవసరం : ఏఓ మోహన్‌రావు



ఆముదాలవలస, మార్చి 26 ప్రభాతవార్త

పంట పొలాల్లో నీటి నిల్వ కోసం రైతులు అవసరం మేరకు ఫారం ఫాండ్స్ ఏర్పాటు చేసుకోవాలని ఆముదాలవలస మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. మండలంలో వంజంగి, తోటాడ రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేరుశనగ, నువ్వులు పంటలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ ఫారం ఫాండ్స్ ఏర్పాటు చేసుకుని రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులు ఏపీఎఫ్ఆర్ నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో వీటి నమోదు జరుగుతుందని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఏఈఓ రమణమూర్తి, వీఏఏ జీవనజ్యోతి, రేణుక, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ : తమ్మినేని

ఆముదాలవలస, మార్చి 26 ప్రభాతవార్త



ఆముదాలవలస టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలు మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల నుంచి పలువురు ప్రజలు తమ వినతులను అందజేశారని తెలిపారు. వ్యక్తిగత, ప్రజా సమస్యల కోసం పలువురు ధరఖాస్తులు చేశారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పని చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం దృష్టికి వినతుల ద్వారా తీసుకుని వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు సనపల ఢిల్లేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, మండల అధ్యక్షులు నూక రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు నందివాడ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

ఆముదాలవలస, మార్చి 26 ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయెల్ హత్యకు నిరసనగా ఆముదాలవలస కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేశారు. హత్య కేసులో నిందితులను చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఈనెల 27న సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

వీరఘట్టం, మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. వీరఘట్టం మేజర్ పంచాయతీలో పారిశుధ్యం తాండవిస్తుందని, ఏ వీధిలో కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, దీని వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వారన్నారు. అలాగే 14,315 జనాభా ఉన్న వీరఘట్టానికి నాలుగు లక్షల లీటర్లు నీరు అవసరం ఉంటుందని, అయితే పంచాయతీ మాత్రం కేవలం రెండు లక్షల లీటర్ల నీటిని మాత్రమే సరఫరా చేస్తోందని, దీని వల్ల 64 వీధులు ఉన్న వీరఘట్టం ప్రజలకు తాగునీరు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామని ప్రకటనలు గుప్తిస్తున్నారే తప్ప నేటి వరకు అధికారులు అమలు చేసిన సందర్భాలు లేవని వారన్నారు. ఈ ప్రజాసమస్యలపై 27వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నందున ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి ధర్నాలో పాల్గొనాలని సీపీఎం పార్టీ పిలుపునిచ్చింది.

## సంతబొమ్మాళిలో ఘనంగా మంత్రి అచ్చెన్న జన్మదిన వేడుకలు

సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త



తమ అభిమాన నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు సంతబొమ్మాళిలో బుధవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున శ్రీగోదావరి పోలమ్మ తల్లి, శ్రీపంచముఖాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం పంచి పెట్టుకున్నారు. అలాగే అంట్లవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు, రెడ్డి అప్పన్న, పప్పు కృష్ణారావు, పొన్నాన కామేశ్వరరావు, బడానా రమణమ్మ, శిమ్మ వైకుంఠరావు, కొండాల కొండయ్య, శిమ్మ కృష్ణ పలువురు తెదేపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆశీల్ల 'రాజు'



ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను వీధిగుత్త, బజారుగుత్త ఆశీల్ల వసూళ్లు మొత్తాన్ని ఏకైక వ్యక్తి కొయ్య రాజు దక్కించుకున్నారు. కమిషనర్ ఎన్.రమేష్ ఆశీల్ల వసూళ్లకు వేలం పాటలు నిర్వహించారు. వీధిగుత్త, బజారుగుత్త జీఎస్‌టితో కలిపి 2844980 రూపాయలకు, కమేళా జీఎస్‌టితో కలిపి 192930 రూపాయలకు, కొబ్బరిచెట్లు ఫలసాయం 4100 రూపాయలకు, లైబ్రరీ పాత పేపర్ల అమ్మకం రూ.5500లకు అన్ని వేలం పాటలను కొయ్య రాజు దక్కించుకోవడం విశేషం. ఈ వేలం పాటల్లో మున్సిపల్ మేనేజర్ యాదం అప్పలస్వామి, ఆర్ఐ పటాన మోహనరావు, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవ మైనార్టీ సభ్యులు ప్రత్తి అన్వేష్ కోరారు. ఇటీవల రాజమండ్రిలో ఫాస్టర్ ప్రవీణ్‌కుమార్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. క్రైస్తవ సంఘాలు అనుమాం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మతసామరస్యానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఏలియా, ఫాస్టర్ బిమో, ఫాస్టర్ సుందరరావులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త

మున్సిపాలిటీ రత్తకన్నలో జనారణ్యంలోకి వచ్చిన ఓ జింకను కుక్కలు దాడి చేసి హతమార్చాయి. సుమారు నాలుగేళ్ల వయస్సున్న జింకను కుక్కలు దాడి చేశాయి. కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణంనాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్ రాము, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు బెల్లుపడ పశువైద్యాధికారి కార్యాలయంలో జింకకు పోస్టుమార్టం నిర్వహించి దహనం చేశారు.

## గీతాంజలి స్కూల్ విద్యార్థి నవోదయకు ఎంపిక

జలుమూరు, మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని తిమడాం గీతాంజలి పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి సిమ్మ నంద కిషోర్ నవోదయ స్కూల్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెలమల రామచంద్రరావు తెలిపారు. విద్యార్థికి మెమెంటోస్ అందజేసి కృతజ్ఞతలను ప్రిన్సిపాల్ తెలిపారు. అదే విధంగా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## డిజిటల్ అసిస్టెంట్‌ల ఏఎస్ఓ ప్రమోషన్ ఉత్తర్వులు పునరాలోచించాలి

### సీఎం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తాం .. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, మార్చి 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి డిజిటల్ అసిసెంట్లకు ఈ మధ్యకాలంలో ఎఎస్ఓగా ప్రమోషన్ కొరకు ఏర్పాటు చేసిన కమిటీ జీఓను వెనకకు తీసుకున్న సందర్భంగా జీఓను పునరాలోచించి మరల కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని జిల్లాకు చెందిన డిజిటల్ అసిస్టెంట్లు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందించారు. వీరిలో దాదాపు 80శాతం బిటెక్, ఎంటెక్, పిహెచ్‌డి పట్టాలు పొంది, టెక్నికల్‌గా మేధస్సు ఉన్నవారే కనుక వారిని టెక్నికల్ వైపు పదోన్నతి కల్పించాలని కోరారు. సీఎం విజన్ స్వర్ణాంధ్ర 2047 కలల సాకారానికి అన్ని విధాలుగా వారికి అర్హత ఉందని అన్నారు. సీఎంపై, డిప్యూటీ సీఎంపై వారికి నమ్మకం ఉందని, వారికి న్యాయం జరుగుతుందని విప్‌కి విన్నవించారు. వీరి సమస్యలపై ప్రభుత్వ విప్ డాక్టర్ బి.అశోక్ స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా యూనియన్ సభ్యులు కె.అప్పన్న, వెంకటరమణ, పొల్లాయి అశోక్, జవహర్‌లాల్, పి.జగదీష్, లొల్ల విజయ్, డి.లోకేష్, ఎం.నవీన, నీరజ, డి.నవీన్, జయదేవ్, శేషారావు, బాలకృష్ణ, వెంకటేష్, రాజబాబు, లేల మోహన్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

కవిటి, మార్చి 26 ప్రభాతవార్త



కవిటి గ్రామ పంచాయతీ, కవిటి బస్టాండ్‌లో సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బెందాళం రమేష్, బెందాళం తిరుమల, మణిబాబు, ఈఓ జి.వీరభద్రస్వామి, నూకరాజు పాల్గొన్నారు.



## పోర్టు వాహనాలు అడ్డగింత

కోటబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక కొత్తపేట కొండ సమీపంలో బుధవారం పోర్టు వాహనాలను స్థానిక టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మంచాల కేశవరావు ఆధ్వర్యంలో అసోషియేషన్ సభ్యులు, వాహనదారులు అడ్డుకున్నారు. స్థానిక వాహనాలను పోర్టు యాజమాన్యం పక్కనబెట్టి బయట ఎక్కడ నుంచో తెచ్చి వాహనాలను వినియోగించి ఇక్కడ గ్రావెల్, ఇసుక రవాణాలు చేస్తున్నాయని వారు ఆందోళన చేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేసి ఉంటే మాకు ఉపాధి కల్పించకుండా ఎక్కడ నుంచో వాహనాలు తీసుకు వచ్చి బయట వారికి ఉపాధి కల్పిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రజాప్రతినిధులకు, పోర్టు యాజమాన్యంకు చెప్పినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక వాహనాలు వినియోగించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని, అప్పటి వరకు గ్రావెల్, ఇసుక రవాణాలను నిలుపుదల చేయాలని అసోషియేషన్ హెచ్చరించింది.

## అంబరాన్నంటిన రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు

కొత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త



మండల కేంద్రం కొత్తూరులో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను స్థానిక సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇటీవల టీడీపీ పార్టీలోకి కొంత మంది యువ నేతల కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, మాజీ హిరమండలం మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, పారాపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు కుంచాల నూకరాజు, సర్పంచ్ ప్రతినిధి కుంచాల తవిటి నాయుడు, యువ నాయకులు పప్పల కేశవరావు చేరిన తర్వాత కొద్ది రోజులకే రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలు రావడంతో కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని తన వర్గంతో స్థానిక పడాలవీధి దగ్గర ఘనంగా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు 54వ పుట్టినరోజు వేడుకలు జరిపించారు. మంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు అగతముడి బైరాగినాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. టీడీపీ సీనియర్ నాయకులు అగతముడి బైరాగినాయుడుచే కొత్తూరు యువనేతలు పడాల లక్ష్మణరావు మరియు గోగుల వరప్రసాద్‌నాయుడు కేక్ కట్ చేసి తినిపించి అనంతరం మండల స్థాయి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. మంత్రి అచ్చెన్నాయుడు జన్మది వేడుకల్లో మండల సీనియర్ నాయకులు అగతముడి మాధవరావు, మాతల గాంధీ, అగతముడి అరుణ్‌కుమార్, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, నాగల్ల అప్పన్న, నెల్లి అచ్యుతరావు, టొంపల తిరుపతి, చోడవరపు రాము, ముగితి కృష్ణ బ్రదర్స్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఫోక్సో, డ్రగ్స్ కేసులపై అప్రమత్తంగా ఉండాలి

రేగిడి, మార్చి 26 ప్రభాతవార్త



ఫోక్సో, డ్రగ్స్ కేసులపై అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి డిఎస్‌పి రాఘవులు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం మహిళా పోలీసులను ఫోక్సో డ్రగ్స్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాజాం రూరల్ సీఐ ఉపేంద్ర, స్థానిక ఎస్సై నీలావతి ఉన్నారు.

## ప్రీమియర్ లీగ్‌లో రాయితీలు

టెక్కలి, మార్చి 26 ప్రభాతవార్త

ప్రముఖ ఈ కామర్స్ వేదిక అమెజాన్ డాట్ ఇన్ తన మొట్టమొదటి ఎలక్ట్రానిక్స్ ప్రీమియర్ లీగ్‌ను ప్రకటించడానికి సంసిద్ధంగా ఉందని అమెజాన్ ఇండియా కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ విభాగ డైరెక్టర్ జేబాఖాన్ వెల్లడించారు. ఇందులో అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందిన స్మార్ట్‌ఫోన్‌లు, భారీ ఉపకరణాలు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలివిజన్ల విస్తృత శ్రేణిపై సాటి లేని డీల్స్ మరియు ఆఫర్లు లభిస్తాయన్నారు.

## అద్భుతమైన ఆఫర్‌లు

ఎచ్చెర్ల, మార్చి 26 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, గుడి పడ్వా ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్‌ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది. ఈ టీవీలలో నియో క్యూ ఎల్ఈడీ 8కే, నియో క్యూ ఎల్ఈడీ 4కే ఓఎల్ఈడీ మరియు క్రిస్టల్ 4కే యుహెచ్‌డి టీవీ మోడళ్లు ఉన్నాయి. మార్చి 5 నుంచి మార్చి 31, 2025 వరకు జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించడానికి సాటి లేని ఆఫర్లను అందిస్తోంది.

## నేడు బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

వీరఘట్టం, మార్చి 26 ప్రభాతవార్త

ఇటీవల బీసీ కార్పోరేషన్ రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.వెంకటరమణ బుధవారం విలేకర్లకు తెలిపారు. బ్యాంక్ అధికారుల సమక్షంలో స్వయం ఉపాధి నిమిత్తం వెనుకబడిన తరగతులు, కాపు, బలిజ, కుమ్మరి, మేదర మరియు టిడబ్ల్యుఎస్ వారికి, సబ్సిడీ లోన్ల మంజూరు నిమిత్తం ఓబి ఎంఎంఎస్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకున్న లబ్ధిదారులు అందరికీ ఇంటర్వ్యూ నిర్వహించబడునని ఆయన తెలిపారు. కావున ధరఖాస్తు చేసుకున్న వారందరూ అప్లికేషన్ ధృవపత్రంతో హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

27-3Pg9.qxd:27-3Pg9.qxd 1/1/02 7:11 AM Page 1



# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## ఈ యేడాది ఇప్పటికే తొమ్మిదిమంది బలవన్మరణం



**కోటా(రాజస్థాన్), మార్చి 26:** ఉన్నత చదువు ఉద్యోగాలకోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా గత కొంతకాలంగా విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు. వసతిగృహాల్లోని ఫ్యాన్లకు ఉరివేసుకోవడం, విషం తాగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన హర్షరాజ్ శంకర్(17) మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కోచింగ్‌కోసం కోటాకు వచ్చాడు. అక్కడ జవహర్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటూ గత ఏడాది ఏప్రిల్‌ఋంచి కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈక్రమంలో మంగళవారం ఆతడు తన హాస్టల్ రూమ్‌లో ఐరన్‌రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకన్నట్లు పోలీసులు తెలిపారు. హాస్టళ్లు, పీజీల్లో స్ప్రింగ్‌లో డెడ్‌ఫ్యాన్లను ఏర్పాటుచేసిన కారణంగా ఐరన్‌రాడ్‌కు ఉరేసుకున్నట్లు తెలిపారు. ఆతడి రూమ్‌లో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమార్టంనిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆతడి గదిలో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించ లేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమా ర్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనతో ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది తొమ్మిదోఘటన కావడం గమనార్హం. గత ఏడాది అయితే మొత్తం 17మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంతకుముందు ఏడాది 2023లో ఏకంగా 30మందివరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. వరుస ఆత్మహత్యల కారణంగా కోటాకు వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. చాలా హాస్టళ్లు ఖాళీ అవుతున్నాయి. 2024-25 విద్యాసం వత్సరానికి కోటా హాస్టళ్లకు వచ్చే విద్యార్థుల సంఖ్య రెండు లక్షలనుంచి 1.24 లక్షలకు పడి పోయింది. ప్రస్తుతం 40శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉంది దీనికారణంగా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈనేపథ్యంలో 2025-26 అకడమిక్ ఇయర్‌ను పరిగణనలోనికి తీసుకుని విద్యార్థుల ఆత్మహత్యలునివారిం చేందుకు కోటా అధికారులు ధృఢనిర్ణయాలు తీసుకున్నారు. ఈమేరకు కోటాకేర్స్ ప్రచారం కింద కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లకు కోటా జిల్లా యంత్రాంగం సరికొత్త మార్గదర్శకాలను విడు దలచేసింది. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వాతావరణం కల్పించేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా హాస్టల్ గదుల్లో స్ప్రింగ్ తరహా సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వసతి గృహాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తామన్నారు.

# మాజీ సిఎంచుట్టూ బిగుస్తున్న సిబిఐ ఉచ్చు



**రాయ్‌పూర్, మార్చి 26:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత భూపేశ్ బాఘెల్ చుట్టూ ఈడీ కేసులు ఉచ్చుబిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఆయన ఇంట్లో ఈడీ అధికారులు సోదాలుచేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ముడుపులకేసులో సిబిఐ అధికారులు మాజీ సీఎం నివాసంలో దాడులు నిర్వహిస్తున్నారు. రాయ్‌పూర్,భిలాయ్‌లోని ఆయన నివాసాలతోపాటు బంధువులు అత్యంత సన్నిహితుల ఇళ్లల్లో సిబిఐ అధికారులు సోదాలునిర్వహిస్తున్నారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లనుంచి మాజీ సీఎంకు రూ.508 కోట్ల ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. యాప్‌యజమానిగా భావిస్తున్న శుభమ్‌సోని నేరాన్ని అంగీకరించడంతో భాఘెల్ చిక్కుల్లోపడ్డారు. తనకు బాఘెల్‌కు ఉన్న సంబంధాలగురించి ఆయన వెల్లడించడమే కాక బాఘేల్‌కు వందలాది కోట్లరూపాయలను ముడుపులుగా ఇచ్చానని అంగీకరించారు. ఆయన ఆరోపణల ఆధారంగా ఈడీ ఇప్పటికే విచారణ చేపట్టింది. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై భూపేశ్‌బాఘెల్ ఆయన కుమారుడు చైతన్య బాఘెల్ నివాసంలో ఈడీ అధికారులు ఇటీవలే దాడులు నిర్వహించారు. బిలాయ్‌లోని ఆయన నివాసంతోపాటు చైతన్య స్నేహితులు కుటుంబసభ్యులు ఇలా రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులునిర్వహించారు. ఈ సోదాల్లో రూ.30 లక్షల నగదు పలుపత్రాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. ఈ వ్యవహారంలో చైతన్య బాఘేల్‌కు ఈడీ అదికారులు సమన్లుకూడా జారీచేసారు. కాగా మద్యం కుంభకోణం ద్వారా రాష్ట్రఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని మద్యం సిండికేట్‌కు రూ.21వేల కోట్లకు పైగా లాభం చేకూరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తోంది. ఈక్రమంలోనే చైతన్య బాఘెల్ నివాసంలో అధికారులు సోదాలు చేసారు.

# శ్రీరామనవమికి రామేశ్వరంలో ప్రధాని ప్రత్యేక పూజలు

### ఆరోజే పంబన్ కొత్త వంతెనకు ప్రారంభోత్సవం



**చెన్నై, మార్చి 26:** శ్రీరామనవమి సందర్భంగా వచ్చేనెల 6వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జిని కూడా అదేరోజు ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్రతీరంలో ఉన్న చారిత్రక పంబన్‌బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆస్థానంలో అదేపేరుతో కొత్త పంబన్‌బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విదానంలో భారత్‌లోనిర్మించిన తొలిరైల్వే వంతెన ఇదే కావడం గమనార్హం. వేగం భద్రత ఆవిష్కరణలకోసం రూపొందించిన బ్రిడ్జి ఇదేనని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆఫోటోలను విడుదలచేసారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జికలుపుతుందని ఆయన తెలిపారు. ఈవంతెన మధ్యలో భారీ ఓడలు వచ్చినపుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లుకూడా ఏర్పాటుచేసారు. కొత్తపంబన్‌బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోతాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 నవంబరులో శంకు స్థాపనచేసారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారం భించారు. కొవిడ్ కారణంగా జాప్యం చోటు చేసుకుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# అమెరికా ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన

## భారత్, బ్రెజిల్‌ను మార్గదర్శిగా చూపిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అగ్రరాజ్యం అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తనదైన దూకుడుశైలితో ముందుకు పోతున్నారు. ఎన్ని అడ్డంకులు,సవాళ్లు ఎదురైనా తనదారి తాను మారనన్నన మంకు పట్టుతో ముందుకువెళుతున్న ట్రంప్ ఇపుడు తాజాగా అమెరికా ఎ న్నికల వ్యవస్థలో సమూల మార్పులను తెస్తున్నారు. ఇందుకు సంబంధించి భారత్‌లో ఉన్న ఎన్నికల ప్రక్రియ, వ్యవస్థలను ఆయన ఉదాహారణగాచూపిస్తున్నారు. ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించాలని తప్పనిసరిచేసారు. కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్‌సంతకంచేసారు. కొత్తనియమాలపరంగా భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. ఆధునిక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలు అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, ఉదాహరణకు భారత్‌బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటా బేస్‌తో అనుసంధానం చేస్తున్నాయని, కానీ అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధృవీకరణపై ఆధారపడుతోందని అన్నారు. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటపుడు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని పాటిస్తున్నాయన్నారు. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలున్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్‌ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటువేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆదేశాలు పోస్ట్‌మార్క్ తేదీతో సంబంధంలేకుండా ఆలశ్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవని అన్నారు. ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్లప్రకారం ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటేయ ఉఎస్ పాస్‌పోర్టు లేదా జనన ధృవీకరణ పత్రాన్ని రుజువుగాచూపించాలి. దీనితోపాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకుఒస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తులు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజునాటికి వచ్చే మెయిల్‌ఓట్లను మాత్రమే లెక్కించాలని స్పష్టంచేసారు. ప్రస్తుతం అమెరికాలోచాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారరని, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఇకపోతే 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతనే ఎన్నికల విధానంపై ట్రంప్‌అనేక సందేహాలు లేవనెత్తారు. ప్రస్తుతం ఆలోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.

# ఢిల్లీ సిఎం కాన్వాయ్‌కి తృటిలో తప్పిన ప్రమాదం

## ఫ్లైఓవర్‌పై కొంతదూరం నడిచి తనిఖీలు చేసిన సిఎం రేఖాగుప్తా




**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీముఖ్యమంత్రి కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చాయి. అకస్మాత్తుగా ఆవుల మంద రోడ్డుపైకి రావడంతో సీఎం కాన్వాయ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. దీనితో కాన్వాయ్‌డ్రైవర్లు వెంటనే గుర్తించి అప్రమత్తం అయ్యారు. అత్యవసరంగా బ్రేకులువేసి సీఎం కాన్వాయ్‌ని నిలిపివేసారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈసంగటన జరిగింది.బుధవారం ఢిల్లీసీఎం రేఖా గుప్తా కాన్వాయ్ హైదర్‌పూర్ ఫ్లై ఓవర్‌పై వెళుతుండగా పశువులు అడ్డుగా వచ్చాయి. దీనితో సీఎం కాన్వాయ్ అత్యవసరంగా ఆగిపోయింది. కాగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన వాహనం నుంచి కిందకు దిగారు. కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన ఆవులను పరిశీలించారు. అధికారులతో కలిసి ఫ్లై ఓవర్‌పై కొంతదూరం నడిచారు. రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత తన నియోజకవర్గంపరిదిలోని ప్రాంతాలను సీఎం రేఖా గుప్తా సందర్శించారు. పలు వార్డులుపరిశీలించారు. సమస్యలపై ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. వారితో ముఖాముఖీ చేపట్టారు. అయితే సీఎం కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చిన విడియోక్లిప్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. అక్కడే ఉన్న మెట్రో పిల్లర్లను కూడా పరిశీలించిన సీఎం వాటిపై వేలాడుతున్న పోస్టర్లు హోర్డింగ్‌లపై ఆమె అధికారులను ప్రశ్నించారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి బ్యానర్లు నగరం అందమైన ప్రకృతి దృశ్యాన్ని పాడుచేస్తాయని ఇలాంటి చర్యలను ప్రోత్సహించవద్దని అధికారులకు సూచనలు చేసారు.



# ప్రధాని ఆర్థిక సలహామండలి సభ్యునిగా ఎస్‌కె మిశ్రా

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ చీఫ్ సంజయ్‌కుమార్ మిశ్రాను ప్రధాని ఆర్థిక సలహామండలి కార్యదర్శి హోదాలో పూర్తి కాలపు సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ప్రధాని ఆర్థిక సలహా మండలి అనేది ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాని, ఆర్థిక సంబంధిత అంశాలపై సలహా ఇచ్చేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ప్రస్తుతం ఈ మండలికి ఛైర్మన్‌గా సుమన్‌బ్రెరీ, సభ్యులుగా సంజీవ్ సన్యాల్, డాక్టర్ షమికారవి, రాకేష్ మోహన్, డాక్టర్‌సజ్జద్ చినోయ్, డాక్టర్ నీలేశ్‌షా, ప్రొఫెసర్ టిటిరామ్మోహన్, డాక్టర్‌పూనమ్‌గుప్తాలున్నారు. సంజయ్‌కుమార్‌మిశ్రా 1984 బ్యాచ్‌ఐఆర్‌ఎస్ రిటైర్డ్ అధికారి. ఆర్థిక నిపుణుడిగా ఆయన పలు ఉన్నత స్థాయి కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజయ్ కుమార్‌మిశ్రా 2018, నవంబరు 19న రెండు సంవత్సరాల పదవీకాలానికి ఈడీ చీఫ్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన ఢిల్లీలో ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్‌గా పనిచేసారు. 2020లో మిశ్రా పదవీకాలాన్ని మూడేళ్లకు పొడిగించారు. మిశ్రా హయాంలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీవాద్రా భర్తరాబర్ట్ వాద్రాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్, జార్ఖండ్ సీఎం హేమంత్‌సొరెన్ మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్, జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ నేషనల్ కాన్ఫరెన్స్‌నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాపై మిశ్రా నేతృత్వంలో ఈడీ చర్యలు చేపట్టింది.



# ఆర్బీఐ ఎంపిసి సమీక్ష సమావేశాల షెడ్యూలు విడుదల

**ముంబయి, మార్చి 26:** కొత్త ఆర్థికసంవత్సరంలో భారతీయ రిజర్వుబ్యాంకు నిర్వహించే ద్రవ్యపరపతి విదానకమిటీ సమీక్షా సమావేశాల షెడ్యూలును బుధవారం వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చిలోపు మొత్తం ఆరు సమీక్షా సమావేశాలు ఆర్బీఐ నిర్వహిస్తుంది. మొదటి ఎంపిసి సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ ఏడు తొమ్మిది తేదీలమధ్య జరుగుతుంది. ఆర్బీఐ కొత్తగవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న సంజయ్‌మల్హోత్రా నేతృత్వంలో చివరిఎంపిసి సమావేశం గతనెల జరిగింద.ఇ ఈ సమావేశం ఐదేళ్లలో తొలిసారిగా కీలక రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి సవరించింది. రెండో సమీక్షా సమావేశం జూన్ 4-6 తేదీలమధ్యజరుగుతుంద.ఇమూడో సమావేశం ఆగస్టు 5-7తేదీలు, నాలుగో సమావేశం సెప్టెంబరు 29-1అక్టోబరులమధ్య జరుగుతుంది. ఐదో సమీక్షా సమావేశం డిసెంబరు 3-5 తేదీలమధ్య జరిగితే ఆరో సమీక్షా సమావేశం వచ్చే ఏడాది ఫిబ్రవరి 4-6 తేదీలమద్య జరుగుతుందని ప్రకటించింది. ఆర్బీఐ చట్టంప్రకారం ముగ్గురు ఎంపిసి సభ్యులుసెంట్రల్ బ్యాంకులోపనిచేస్తున్న అధికారులుంటారు. గవర్నర్, ద్రవ్యవిధానానికి బాధ్యత వహించే డిప్యూటి గవర్నర్, ఆర్బీఐ బోర్డు ఎంపికచేసిన మరో అధికారి ఉంటారు. మిగిలినముగ్గురినీ కేంద్రంనియమిస్తుంది. ప్రస్తుతం కమిటీలో ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతోపాటు ఆర్‌బిఐ ఈడీ డాక్టర్‌రాజీవ్ రంజన్, ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ ఎం రాజేశ్వరరావు, డా.నగేష్‌కుమార్, సౌగత భట్టాచార్య, ప్రొఫెసర్ రామ్‌సింగ్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ పనిచేస్తోంది.



# భారత్ నిఘా సంస్థ 'రా'పై అమెరికా ఆంక్షలు?

**వాషింగ్టన్, మార్చి 26:** భారత్‌కు చెందిన నిఘా సంస్థ రీసెర్చ్‌అండ్ అనాలసిస్ వింగ్ (రా)పై అమెరికా ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇటీవల 'ది యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్' సంస్థ 'రా'పై ఆంక్షలు విధించాలని అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కు వేర్పాటువాదుల హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు రావడమే దీనికి కారణమని ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. ఈ కమిషన్ వార్షిక నివేదికను మంగళవారం విడుదల చేసింది. మైనారిటీలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. మత స్వేచ్ఛ విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను ప్రకటించాలని సూచించింది. 2024లో కూడా భారత్‌లో మతపరమైన మైనారిటీలపై వేధిం పులు, దాడులు పెరుగుతున్నాయని అభిప్రాయ పడింది. ఈ నివేదికపై భారత్ తక్షణమే స్పందించలేదు. అయితే ఈ సంస్థ ఇచ్చిన నివేదికను, సూచనలను ట్రంప్ కార్యవర్గం తప్పనిసరిగా పాటించాలన్న నిబంధన లేదు. వియత్నాంలోని కమ్యూనిస్ట్ పాలకులను కూడా ఈ కమిషన్ నివేదిక లక్ష్యంగా చేసుకొంది. మత వ్యవహా రాలను ఆ దేశం నియంత్రిస్తోందని పేర్కొంది. ఆ దేశాన్ని ఆందోళనకర జాబితాలో చేర్చాలని పేర్కొంది. చైనాను కట్టడి చేసే క్రమంలో అమెరికా పాలకులు భారత్, వియత్నాంతో కలిసి పని చేస్తున్న సంగతి తెలిసిందే. బీజింగ్‌ను కట్టడి చేయడానికి న్యూఢిల్లీన బలమైన శక్తి అని అమెరికా కొన్నేళ్లుగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కార్యవర్గం భారత నిఘా సంస్థ 'రా'పై ఎటువంటి చర్చలు చేపట్టకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2023లో అమెరికా, కెనడాలో సిక్కు వేర్పాటు వాదులను భారత్ లక్ష్యంగా చేసుకొంటోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమె రికా ఆరోపణలు మోపింది. ఖలిస్థానీ నేత గురు పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నినట్లు దానిలో పేర్కొంది. మరోవైపు అమెరికాలో ఉంటూనే పన్నూ భారత ప్రభుత్వానికి బెదరింపు సందేశాలను విడుదల చేస్తుండటం విశేషం. సిఆర్పీ ఎఫ్ స్కూళ్లను, ఎయిర్ ఇండియా విమా నాలను, కుంభమేళాను లక్ష్యంగా చేసుకోవాలని ఖలిస్థానీలకు అతడు పలుమార్లు పిలుపు నిచ్చాడు.

# ఉషకు తోడుగా గ్రీన్‌లాండ్ పర్యటనకు జెడి వాన్స్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషావాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌లాండ్ ఇటీవల తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం తన సతీమణి ఉషావాన్స్‌తో కలిసి గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓ విడియోను షేర్ చేస్తూ.. ప్రపంచ భద్రత ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ ప్రజల భద్రతను పునరుజ్జీవింపజేయాలనుకుంటున్నారని, అందులో భాగంగానే అక్కడి పరిస్థితులను సమీక్షించడానికి వెళ్తున్నట్లు తెలిపారు.

గ్రీన్‌లాండ్ వాయువ్య తీరంలో ఉన్న స్పేస్‌ఫోర్స్ అవుట్‌పోస్టు, సైనిక స్థావరాలను సందర్శిస్తామన్నారు. ప్రపంచ దేశాల భద్రతను కాపాడటం ముఖ్యమని తాము భావిస్తున్నందున ఈ పర్యటనకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు పదేపదే పేర్కొంటున్న సమయంలో వాన్స్ ఆహ్వానం లేకుండా ఆ దేశానికి వెళ్లడమే కాకుండా అమెరికా మద్దతు లేకుండా గ్రీన్‌లాండ్ మనుగడ సాగించ చడం కష్టమని విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రీన్‌లాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్య టించనున్నట్లు శ్వేతసౌధం ఇటీవల వెల్లడించింది అంతేకాదు.. ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌లాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకుంటారని వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ కూడా అక్కడ పర్యటించనున్నట్లు పేర్కొంది. దీనిపై గ్రీన్‌లాండ్, డెన్మార్క్ ప్రభుత్వాలు అసహనం వ్యక్తం చేశాయి. గ్రీన్‌లాండ్‌లో ప్రైవేట్ లేదా అధికారిక సందర్శనలకు తాము ఎటువంటి ఆహ్వానాలు ఇవ్వలేదని అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పం దన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటన అంశాన్ని కొంత తీవ్రంగానే తీసు కోవాల్సి ఉంటుందన్నారు.



# భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు యత్నాలు

**ఒట్టావా, మార్చి 26:** రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న భారత్-కెనడా సంబంధాలకు మరమ్మతులు చేసేందుకు ఇరుదేశాలు యత్నిస్తున్నాయి. గతేడాది ఉపసంహరించుకొన్న దౌత్యవేత్తలను తిరిగి పంపేందుకు యత్నాలు మొదలుపెట్టినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనం వెలువరించింది. దీనిలో భాగంగానే ఇటీవల భారత్ నిర్వహించిన ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌కు కెనడా నిఘా విభాగాధిపతి డేనియల్ రోజర్స్ హాజరయ్యారని తెలుస్తోంది. ఈ సదస్సును జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ క్రమంలో కెనడాలోని అల్బెర్టాలో జరగనున్న జి-7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోడీ, కెనడా నూతన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ గ్రూపు సదస్సుకు భారత్ అబ్జర్వర్ హోదాలో హాజరుకానుంది. ఇక కెనడాలో మార్క్ కార్నీ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌తోసంబంధాల పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకుంది. ఈ నెల 4న కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లా డుతూ 'ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్‌తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి' అని వ్యాఖ్యానించారు.

ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనక న్యూఢిల్లీ హస్తం ఉందని 2023 సెప్టెంబరులో కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలు మొదలయ్యాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టి పారేసింది.ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. పరోక్షంగా కొందరు ఏజెంట్ల ద్వారా భారత్ ఆర్థికసాయం పంపిస్తోందంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి హానికరం

### ఫిర్యాదుల పరిష్కారానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

### రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, మార్చి 26:** తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి తీవ్రహాని చేస్తాయని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. రెండు నెలల్లోగా ఈ మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్టు 1954 కింద నిషేధించిన ప్రకటనలకు సంబంధించి అభ్యంతరాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్రాలు రూపొందించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. వీటిని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని, దీని గురించి ప్రచారం కూడా కల్పించాలని స్పష్టం చేసింది. 1954 చట్టంలోని నిబంధనల అమలుపై పోలీసులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కట్టడికి సంబంధించిన గతంలో పలు సూచనలు చేసిన న్యాయస్థానం ప్రకటనలు జారీచేసే ముందు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రూల్ 1994 ప్రకారం స్వీయ ధృవీకరణ తీసుకోవాలని ఆదేశించింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని పేర్కొంటూ ఆ సంస్థను మందలించింది. అనంతరం పతంజలి ఆయుర్వేద సంస్థ కూడా సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రకటనల కట్టడి చర్యల్లో భాగంగా సుప్రీం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# హీరోయిన్లపై తగ్గని వివక్ష.. ఇండస్ట్రీలో ఆడేసుకుంటారు'


తమన్నా


**బాలీవుడ్,** టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో చేస్తున్న తమన్నా తన కెరియర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. కాస్త రూటు మార్చి గ్లామర్ మెరుపులతో రచ్చచేస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే బోల్డ్ యాక్టింగ్‌తో అభిమానులతో పాటు నార్మల్ ఆడియన్స్ మతులు పోగొట్టింది. అప్పటివరకు టాలీవుడ్‌లో క్లీన్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా బాలీవుడ్లో అడిగిపెట్టి సంచలనంగా మారింది. లస్ట్ స్టోరీస్ 2, జీకర్దా, వంటి సినిమాలు సిరీస్‌లతో ఆడియన్స్ మైండ్ పోగొట్టింది. తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో ఈ హాట్ టాపిక్‌గా మారింది. ఇక తమన్నా మాట్లాడిన విషయానికి వస్తే, చిత్ర పరిశ్రమలో హీరోయిన్లపై వివక్ష కొనసాగుతుందని ఆమె అభిప్రాయ పడ్డట్టు తెలుస్తుంది. హీరోయిన్లకు వేతనాలు ఇచ్చే విషయంలో పలువురు ఆడేసుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మన సినిమాలకు ప్రస్తుతం మంచి పేరు దక్కుతున్నప్పటికీ, హీరోలకు దీటుగా హీరోయిన్లు పనిచేస్తున్నప్పటికీ సరైన వేతనం అందట్లేదు అన్నారు. హీరోలకు సమానంగా హీరోయిన్లకు కూడా పారితోషికాలు ఇవ్వడంలో పలు సంస్థలు వివక్ష చూపిస్తున్నాయని అభిప్రాయపడింది. అంతేకాదు మిగిలిన విషయాలోనూ లింగ వివక్ష కొనసాగు తూనే ఉందని మండిపడింది. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని సూచించింది. ఇప్పటికైనా ఇండస్ట్రీలో హీరోయిన్లకు హీరోలతో సమాన వేతనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరింది. హీరోలకు దీటుగా హీరోయిన్లకు క్రేజ్, మార్కెట్లో వారి సినిమాలకు డిమాండ్ ఉన్నప్పటికీ వేతన వ్యత్యాసంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. విమెన్ ఎంపవర్మెంట్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో తమన్నా బాటియా ఇలాంటి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ హక్కులను కాపాడుకోవాల్సి న బాధ్యత తమపైనే ఉందని సూచించింది. అయితే తమన్నా వేతన వ్యత్యాసం పై మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది. అయితే తను టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో పనిచేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో తను ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసిందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఇండస్ట్రీలో మాత్రం హీరోయిన్లకు వేతనాల్లో, గుర్తింపులో హీరోలకు ఇచ్చే స్థాయిలో మాత్రం ఉండడం లేదని తెలిపింది. చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న లింగ వివక్ష ద్వారా చాలామంది చాలా రకాలుగా అవకాశాలను కోల్పోతూ ఉన్నారని తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఇదిలా ఉంటే తమన్నా భాటియా రీసెంట్‌గా తన బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో బ్రేకప్ చేసుకుందని వార్తలు వచ్చాయి. కానీ హోలీ సెలబ్రేషన్స్‌లో వాళ్లు కలిసి కనిపించడంతో వారి రిలేషన్షిప్ పక్కా అని మరోసారి కన్ఫర్మ్ అయింది. తమన్నా భాటియా నెక్స్ట్ ఓదెల 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి రచ్చ డైరెక్టర్ సంపత్ నంది ప్రొడ్యూస్ చేస్తుండటం విశేషం. ఓదేల రైల్వేస్టేషన్ కు ఇది సీక్వెల్. ఇప్పటికే టీజర్ కూడా విడుదలై మంచి రిజల్ట్‌ను అందు కుంది.

# నా కెరీర్లో కొత్త క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

**హీరో నితిన్** హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథా నాయికగా నటించింది. వెంకీ కుడుములదర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. **మొదట ఈ సినిమాకి రష్మికని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది. **వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?** వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటా యి. మొన్న సినిమా చూసిన ప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్‌చేశాం. రాజేంద్ర ప్రసాద్ గురించి మనం చెప్పాల్సి న అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరి పోతుంది. **మైత్రి మూవీ మేకర్స్ గురించి?** నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్‌లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది. **వరుసగా సినిమాలు చేస్తున్న మీరు.. ఒక ఏడాది గ్యాప్ ఇవ్వడానికి కారణం?** లాస్ట్ ఇయర్ నా నుంచి కంటి న్యూస్‌గా దాదాపు ప్రతి నెలకి ఒక రిలీజ్ ఉండేది. ఒక్కొక్క రోజుకి4, 5 షిఫ్టు పని చేశాను. అలా ప్లాన్ చేయడానికి కూడా కారణం నాఫైనల్ ఇయర్ ఉంది కాబట్టి. ఎడ్యుకేషన్‌లో ఫైనల్ ఇయర్‌లో ఉన్నాను కాబట్టి ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడా నికి అలా ప్లాన్‌చేశాను. ఒక ఏడాది బ్రేక్ తీసుకుంటానని నాకు ముందు నుంచే అంచనా ఉంది.


హీరోయిన్ శ్రీలీల

# 'కన్నప్ప' మల్లు పాత్ర పోస్టర్ రిలీజ్

**డైనమిక్** హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో మంగళవారం నాడు రఘు బాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘు బాబు మల్లు అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రఘు బాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్‌కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబో తోన్నారు.



# 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ విడుదల




**ప్రేక్షకులు** ఎంతగానో ఎదురు చూస్తున్న మ్యాడ్ స్క్వేర్ చిత్ర ట్రైలర్ విడుదల తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా వస్తున్న మ్యాడ్ స్క్వేర్‌పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నామని ట్రైలర్‌తో మరోసారి రుజువైంది. ట్రైలర్‌ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్‌లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసు కెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారింది. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి, వచ్చార్రోయ్ పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ అద్భుత కెమెరా పనితనం, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ ప్రతిభ తోడై.. వెండితెరపై భారీ వినోదాన్ని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ సిద్ధమైంది. మ్యాడ్ సినిమాతో థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్, సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతు న్నారు. ప్రధాన పాత్రలు పోషించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం మొదటి భాగానికి మించిన అల్లరి చేయబోతున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తు న్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. భారీ అంచనాల నడుమ 2025,మార్చి 28న థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# బ్లాక్ డ్రెస్‌లో వైష్ణవి క్లాసీ లుక్స్



**టాలీవుడ్** ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగమ్మాయిలలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్స్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దు గుమ్మ కథానాయికగా ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందు కుంది. ఇప్పుడు వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమా ల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దు గుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓరేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటిస్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటి స్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. జాక్ మూవీలో వైష్ణవి డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. రెండు క్యారెక్టర్స్ డిఫరెంట్‌గా ఉండనున్నాయని టాక్. ఇక ఎప్పటిలాగే ఈ సినిమాలో తెలంగాణ యాసలో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ మెస్మరైజ్ చేస్తున్నాయి. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.


నభా నటేష్ నయా లుక్

# 'కోర్ట్' సక్సెస్ సెలబ్రేషన్స్



**నేచురల్ స్టార్** నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్‌కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ అభినందించారు. చిత్ర యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం కోర్ట్ సినిమా అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

# స్టైలిష్ లుక్‌లో అంజలి..

**టాలీవుడ్** ముద్దు గుమ్మ, తెలుగు అమ్మాయి అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా స్టైలిష్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. తన గ్లామర్‌తో మతిపోగొడుతుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటన తో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. ఏమో నాకు అన్ని అలానే తెలుస్తాయంటూ.. టాలీవుడ్ కుర్రకారును తన వైపుకు లాక్కుంది ఈ బ్యూటీ. ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ రావడంతో, ఎప్పుడూ సినిమాలు, సిరీస్‌లతో ఫుల్ బిజీ అయిపోయింది. రీసెంట్‌గా అంజలి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మూవీలో కీలక పాత్రలో కనిపించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా, స్టైలిష్ లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది.



# ఏప్రిల్ 11న 'సోదరా'

**వైవిధ్యమైన** సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం సోదరా. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ మరియు దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చగంలా, సంగీతం: సునీల్ కశ్యప్, డిఓపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి.



# ఐపిఎల్‌లో..ముగ్గురు మొనగాళ్లు


రోహిత్ శర్మ


సునీల్ నరైన్


షేన్ వాట్సన్

## సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఈ సీజనులో ఎవరికి దక్కేనో!

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, 18వ సీజన్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అయితే గత ఐపిఎల్‌లో నమోదైన పాత రికార్డులకు ప్రమాదం పొంచి ఉన్నట్లే. ప్రతి సీజన్లో ఉన్న రికార్డులు బద్దలై కొత్త రికార్డులు పుట్టుకొస్తుండటం సర్వసాధారణం. కానీ, కొన్ని అరుదైన ఫీట్లను అందుకోవడం మాత్రం అంత తేలిక కాదు. హిట్‌మ్యాన్ పేరిట అరుదైన రికార్డ్ ఈ సీజనులో ఎవరికి సాధ్యమవుతుందనేది ఆసక్తికరమవుతోంది. అదేంటంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ సాధించిన రికార్డ్. ఈ అరుదైన ఘనత కేవలం ముగ్గురు ఆటగాళ్లకే దక్కింది.

మరి ఈ ముగ్గురు మొనగాళ్ల గురించి తెలుసుకుంటే ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐపిఎల్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2009లో రోహిత్ డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆఫ్ స్పిన్‌తో రెండు ఓవర్లలో వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, డుమినీని పెవిలియన్ చేర్చాడు. ఇక రోహిత్ 2012 సీజన్‌లో తొలి ఐపిఎల్ సెంచరీ బాదాడు. 2012లో కోల్‌కతా నైట్ రైడర్‌పై శతకం నమోదు చేశాడు. 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆ తర్వాత 2024లో చెన్నై సూపర్ కింగ్స్‌పై మరో అద్భుతమైన సెంచరీ (105 పరుగులు) బాదాడు. కాగా ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ఐపిఎల్‌లో కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. సుదీర్ఘ కాలంగా కోల్‌కతా జట్టుకు ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున హ్యాట్రిక్ సాధించాడు. డేవిడ్ హస్సీ, అజార్ మహ్మద్, గుర్కీరత్ సింగ్ మాన్‌ను ఔట్ చేశాడు. అలాగే 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 56 బంతుల్లోనే 109 పరుగులు చేశాడు. ఇక ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ఐపిఎల్‌లో నాలుగు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2014 ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సన్ రైజర్స్ హైదరాబాద్‌పై హ్యాట్రిక్ తీశాడు. శిఖర్ ధావన్, మోయిసెస్ హెన్రిక్స్, కరణ్ శర్మను వరుసగా ఔట్ చేశాడు.

ఇక 2013లో రాజస్థాన్ తరఫున చెన్నైపై తన తొలి సెంచరీ (101) కొట్టాడు. ఆ తర్వాత కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగులు చేశాడు. మరో రెండు సెంచరీలు వరుసగా 2015, 2018 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల తరఫున సాధించాడు. మరి ఈ 18వ ఐపిఎల్ సీజనులో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఎవరైనా సాధిస్తారా లేదా అనేది వేచి చూడాలి.



## ఐపిఎల్‌లో ముగిసిన తొలి రౌండ్
### అగ్రస్థానంలో సన్‌రైజర్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఐపిఎల్ లీగ్ (ఐపిఎల్)-2025 అట్టహాసంగా మొదలైంది. ఇప్పటి వరకు గ్రూప్ దశలో అన్ని జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. 18వ సీజన్ ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో మొదలైంది. తొలి రౌండ్‌లో చివరి మ్యాచ్ ఈ నెల 25న గుజరాత్ టైటాన్స్‌కు పంజాబ్ కింగ్స్‌కు మధ్య జరిగింది. ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ 18వ ఎడిషన్‌ను గొప్పగా ప్రారంభించాయి. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ ఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ చేసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 286 పరుగులు చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రన్ రేట్ ఆధారంగా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. అలాగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు సొంత మైదానంలోనే ఓడించింది. కోల్‌కతా 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బెంగుళూరు 16.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో బెంగుళూరు రెండో స్థానంలో ఉంది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. ఇది ఐపిఎల్‌లో పంజాబ్‌కు రెండో అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఆ తర్వాత గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 232 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ మూడో స్థానంలో ఉంది. ఇక ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. ఐపిఎల్‌లో వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిన ముంబయి ఈ మ్యాచ్‌లో ముంబయి ఓటమి చెందడంతో పాయింట్ల పట్టికలో చెన్నై నాలుగో స్థానానికిచేరింది. కాగా లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ తేడాతో ఓడించింది. లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఢిల్లీ 19.3 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిచింది. ఈ విజయంతో ఢిల్లీ పాయింట్ల ఐదోస్థానంలో నిలిచింది.

## ఆసియా కప్ క్వాలిఫయింగ్‌లో..
## బంగ్లాదేశ్‌తో భారత్ డ్రా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2027 క్వాలిఫయింగ్ టోర్నమెంట్ మూడో రౌండ్‌ను భారత జట్టు డ్రాతో ప్రారంభించింది. షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 0-0తో డ్రాగా ముగించింది. నిర్ణీత 90 నిమిషాల్లో రెండు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. తొలి అర్ధభాగంలో బంగ్లాదేశ్ దూకుడు ప్రదర్శించగా, రెండో అర్ధభాగంలో భారత్ జోరు కనబరిచింది. రెండు జట్లు గోల్స్ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాయి. 68వ నిమిషంలో శుభాష్ బోస్, 81వ నిమిషంలో భారత కెప్టెన్ సునీల్ ఛెత్రి బంగ్లాదేశ్ గోల్‌పోస్ట్ లక్ష్యంగా కొట్టిన షాట్లు బయటకు వెళ్లాయి. గ్రూప్ సి లో భారత్‌తో పాటు, బంగ్లాదేశ్, హాంకాంగ్, సింగపూర్ జట్లున్నాయి. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను జూన్ 10న సింగపూర్‌తో ఆడుతుంది. కాగా గ్రూప్ సి లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు 2027 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది.

## టి20లో పాక్‌కు ఘోర పరాభవం
### 1-4 తేడాతో సిరీస్ న్యూజిలాండ్ కైవసం

**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుకు ఘోర పరాభావం మిగిలింది. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ లేకుండా సిరీస్ ఆడిన పాకిస్థాన్‌కు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌లో బుధవారం చివరిదైన ఐదో టి20లో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి రెండు టి20 మ్యాచ్‌ల్లో కివీస్ గెలవగా, మూడో టి20లో పాకిస్థాన్ గెలిచింది. నాలుగు, ఐదు టి20ల్లో న్యూజిలాండ్ గెలిచి సిరీస్‌ను దిగ్విజయంగా ముగించింది. ఈ ఐదో టి20లో పాకిస్థాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఘోరంగా విఫలమైంది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలలో 9 వికెట్ల నష్టానికి కేవలం 128 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కడే 51 పరుగులు చేసి రాణించాడు. షాదాబ్ ఖాన్ 28 పరుగులు చేసి పర్వాలేదనిపించగా, మిగిలిన వారు పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. ఒక దశలో 52 పరుగులకే పాకిస్థాన్ సగం జట్టుకు కోల్పోయింది. సల్మాన్ బ్యాటింగ్‌తో పాక్ ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. ఇక 129 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. పాక్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసింది. ఈ సిరీస్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లోనే 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లతో పాటు, ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి. ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో షాదాబ్ ఖాన్ బౌలింగ్ లో నాలుగు సిక్సర్లు కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. సీఫెర్ట్‌తో పాటు, అలెన్ (27) కూడా రాణించడంతో పాకిస్థాన్ పవర్ ప్లే లో 92 పరుగులు రాబట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 5 వికెట్లు తీసిన నీషంకు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టిమ్ సీఫెర్ట్ గెలుచుకున్నారు.



## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## కాంస్య పోరుకు రెజ్లర్ సునీల్

**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత రెజ్లర్ సునీల్ కుమార్ కాంస్య పోరుకు అర్హత సాధించాడు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రారంభమైన ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ ఈవెంట్‌లో తొలి రోజు గ్రీకో రోమన్ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో భారత్ నుంచి సునీల్ కుమార్ ఒక్కడే సెమీస్ వరకూ వెళ్లగలిగాడు. 87 కిలోల విభాగంలో పోటీపడు తున్న సునీల్ మొదటి బౌట్‌లో 101తో తజకిస్థాన్ రెజ్లర్ అబ్దుల్ ఖేవ్‌ను చిత్తు చేశాడు. కానీ సెమీస్‌లో అతడు 1 3తో ఇరాన్‌కు చెందిన యాసిన్ యజ్ది చేతిలో పరాభవం పాలయ్యాడు. ఇక చైనాకు చెందిన జియాజిన్ హువాంగ్‌తో జరిగే కాంస్య పోరులో సునీల్ తలపడనున్నాడు. మిగిలినవారి విషయానికొస్తే ఉమేశ్, నితిన్, ప్రేమ్ ఆరంభ బౌట్‌లోనే విఫలమయ్యారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.